## పాంపీలో పురాతన 'మెషిన్ గన్'..
## వెలుగులోకి 2000 ఏళ్ల నాటి యుద్ధ రహస్యం!

ఢిల్లీ: పాంపీ నగరం అనగానే క్రీ.శ. 79లో వెసువియస్ అగ్నిపర్వతం బద్దలై బూడిద కింద సమాధి కావడం గుర్తుకొస్తుంది. కానీ, ఆ వినాశనానికి సుమారు 170 సంవత్సరాల ముందే అక్కడ జరిగిన ఓ భీకర యుద్ధానికి సంబంధించిన కీలక ఆధారాలు ఇప్పుడు వెలుగులోకి వచ్చాయి. పురాతన కాలం నాటి 'మెషిన్ గన్'గా పిలిచే 'పాలిబోలోస్' అనే శక్తిమంతమైన ఆయుధాన్ని అక్కడ వాడినట్లు పరిశోధకులు గుర్తించారు. ఇటలీకి చెందిన కాంపానియా, బోలోగ్నా యూనివర్సిటీల పరిశోధకులు అధునాతన లేజర్ స్కానింగ్ , 3ఢ డిజిటల్ ఇమేజింగ్ టెక్నాలజీ సహాయంతో ఈ ఆవిష్కరణ చేశారు. పాంపీ ఉత్తర ప్రాంతంలోని కోట గోడలపై బాణాల దాడికి సంబంధించిన ప్రత్యేకమైన గుర్తులను గుర్తించారు. సాధారణ కాటపల్ట్ దాడుల్లా కాకుండా, ఈ గుర్తులు చిన్నవిగా, గుంపులుగా ఉన్నాయి. ఒకే చోటు నుంచి వేగంగా బాణాలను ప్రయోగించడం వల్లే ఇలాంటి గుర్తులు ఏర్పడతాయని పరిశోధకులు విశ్లేషిస్తున్నారు. ఈ దాడి క్రీ.పూ. 89లో రోమన్ జనరల్ లూసియస్ కార్నెలియస్ సూలా పాంపీని ముట్టడించినప్పుడు జరిగిందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. తన తూర్పు మధ్యధరా సైనిక చర్యల సమయంలో సూలా ఈ అధునాతన ఆయుధాన్ని, దాని టెక్నాలజీని పొంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. పాలిబోలోస్ అనేది ఒకేసారి అనేక బాణాలను వేగంగా సంధించగల రిపీటింగ్ కాటపల్ట్. గ్రావిటీ ఫీడ్ మ్యాగజైన్ సహాయంతో బాణాలను ఆటోమేటిక్‌గా లోడ్ చేసుకుని నిరంతరాయంగా దాడి చేయగల సామర్థ్యం దీనికి ఉంది. ఈ ఆయుధానికి సంబంధించిన భౌతిక అవశేషాలు ఏవీ లభించనప్పటికీ, గోడలపై ఉన్న ఈ బాలిస్టిక్ గుర్తులే దాని వాడకానికి బలమైన సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఇప్పటివరకు కేవలం గ్రంథాల్లో మాత్రమే ప్రస్తావన ఉన్న పాలిబోలోస్ ఆయుధం వాస్తవంగానే ఉనికిలో ఉండేదని ఈ పరిశోధన నిరూపించింది. ఈ వివరాలు ఎండీపీఐ (ఎండీపీఐ) జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

## క్షిపణి పరీక్షల కోసం ఒకేసారి 'నోటమ్' జారీ చేసిన భారత్, పాకిస్థాన్

ఢిల్లీ: అరేబియా సముద్రంలో క్షిపణి విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు భారత, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి నోటమ్ (నోటీసెస్ టు ఎయిర్‌మెన్) జారీ చేశాయి. క్షిపణి ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇరుదేశాలు తెలిపాయి. సముద్రంపై సైనిక విన్యాసాల సమయంలో నిర్దేశించిన జోన్‌లకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని ఆయా దేశాలు నోటమ్, మారిటైమ్ అడ్వైజరీ వంటివి జారీ చేయడం సహజమే. అయితే ఇప్పుడు రెండు దేశాలు ఒకేసారి నోటమ్ జారీ చేయడం ఆసక్తికరంగా మారింది. ఏప్రిల్ 20 తెల్లవారుజామున 3 గంటల నుంచి ఏప్రిల్ 21 మధ్యాహ్నం 3 గంటల వరకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని పాకిస్థాన్ నోటమ్ జారీ చేసింది. 200 కిలోమీటర్ల మేర క్షిపణి విన్యాసాల జోన్‌గా పాకిస్థాన్ ప్రకటించింది. అలాగే భారత్ కూడా ఏప్రిల్ 22వ తేదీ ఉదయం 9.30 గంటల నుంచి ఏప్రిల్ 25న రాత్రి 9.30 గంటల వరకు సుదీర్ఘ విన్యాసాలకు హెచ్చరికలు జారీ చేసింది. భారత్ 400 కిలోమీటర్ల మేర క్షిపణుల విన్యాసం కోసం జోన్‌గా ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ జరిగిన సంవత్సరం తర్వాత ఇరుదేశాలు ఆయుధ పరీక్షలపై ప్రకటన చేయడం గమనార్హం.

## చిన్న గెలాక్సీలలోనూ బ్లాక్ హోల్స్..
## భారత శాస్త్రవేత్తల పరిశోధనలో కొత్త కోణం

ఈ పరిశోధన భవిష్యత్ టెలిస్కోపుల ద్వారా చేసే అధ్యయనాలకు ఒక ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుందని వ్యాఖ్య

ఢిల్లీ: విశ్వంలో అతిపెద్ద గెలాక్సీల కేంద్రాల్లోనే కాకుండా అతి చిన్న గెలాక్సీలలోనూ కృష్ణబిలాలు (బ్లాక్ హోల్స్) ఉండే అవకాశం ఉందని భారత శాస్త్రవేత్తల తాజా అధ్యయనం వెల్లడించింది. మన పాలపుంత గెలాక్సీ చుట్టూ పరిభ్రమించే మరుగుజ్జు గోళాకార గెలాక్సీలలో మధ్యస్థ పరిమాణ కృష్ణబిలాలు ఉండేందుకు బలమైన ఆధారాలు ఉన్నాయని తమ డేటా సూచిస్తోందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ వివరాలను సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఐఏ)కు చెందిన కె. ఆదిత్య, అరుణ్ మంగళం ఈ కీలక అధ్యయనం చేపట్టారు. వీరు నక్షత్రాలు, డార్క్ మ్యాటర్ హేలో, కేంద్రంలోని కృష్ణబిలం అనే మూడు గురుత్వాకర్షణ భాగాలతో కూడిన డైనమిక్ మోడళ్లను రూపొందించారు. అత్యంత నాణ్యమైన స్టెల్లార్ కైనమాటిక్ డేటాను ఉపయోగించి, ఈ గెలాక్సీలలో నక్షత్రాలు ఎలా కదులుతున్నాయో విశ్లేషించారు. ఒకవేళ ఆ గెలాక్సీల కేంద్రంలో కృష్ణబిలం ఉంటే, దాని ద్రవ్యరాశిని అంచనా వేయడానికి ఈ సమాచారాన్ని ఉపయోగించారు. ఈ పరిశోధనపై అరుణ్ మంగళం మాట్లాడుతూ.. "మా మోడళ్లు, డేటాను పరిశీలించినప్పుడు ఈ మరుగుజ్జు గెలాక్సీలలోని కేంద్ర కృష్ణబిలాల ద్రవ్యరాశిపై కచ్చితమైన పరిమితులు విధించగలిగాం. సాధారణంగా వీటి ద్రవ్యరాశి పది లక్షల సౌర ద్రవ్యరాశుల కంటే తక్కువగా ఉంటుంది. కొన్ని గెలాక్సీలలో ఇంకా తక్కువ విలువలు ఉండే అవకాశం ఉంది. ఈ గెలాక్సీలలో కచ్చితంగా భారీ కృష్ణబిలాలు ఉండాలని మా డేటా చెప్పడం లేదు. కానీ, మధ్యస్థ పరిమాణ కృష్ణబిలాలు ఉండేందుకు మాత్రం మా డేటా పూర్తిగా అనుకూలంగా ఉంది" అని వివరించారు. పెద్ద గెలాక్సీల కేంద్రాలలో సూపర్‌మాసివ్ కృష్ణబిలాలను గుర్తించడం సాధారణమే. కానీ, పాలపుంత చుట్టూ ఉండే మరుగుజ్జు గెలాక్సీలు చాలా కాంతిహీనంగా, వాయువులు లేకుండా, డార్క్ మ్యాటర్‌తో నిండి ఉంటాయి. దీంతో వీటిలో కృష్ణబిలాలను నేరుగా గుర్తించడం అత్యంత కష్టతరం. ఈ నేపథ్యంలో తాజా అధ్యయనం గెలాక్సీలు, కృష్ణబిలాల పరిణామ సిద్ధాంతాలకు, భవిష్యత్ పరిశీలనలకు చాలా ముఖ్యమైందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భవిష్యత్తులో ఐఐఏ ప్రతిపాదించిన నేషనల్ లార్జ్ ఆప్టికల్ టెలిస్కోప్ , ఎక్స్‌ట్రీమ్లీ లార్జ్ టెలిస్కోప్ వంటి అత్యాధునిక పరిశీలనా సౌకర్యాలు రాబోతున్నాయి. ఇవి అతి తక్కువ కాంతివంతమైన, చిన్న గెలాక్సీలలోని నక్షత్ర కదలికలను కూడా కచ్చితంగా కొలవగలవు. అలాంటి పరిస్థితుల్లో ఈ అధ్యయనంలో ప్రతిపాదించిన ఏకీకృత సంబంధం ఆ డేటాను విశ్లేషించడానికి ఒక బలమైన ఫ్రేమ్‌వర్క్‌గా ఉపయోగపడుతుందని అరుణ్ మంగళం తెలిపారు.

## సభికులను నవ్విస్తూనే ప్రభుత్వాన్ని నిలదీసిన ప్రియాంకా గాంధీ

ఢిల్లీ: వయనాడ్ ఎంపీగా లోక్‌సభలో అడుగుపెట్టిన ప్రియాంక గాంధీ వాద్రా తన తొలి ప్రసంగంతో పార్లమెంటును ఆకట్టుకున్నారు. శుక్రవారం 21 నిమిషాల పాటు సాగిన ఆమె ప్రసంగంలో వాగ్ధాటి, వ్యంగ్యం, రాజకీయ చతురత కలగలిసి కనిపించాయి. అధికార పక్షాన్ని ఇరుకునపెట్టేలా చమత్కారాలు విసురుతూనే, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను సైతం నవ్వించి తనదైన ముద్ర కనబరిచారు. మహిళా రిజర్వేషన్లపై జరిగిన చర్చలో ప్రియాంక మాట్లాడుతూ.. తరచూ బీజేపీ విమర్శించే నెహ్రూ ప్రస్తావనను తెలివిగా వాడుకున్నారు. 'మహిళా హక్కులకు పునాది వేసింది నెహ్రూ అనే వ్యక్తి. కంగారుపడకండి.. మీరు భయపడే జవహర్‌లాల్ నెహ్రూ గురించి నేను చెప్పడం లేదు, ఇది చరిత్ర' అంటూ మోతీలాల్ నెహ్రూ రిపోర్ట్‌ను ప్రస్తావించారు. 1928లోనే మహిళలకు సమాన హక్కుల ప్రతిపాదన జరిగిందని, 1931లో సర్దార్ పటేల్ అధ్యక్షతన కరాచీ సెషన్‌లో తీర్మానం నెగ్గిందని ప్రియాంక గుర్తుచేశారు. ప్రసంగం మధ్యలో హోంమంత్రి అమిత్ షాను ఉద్దేశించి ఆమె చేసిన వ్యాఖ్యలు సభలో నవ్వులు పూయించాయి. 'మీ వ్యూహాలు, ప్రణాళికలు చూస్తుంటే, ఒకవేళ ఈ రోజు చాణక్యుడు బతికి ఉంటే ఆయనే షాక్‌కు గురయ్యేవారు' అని ప్రియాంక అనగానే, అమిత్ షా గట్టిగా నవ్వడం అందరి దృష్టిని ఆకర్షించింది. అదే సమయంలో, మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడంపై ప్రియాంక తీవ్రంగా విరుచుకుపడ్డారు. డీలిమిటేషన్ పేరుతో ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అంతం చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఈ బిల్లును ప్రస్తుత రూపంలో ఆమోదిస్తే దేశంలో ప్రజాస్వామ్యమే మిగలదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రసంగం ముగిసే సమయానికి సభలోకి వచ్చిన సోదరుడు రాహుల్ గాంధీ, ప్రియాంకను అభినందిస్తూ 'ఇదే వేగాన్ని కొనసాగించు' అని ప్రోత్సహించారు. మొత్తంమీద, తన తొలి ప్రసంగంతోనే ప్రియాంక గాంధీ లోక్‌సభలో ఒక బలమైన గొంతుకగా నిలవనున్నారనే సంకేతాలు స్పష్టంగా ఇచ్చారు.

## డీలిమిటేషన్‌తో అన్యాయం జరిగితే ఊరుకోం: లోక్‌సభలో మిథున్ రెడ్డి

అమరావతి: నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియపై పార్లమెంట్ సాక్షిగా వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. గతంలో విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు 'ప్రత్యేక హోదా' ఇస్తామని హామీ ఇచ్చి, ఆ తర్వాత చట్టంలో లేదంటూ తప్పించుకున్నారంటూ మండిపడ్డారు. ఇప్పుడు డీలిమిటేషన్ విషయంలో కూడా అదే తీరు పునరావృతమైతే సహించేది లేదని ఆయన తెగేసి చెప్పారు. డీలిమిటేషన్ అనేది దేశ నిర్మాణానికి ఉపయోగపడాలి తప్ప, ప్రతిపక్షాలను అణగదొక్కే సాధనంగా మారకూడదని ఆయన హితవు పలికారు. ముఖ్యంగా ఏపీలో లోక్‌సభ స్థానాల విషయంలో ఒక్క సీటు తగ్గినా, లేదా రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగేలా ఏ చిన్న అన్యాయం జరిగినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి సైతం ఇదే అంశంపై స్పందిస్తూ.. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య సీట్ల కేటాయింపులో సమానత్వం ఉండాలని, అప్పుడే డీలిమిటేషన్‌కు అసలైన సార్థకత ఉంటుందని పేర్కొన్నారు. సీట్ల పంపకాల్లో తేడాలు వస్తే పోరాటం తప్పదని పార్టీ ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చింది. జనాభా నియంత్రణ పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షించేలా ఈ ప్రక్రియ ఉండకూడదన్నదే వైసీపీ ప్రధాన డిమాండ్‌గా కనిపిస్తోంది.

## ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలను ప్రభుత్వం నట్టేట ముంచింది: కవిత

హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల దాడిని కల్వకుంట్ల కవిత మరింత ఉద్ధృతం చేశారు. ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలను ప్రస్తుత ప్రభుత్వం నట్టేట ముంచిందని ఆమె ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన కవిత, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ప్రభుత్వం నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు. ఆరు నెలల్లోగా పీఆర్సీ అమలు చేస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించిన ఆమె, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామన్న వాగ్దానాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రాథమిక అవసరాలైన హెల్త్ స్కీం, వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ వంటి అంశాల్లోనూ తీవ్ర జాప్యం జరుగుతోందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రిటైర్మెంట్ బకాయిల కోసం వృద్ధాప్యంలో ఉద్యోగులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఐదు వాయిదాల కరవు భత్యం ఊసే లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆమె ధ్వజమెత్తారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు నేడు రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు చేపట్టే నిరసన ప్రదర్శనలకు తెలంగాణ జాగృతి తరపున తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆమె ప్రకటించారు. న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు తాము అండగా ఉంటామని స్పష్టం చేస్తూ, ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లును
# ఏకగ్రీవంగా ఆమోదించాలి

ఢిల్లీ: పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ భావోద్వేగంగా ప్రసంగించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే ఈ చరిత్రాత్మక బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి చరిత్ర సృష్టించాలని ఆయన పార్లమెంటు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

చరిత్ర సృష్టించాలని ఆయన పార్లమెంటు సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఇది దేశంలోని సగం జనాభా అయిన మహిళలకు దక్కాల్సిన హక్కు అని, వారి శక్తికి కొత్త అవకాశాలు కల్పించాలని కోరారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే 'నారీ శక్తి వందన్ అధినియమ్' అమలు కోసం ప్రభుత్వం ఈ ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తోంది. ఈ బిల్లును 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి అమలు చేయడమే లక్ష్యంగా అవసరమైన రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. భవిష్యత్తులో జనాభా గణన, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) తర్వాత ఈ రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, "దయచేసి మీ మనస్సాక్షి చెప్పినట్టు నడుచుకోండి. మీ కుటుంబంలోని మహిళలను గుర్తుచేసుకోండి. ఇది మహిళలకు మనం ఇస్తున్నాం అనుకోకండి... యుగాలుగా వారికి నిరాకరించబడిన హక్కును తిరిగి ఇవ్వడం మన బాధ్యత అని గుర్తించండి" అని పేర్కొన్నారు. ఈ బిల్లు ఆమోదం ఘనతను ప్రతిపక్షాలే తీసుకోవచ్చని, తనకు క్రెడిట్ అవసరం లేదని స్పష్టం చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియ వల్ల, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని ప్రధాని స్పష్టమైన హామీ ఇచ్చారు. ప్రస్తుతం లోక్‌సభలో ఈ బిల్లులపై చర్చ కొనసాగుతుండగా, శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. ఈ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందితే దేశ ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని పేర్కొన్నారు.

## 20 ఏళ్లలో నేను చేయలేనిది..
## ప్రియాంక 5 నిమిషాల్లో చేసింది

మొదటి పేజి తరువాయి

ప్రియాంక కేవలం ఐదు నిమిషాల్లో సాధించిందని సరదాగా వ్యాఖ్యానించారు. రాజకీయ జీవితంలో ఆమె నుంచి తాను చాలా నేర్చుకోవాల్సి ఉందని బహిరంగంగా అంగీకరించారు. రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలతో సభలో నవ్వులు విరిశాయి. "నేను 20 ఏళ్లలో చేయలేని పనిని మా సోదరి 5 నిమిషాల్లో చేసి చూపించింది. ఆమె ప్రసంగం చూసి చాలా గర్వపడ్డాను. ఆమె హోంమంత్రి అమిత్ షాను నవ్వించారు" అని రాహుల్ అన్నారు. నేడు మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరిగిన చర్చలో ప్రియాంక గాంధీ ప్రభుత్వంపై గట్టిగా విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా హోంమంత్రి అమిత్ షాను ఉద్దేశిస్తూ.. "ఈనాటి రాజకీయ చాణక్యాన్ని చూసి చాణక్యుడు బతికుంటే ఆశ్చర్యపోయేవారు" అని చురకలు అంటించగా, అమిత్ షా నవ్వారు. లోక్‌సభలో మూడు కీలక బిల్లులపై జరిగిన చర్చలో పాల్గొన్న రాహుల్, తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ... తనకు, ప్రధానమంత్రికి కుటుంబ సమస్యలు లేవంటూ మరో చమత్కారం విసిరారు. దీంతో సభ్యులంతా మరోసారి పగలబడి నవ్వారు. ఈ సందర్భంగా 'నారీశక్తి'ని ప్రశంసించిన రాహుల్, ప్రతి ఒక్కరి జీవితంలో మహిళలు ముందుండి నడిపే శక్తిగా ఉంటారని కొనియాడారు. తన చిన్నతనంలో చీకటంటే భయపడినప్పుడు, తన నాయనమ్మ జీవిత సత్యాలు నేర్పి ధైర్యం చెప్పిన విషయాన్ని కూడా ఆయన గుర్తుచేసుకున్నారు.

# నాసిక్ టీసీఎస్‌లో బలవంతపు మతమార్పిడి..

మొదటి పేజి తరువాయి

మూలాలను గుర్తించేందుకు దర్యాప్తు సంస్థలను రంగంలోకి దింపుతామని హెచ్చరించారు. ఈ ఘటన అత్యంత తీవ్రమైనదని, దీని వెనుక పెద్ద ముఠా ప్రమేయం ఉన్నట్లు ప్రాథమికంగా వెల్లడైందని అన్నారు. సంస్థలో జరిగిన ఈ ఘటనను గుర్తించినందుకు ఆయన టీసీఎస్‌ను అభినందించారు. కంపెనీ యాజమాన్యం కూడా ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిందని, పోలీసులకు దర్యాప్తులో సహకరిస్తోందని తెలిపారు. ఈ ఘటనకు మూల కారణాలు తెలుసుకోవడానికి పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతున్నారని తెలిపారు. ఈ ఘటనకు కారణమైన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టబోమని హెచ్చరించారు. పోలీసులు ఇప్పటి వరకు ఎనిమిది మందిని అరెస్టు చేసి, విచారణ జరుపుతున్నారని అన్నారు.

బాధితురాలు పలుమార్లు ఫిర్యాదు చేసింది: నాసిక్ పోలీస్ కమిషనర్

ఈ ఘటనకు సంబంధించి నాసిక్ పోలీస్ కమిషనర్ సందీప్ కార్నిక్ మాట్లాడుతూ, బాధితురాలు తన సమస్యపై పలుమార్లు హెచ్ఆర్ విభాగానికి ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోలేదని అన్నారు. పైగా పని ప్రదేశాల్లో ఇలాంటివి సహజమని చెప్పి ఆమెను పోలీసులకు ఫిర్యాదు చేయకుండా అడ్డుకున్నారని తెలిపారు. నిందితులకు అతివాద భావజాల గ్రూపులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోందని అన్నారు.

## తేజస్వి సూర్యపై చర్యలు తీసుకోవాలంటూ పొన్నం లేఖ..
## డీజీపీ స్పందన ఏమిటంటే..!

హైదరాబాద్: తెలంగాణ అస్తిత్వంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యల దుమారం ఇప్పుడు న్యాయపరమైన మలుపు తిరిగింది. పార్లమెంట్ వేదికగా తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చిన తేజస్విపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డికి లేఖ రాశారు. అయితే, ఈ లేఖపై స్పందించిన డీజీపీ, చట్టసభల పరిధిలో జరిగే చర్చలపై పోలీసులకు ఉండే పరిమితులను స్పష్టం చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం చట్టసభల్లో సభ్యులు మాట్లాడిన అంశాలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసు విభాగానికి ఉండదని ఆయన తేల్చిచెప్పారు. మరోవైపు, మంత్రి పొన్నం ప్రభాకర్ మాత్రం తన పోరాటాన్ని ఆపడం లేదు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఇంతలా కించపరుస్తుంటే రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నోరు మెదపకపోవడం శోచనీయమని ఆయన మండిపడ్డారు. డీలిమిటేషన్‌పై జరిగిన చర్చలో తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు కోట్లాది మంది తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచాయని, ఇది కేవలం రాజకీయ విమర్శ కాదని, ఒక ప్రాంత చరిత్రను కించపరచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# యూరప్ పర్యటనకు జగన్‌కు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజి తరువాయి

పిటిషన్‌పై సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం సానుకూలంగా స్పందించింది. ఈ నెల 20వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు, అంటే మొత్తం 25 రోజుల పాటు విదేశాల్లో గడిపేందుకు కోర్టు ఆయనకు అనుమతి మంజూరు చేసింది. అక్రమాస్తుల కేసు విచారణలో ఉన్న నేపథ్యంలో, విదేశీ ప్రయాణాలకు కోర్టు అనుమతి తప్పనిసరి కావడంతో జగన్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ విదేశీ పర్యటనకు సంబంధించి న్యాయస్థానం కొన్ని కఠినమైన షరతులను విధించింది. ప్రయాణానికి ముందే తన పూర్తి పర్యటన వివరాలు, కాంటాక్ట్ నెంబర్లు, ఈ-మెయిల్ ఐడీ, అవసరమైన ష్యూరిటీ వివరాలను సీబీఐ అధికారులకు సమర్పించాలని ఆదేశించింది. ప్రస్తుతం ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతున్న తరుణంలో, జగన్ సుమారు మూడు వారాల పాటు విదేశీ పర్యటనకు వెళుతుండటం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగత పర్యటన ముగించుకున్నాక, మే మధ్యలో ఆయన తిరిగి రాష్ట్రానికి చేరుకోనున్నారు.

## మహిళా బిల్లుతో నవశకం..
## ఏపీలో మాత్రం 'రెడ్‌బుక్' రాజ్యమేలుతోంది

అమరావతి: దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు కార్యరూపం దాల్చిన ఈరోజు దేశ చరిత్రలో ఒక గొప్ప రోజని వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజని కొనియాడారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆమె, ఈ బిల్లుతో దేశ భవిష్యత్తు మారబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా శక్తితో భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టవచ్చని, ఇప్పటికే వైసీపీ ఈ బిల్లుకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించిందని గుర్తుచేశారు. మహిళల అభివృద్ధి కోసం సామాజిక సంస్కర్తలా ఆలోచించిన ఏకైక నాయకుడు జగన్ అని, ఆయన హయాంలో అమలైన 90 శాతం పథకాలు మహిళా సాధికారత కోసమే రూపొందించబడ్డాయని ఆమె పేర్కొన్నారు. అయితే, ఇదే సమయంలో ఏపీలోని కూటమి ప్రభుత్వంపై విడదల రజని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దిగజారిపోయిందని, మహిళలపై అత్యాచారాలు, దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. "జగనన్న హయాంలో దిశ యాప్, మహిళా పోలీస్ స్టేషన్లు, జీరో ఎఫ్ఐఆర్ వంటి వినూత్న కార్యక్రమాలతో మహిళలకు భద్రత కల్పిస్తే... నేడు చంద్రబాబు హయాంలో కేవలం 'రెడ్‌బుక్' పాలన మాత్రమే సాగుతోంది" అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారంటూ ఆరోపణలు చేసిన పవన్ కల్యాణ్, చంద్రబాబులు.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక వారిని వెనక్కి తెచ్చారా? అని నిలదీశారు. మహిళల పట్ల అఘాయిత్యాలకు పాల్పడుతున్న కూటమి ఎమ్మెల్యేలు, నేతలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రజని ప్రశ్నించారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు వస్తున్న తరుణంలో, క్షేత్రస్థాయిలో వారి రక్షణను గాలికి వదిలేయడం శోచనీయమన్నారు.

## దేశంలోనే వరి ధాన్యం ఉత్పత్తి, సేకరణలో
# తెలంగాణ అగ్రగామిగా ఉంది

మొదటి పేజి తరువాయి

తెలంగాణ అనుకూలమని వారు కేంద్ర మంత్రికి తెలియజేశారు. వానాకాలం యాసంగి పంటకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పారా బాయిల్డ్ ధాన్యం సేకరించాలని వారు కేంద్రమంత్రిని కోరారు. 2025-26 సీజన్ కు గాను యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రికి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ధాన్యం సేకరణ, కేంద్ర ప్రభుత్వం వాటా సంబంధిత అంశాలపై కేంద్రమంత్రితో వారు చర్చించారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులను మంజూరు చేయాలని వారు కోరారు. గత ఆరు యాసంగి సీజన్లలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్‌కు భారీ డిమాండ్ ఉన్నందున సరఫరా పెంచాలని ఇటీవల కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం అధికారులు సూచించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో ఈ యాసంగి సీజన్‌లో 90 ఎల్ఎంటీ ధాన్యం ఉత్పత్తి అవుతుందని వివరించారు. యాసంగి ధాన్యం బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుకూలంగా ఉంటుందని, అందువల్ల యాసంగి పంటకు సంబంధించి మొత్తం 30 ఎల్ఎంటీ బాయిల్డ్ రైస్ (5 శాతం నూకతో), 5 ఎల్ఎంటీ రా రైస్ (10 శాతం నూకతో) సరఫరా చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రికి చెప్పారు. బాయిల్డ్ రైస్ సరఫరాకు సంబంధించి ముఖ్యమంత్రి గారి ప్రతిపాదనకు కేంద్ర మంత్రి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. 201415 వర్షాకాలం పంట అదనపు లెవీ సేకరణకు సంబంధించిన రూ. 1,468.94 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని శ్రీ ప్రహ్లాద్ జోషి గారికి విజ్ఞప్తి చేశారు. దేశంలోనే వరి ధాన్యం ఉత్పత్తి, సేకరణలో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు తాము చెల్లింపులు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మీద ఉన్న ఒత్తిడిని గుర్తించి వెంటనే పాత బకాయిలు విడుదల చేయాలని కోరారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపాల నివారణకు గాను పోషకాహార బియ్యాన్ని పాఠశాలలు, వసతిగృహాలు, ఐసీడీఎస్ పరిధిలో పంపిణీ చేసేవారని, ఇటీవల దానిని నిలిపివేశారని పేర్కొంటూ వెంటనే పునఃప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో జరిగిన సమావేశంలో ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి గారు, సెక్రటరీ కో-ఆర్డినేషన్ అద్వైత్ సింగ్ గారితో పాటు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## దక్షిణాదికి అన్యాయం జరగదు..
## రేవంత్ ఫార్ములా వెనుక అసదుద్దీన్: కిషన్ రెడ్డి

హైదరాబాద్: నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై తెలంగాణలో సాగుతున్న ప్రచారాన్ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలో మీడియా ముఖంగా మాట్లాడిన ఆయన... ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ 'నార్త్ వర్సెస్ సౌత్' వివాదాన్ని సృష్టించేందుకు విపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ప్రధాని మోదీ సమన్యాయం చేస్తారని, జనాభా ప్రాతిపదికన సీట్ల విభజన జరిగినా దక్షిణాది ప్రాధాన్యత తగ్గబోదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏపీలో సీట్లు 25 నుంచి 38కి, తెలంగాణలో 17 నుంచి 26కు, తమిళనాడులో 39 నుంచి 59కి పెరిగే అవకాశం ఉందని ఆయన గణాంకాలను వివరించారు. మరోవైపు, మహిళా రిజర్వేషన్ బిల్లుపై కూడా కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మజ్లిస్ పార్టీ తన సీట్లు ఎక్కడ పోతాయో అన్న భయంతో మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తోందని, ఆ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ వత్తాసు పలుకుతున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన హైబ్రిడ్ ఫార్ములా అసలు ఆయనది కాదని, అది అసదుద్దీన్ ఓవైసీ వెనుక ఉండి చెప్పించిన ఫార్ములా అని ఆయన ఆరోపించారు. కేవలం హైదరాబాద్‌లో ఎక్కువ ఆదాయం వస్తుందని అక్కడ సీట్లు పెంచమంటారా? అని ప్రశ్నించిన ఆయన... డబ్బున్న చోట ఓటు విలువ ఎక్కువగా ఉండాలని కోరుకోవడం ఏ రకమైన ప్రజాస్వామ్యం అని నిలదీశారు. మహిళలను అణగదొక్కే రాజకీయాలకు ఎంఐఎం కేంద్ర బిందువుగా మారిందని, విపక్షాలన్నీ కలిసి మహిళా నాయకత్వాన్ని అడ్డుకుంటున్నాయని ధ్వజమెత్తారు.

## ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సంధుపై ట్రంప్ ప్రశంసలు

ఢిల్లీ: అంతర్జాతీయ వేదికపై భారత్ ప్రాధాన్యత రోజురోజుకూ పెరుగుతోందనడానికి అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకు అత్యంత ఆప్తమిత్రుడని, ఆయన దేశం కోసం అద్భుతంగా పనిచేస్తున్నారని ట్రంప్ కొనియాడారు. ఇటీవల వీరిద్దరి మధ్య జరిగిన 40 నిమిషాల సుదీర్ఘ ఫోన్ సంభాషణలో పశ్చిమాసియా ఉద్రిక్తతలు, హర్మూజ్ జలసంధి పునరుద్ధరణ వంటి కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ఇదే క్రమంలో ఢిల్లీ నూతన లెఫ్టినెంట్ గవర్నర్ తరణ్‌జీత్ సింగ్ సంధుపై కూడా ట్రంప్ ప్రశంసలు కురిపించారు. అమెరికాలో భారత రాయబారిగా సంధు అందించిన సేవలు ఇరుదేశాల బంధాన్ని బలోపేతం చేశాయని, ఆయన నేతృత్వంలో ఢిల్లీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.

## ఏపీకి మరో భారీ పెట్టుబడి..
## రూ.8,175 కోట్లతో లిథియం బ్యాటరీ ఫ్యాక్టరీ

అమరావతి: ఏపీకి మరో భారీ పెట్టుబడి వచ్చింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.8,175 కోట్ల వ్యయంతో లిథియం అయాన్ బ్యాటరీల తయారీ పరిశ్రమ ఏర్పాటు కానుంది. ప్రముఖ సంస్థ వారీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఫ్యాక్టరీని నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ పరిశ్రమ కోసం ఏపీ ప్రభుత్వం 300 ఎకరాల భూమిని కేటాయించింది. మొత్తం 16 గిగావాట్ అవర్ సామర్థ్యంతో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీలో సెల్, ప్యాక్, స్టోరేజ్‌కు అవసరమైన బ్యాటరీలను తయారు చేస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 3,000 మందికి ఉపాధి లభిస్తుందని అంచనా. మొదటి దశ పనులను 2027 జులై నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ భారీ పరిశ్రమ రాబోతోంది. ఇటీవల కాలంలో విశాఖకు ఐటీ, అనకాపల్లికి పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు వస్తున్నాయి. ఇక ఈ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్న వారీ సంస్థకు గుజరాత్, అమెరికాలోని టెక్సాస్‌లో సోలార్ మాడ్యూల్స్ తయారీ యూనిట్లు ఉన్నాయి. సుమారు 30 దేశాలకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తూ అంతర్జాతీయంగా మంచి గుర్తింపు పొందింది. భవిష్యత్తులో ఈ ప్లాంట్‌ను మరింత విస్తరించాలని వారీ సంస్థ ప్రణాళికలు రచిస్తోంది. అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ (ఏసీసీ) లిథియం అయాన్ సెల్స్, బ్యాటరీ ప్యాక్‌ల తయారీ సామర్థ్యాన్ని 20 గిగావాట్ అవర్ వరకు పెంచాలని భావిస్తోంది. విద్యుత్ నిల్వకు కీలకమైన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బీఈఎస్ఎస్) తయారీపై దృష్టి సారించనుంది. దేశంలోనే ఇటువంటి ప్రాజెక్టులు పరిమితంగా ఉన్న నేపథ్యంలో అనకాపల్లి జిల్లా పారిశ్రామిక చిత్రపటంలో ఈ ఫ్యాక్టరీ కీలకపాత్ర పోషించనుంది.

## మమతా బెనర్జీ పాదయాత్రలో అనూహ్య ఘటన..
## దూసుకొచ్చిన యువకుడు

పశ్చిమ బెంగాల్: పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఎన్నికల వేడి తారాస్థాయికి చేరిన వేళ, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పర్యటనలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. పటిష్ఠమైన భద్రతా వలయం మధ్య ఆమె ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహిస్తుండగా, ఊహించని విధంగా ఒక యువకుడు రక్షణ కవచాన్ని ఛేదించుకుని నేరుగా ఆమె వద్దకు దూసుకురావడంతో తీవ్ర కలకలం రేగింది. అభిమానులకు అభివాదం చేస్తూ దీదీ ముందుకు సాగుతున్న సమయంలో, జనం మధ్య నుంచి మెరుపు వేగంతో వచ్చిన ఆ యువకుడు ఒక్కసారిగా ఆమె కాళ్లు మొక్కే ప్రయత్నం చేశాడు. అకస్మాత్తుగా జరిగిన ఈ పరిణామంతో మమతా బెనర్జీ దిగ్భ్రాంతికి లోనయ్యారు. భద్రతా సిబ్బంది తేరుకునేలోపే ఆ యువకుడు ముఖ్యమంత్రికి అత్యంత సమీపంలోకి వచ్చేయడంతో అక్కడ ఉన్న వారంతా భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది అతడిని అడ్డుకుని పక్కకు లాగేశారు. గతంలో ఎన్నికల ప్రచార సమయంలో మమతా బెనర్జీ పలుమార్లు గాయపడిన చేదు అనుభవాలు ఉండటంతో, తాజా భద్రతా లోపం తృణమూల్ కాంగ్రెస్ శ్రేణుల్లో ఆందోళన నింపింది.

## జగన్ దెబ్బకు భయపడిపోయిన సింగపూర్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అంటే సింగపూర్‌కు మొదటి నుంచీ సానుకూల దృక్పథం ఉండేదని, వైకాపా ప్రభుత్వం దాన్ని చెడగొట్టేందుకు ప్రయత్నించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో సార్టప్ ఏరియా అభివృద్ధి ప్రాజెక్టు చేపట్టిన సింగపూర్ సంస్థల్ని అప్పటి సీఎం జగన్ తీవ్ర వేధింపులకు గురిచేసి వెళ్లగొట్టారని, దాంతో వాళ్లు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కూడా ఆంధ్రప్రదేశ్‌కి రావాలంటే భయపడిపోయారని చెప్పారు. వారికి నచ్చజెప్పి మళ్లీ నచ్చజెప్పి రాష్ట్రానికి రప్పించేందుకు చాలా శ్రమపడాల్సి వచ్చిందన్నారు. సింగపూర్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉత్తమ పరిపాలనా విధానాలపై శిక్షణ కోసం ఈ నెల 21 నుంచి 27 వరకు ఆ దేశంలో పర్యటించనున్న రాష్ట్ర మంత్రులతో చంద్రబాబు గురువారం మధ్యాహ్నం విందు సమావేశం నిర్వహించారు. ఉత్తమ పరిపాలనా విధానాలు, అభివృద్ధిలో సింగపూర్ ప్రపంచానికి ఒక నమూనాగా నిలిచిందని సీఎం అన్నారు. ప్రజలకు ఇంకా వేగంగా, మెరుగ్గా, అవినీతికి తావులేకుండా ప్రభుత్వ సేవల్ని అందించేందుకు అమలు చేయాల్సిన విధానాల్ని సింగపూర్ పర్యటనలో అధ్యయనం చేయాలని మంత్రులకు సూచించారు. సింగపూర్‌లో తగినంత స్థలం లేకపోవడం వల్ల ప్రభుత్వం మలేషియాలో ఎకనమిక్ జోన్ అభివృద్ధి చేస్తోందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. వైకాపా హయాంలో జగన్ రాజధానిపై కక్షకట్టకుండా, సింగపూర్ సంస్థల్ని తరిమికొట్టకుండా ఉంటే.. ఆ ఎకనమిక్ జోన్ అమరావతిలోనే అభివృద్ధి చేసేవారని ఆయన పేర్కొన్నారు.

సార్.. వాళ్లు మీ స్ఫూర్తితోనే షెడ్యూల్ రూపొందించినట్టున్నారు!

సింగపూర్‌లో శిక్షణ తరగతుల్ని ఉదయం 8 గంటలకే మొదలుపెట్టి రాత్రి 7 గంటలకు ముగించేలా షెడ్యూల్ రూపొందించడంపై మంత్రులు ఛలోక్తులు విసురుకున్నారు. 'సార్.. మీ నుంచి స్ఫూర్తి పొందే వారు అంత సుదీర్ఘంగా షెడ్యూల్ తయారు చేసినట్టున్నారు' అని ఒకరిద్దరు మంత్రులు సీఎంతో అన్నారు. పర్యటన తొలిరోజు ఉదయం 6.30 గంటలకు సింగపూర్‌లో విమానం దిగితే, ఉదయం 8.30 గంటలకే క్లాస్‌లు మొదలు పెట్టేస్తున్నారని వారు తెలిపారు. సీఎం స్పందిస్తూ.. కష్టపడాలని, ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయితేనే సమర్థంగా పనిచేయగలమని పేర్కొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ సిబ్బంది అవగాహన కార్యక్రమం

మక్తల్ ఫైర్ స్టేషన్ ఎస్ఐ నరేష్ గౌడ్





మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 17 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ :జాతీయ అగ్ని వీరుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మక్తల్ మున్సిపాలిటీ 7 వ వార్డు లో వెంకటరమణ కాలనీ, పద్మావతి కాలనీ నందు ఫైర్స్ సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఫైర్ స్టేషన్ ఎస్ఐ నరేష్ గౌడ్ మాట్లాడుతూ ఇంటిలో ఉండే సిలిండర్కు వచ్చే ప్రమాదం అలాగే చిన్నచిన్న అగ్ని ప్రమాదాలు వాటి నుండి మనం ఎలా రక్షించుకోవాలో అనే విషయాలను క్లుప్తంగా వివరించడం జరిగింది. ఒకవేళ ఇంట్లో సిలిండర్ కానీ ఇలాంటి మంటలు సంభవిస్తే దాన్ని కార్బన్డయాక్సైడ్ నుండి సురక్షితంగా ఎలా దాన్ని అధిగమించాలో ప్రాక్టికల్ గా చూపించడం జరిగింది. సిలిండర్ దగ్గర మంట వస్తే దానిని ఇంట్లో ఉన్న సోడ సహాయంతో దానికి కొట్టడం వలన మంటలు నియంత్రించే అవకాశముందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా అగ్ని మాపక సేవలను గుర్తిస్తూ కాలనీవాసులు ఫైర్ ఎస్సై నరేష్ గౌడ్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఎస్ఐ నరేష్ గౌడ్ సిబ్బంది వెంకటరమణ కాలనీ,పద్మావతి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి మండలంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ

ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్




రామగిరి, ఏప్రిల్ 17 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేలో భాగంగా రామగిరి మండలంలోని ఆదివారంపేట, రాజాపూర్ గ్రామాల్లో గణాంక శాఖ ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వేను నిర్వహించారు. జాతీయ గణాంక శాఖ 2026 సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై ఈ సర్వే నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా గ్రామాలు, పట్టణాలను ఎంపిక చేసి మొదట సాధారణ వివరాలను సేకరించి, అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి సర్వే నిర్వహించి వివరాలను నమోదు చేస్తామని తెలిపారు. తొలి విడతలో కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల వివరాలు, వారి విద్యార్హతలు, చదువు మానివేత, ఉన్నత చదువులు, వృత్తి విద్య కోర్సులు, ఉద్యోగం, స్వయం ఉపాధి వంటి వివరాలు సేకరిస్తారు. రోజువారి కూలీల విషయంలో వారంలో చేసిన పని, పనిచేసిన గంటలు, పొందిన వేతనం వంటి వివరాలు నమోదు చేస్తారు. మహిళల స్వయం ఉపాధి సంబంధిత ఆదాయ వివరాలను కూడా సేకరిస్తారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఇల్లందుల సంజీవ్, పుల్లెల భాగ్యలక్ష్మి, కొమురయ్య, పంచాయతీ సెక్రటరీలు మెండే వేణుగోపాల్, దాసరపు కిరణ్, ఆశా వర్కర్లు కాదాసి స్వప్న, సంధ్య, అంగన్వాడీ టీచర్లు ఇల్లందుల లలిత, కారోబార్ పరశురాములు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ తేజస్వి సూర్య బహిరంగ క్షమాపణ చెప్పాలి

## -- టీ యు ఎఫ్ మహిళ విభాగం అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి



మంథని, ఏప్రిల్ 17(ఆర్టీఐ ఎక్సప్రెస్ న్యూస్ ):పార్లమెంటులో ఎంపి తేజస్వి సూర్య చేసిన వాక్యాలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయన చేసిన వాక్యాలు వెంటనే వెనుకకు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. అన్ని రకాలుగా వివక్షతకు గురి అవుతున్న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు పోరాడిన వారిని అవమానపరిచే విధంగా పార్లమెంట్ లో ఒక పార్లమెంట్ సభ్యుడు వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. విజ్ఞత కలిగిన వారు ఎవరు ఇలాంటి వ్యాఖ్యలు చేయరని ఈ అభ్యంతరకరమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ ప్రజలను అవమానించేలా ఉన్నాయని రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి వనజారాణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్, కమాన్పూర్ మండల అధ్యక్షులు రామస్వామి, చందుపట్ల ప్రదీప్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో టి యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డిమాండ్ చేసారు.

# పెద్ద వాగు ప్రాజెక్ట్ పున నిర్మాణం చేపట్టాలి....

## సిపిఐ పాదయాత్ర లో జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా...

**అశ్వారావుపేట పెద్దవాగు ప్రాజెక్టు పున నిర్మానం లో తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు విఫలంలి. 98 కోట్ల తో ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టలేరా? తెలంగాణ మంత్రులు తుమ్మల -పొంగులేటి రైతులకు ఇచ్చిన హామీలు నీటి మీద రాతలేనా?**



అశ్వరావుపేట అర్ని/ ఏప్రిల్17( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):సిపిఐ ఆధ్వర్యంలో పెద్దవాగు ప్రాజెక్టు నుంచి వేలేరుపాడ్ వరకు పాదయాత్రను ప్రారంభించి మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ సిపిఐ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ,సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబిర్ పాషా-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ ,సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విశ్వనాథం ,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ డి సలీం నరాటి ప్రసాద్ ,కారం ధారయ ,బాడిశ రాము ,పిట్టా ప్రసాద్, పాల్గొన్నారు.ఈ సందర్బంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య. ఎస్.కె.సాబీర్ పాషా మాట్లాడుతూ పెద్దవాగు ప్రాజెక్ట్ వరద కు కొట్టకు పోయి దాదాపు రెండు ఏళ్ళు అవుతున్న నేటివరకు ప్రాజెక్టు పుననిర్మాణం చేపట్టలేక పోవటం అంటే ప్రభుత్వం వైపుల్యం చెందినది అని ఈశ్వరయ్యఅన్నారు.పెద్దవాగు ప్రాజెక్టు ఆయకట్టు 82 శాతం ఆంధ్రప్రదేశ్ రైతులకు తెలంగాణ రైతులకు 18 శాతం ఆయకట్టు ఉన్నది అని ప్రాజెక్ట్ పుననిర్మాణం కోసం 92 కోట్లు ఎస్టిమేషన్ చేసి నిధులు మంజూరి చెయ్యకుండా నిద్రపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయడు. డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు గిరిజన రైతులకు సాగునీరు అందించటం కోసం నిధులు మంజూరి చెయ్యరా అని ప్రశ్నించారు. రెండు ఏళ్ళు నుండి పంటలు సాగు చెయ్యక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాజెక్టు కట్ట తెగిపోతే తెలంగాణ ప్రభుత్వం రింగు బండ కోసం 3 కోట్ల పై చిలుకు ఖర్చు పెట్టినా నిరుపయోగం చేసి చేతులు దులుఎకున్నారు అని, తక్షణమే 92 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలి అని, కొత్తగా 5లాక్స్ ఏర్పటు చెయ్యాలి అని అన్నారు.శుక్రవారం పెద్దవాగు ప్రాజెక్ట్ నుండి వేలేరుపాడు వరకు వేయి మంది భారీ పాదయాత్ర నిర్వహించడం జరిగింది.తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభం చెయ్యాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...




# కౌటాల మండల పీహెచ్‌సీపై ఆర్టీఐ సునామీ నిధుల మాయాజాలం బట్టబయలు కానుందా?

11 ఏళ్ల లెక్కలు తేల్చాలంటూ మానవ హక్కుల నేత గర్జన "ప్రతి రూపాయి చెప్పాలి" అంటూ 50 ప్రశ్నల దండయాత్ర




కౌటల ఏప్రిల్ 17 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ :కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)పై ఒక్కసారిగా ఆర్టీఐ సునామీ ఎగిసిపడింది. తాటినగర్ గ్రామానికి చెందిన మానవ హక్కుల కార్యకర్త, సిర్పూర్ టి నియోజకవర్గ కార్యదర్శి దుర్గం శరత్ చంద్ర సమాచార హక్కు చట్టాన్ని గట్టిగా పట్టుకుని కౌటాల పీహెచ్‌సీ పబ్లిక్ ఇన్ఫర్మేషన్





ఆఫీసర్‌ను నేరుగా లక్ష్యంగా చేసుకోవడం జిల్లాలో సంచలనంగా మారింది.2015 నుండి 2026 వరకు 11 సంవత్సరాల కాలానికి సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమర్పించిన ఈ ఆర్టీఐ దరఖాస్తు, ఆరోగ్య శాఖలో దాగి ఉన్న లోపాలపై పిడుగు పడినట్టైంది. ఇది కేవలం సమాచారం కోసం వేసిన దరఖాస్తు కాదుఢ ఇది వ్యవస్థనే అద్దంలో చూపించే సవాల్‌గా మారింది.మొదట సాధారణ ప్రశ్నలతో ప్రారంభమైన ఈ ఆర్టీఐ, క్రమంగా గట్టిపిడిగుద్దులుగా మారింది. కౌటాల పీహెచ్‌సీ స్థాపన సంవత్సరం ఏమిటి? పరిధిలోని గ్రామాల జాబితా ఏమిటి? 24 గంటల సేవలు అందుతున్నాయా? ఏ పరిపాలనా విభాగానికి చెందింది? వంటి ప్రశ్నలు పైకి సాధారణంగానే కనిపించినా, అసలు లక్ష్యం లోతుల్లోకి వెళ్లడమేనని స్పష్టమవుతోంది.ఇక అసలు దాడి నిధులపైనే కేంద్రీకృతమైంది. 20152026 మధ్య సంవత్సరాల వారీగా కేంద్రానికి వచ్చిన మొత్తం నిధులు, బడ్జెట్ విడుదల తేదీలు, రాష్ట్రకేంద్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులు, జాతీయ ఆరోగ్య మిషన్ కింద వచ్చిన నిధుల వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేయడం అధికార వర్గాలను కుదిపేస్తోంది. "నిధులు వచ్చాయంటేఢ అవి ఎక్కడికి పోయాయి?" అనే ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.భవన నిర్మాణం, మరమ్మత్తులు, కొత్త గదులు, వార్డులుఇవి నిజంగా నిర్మించారా? లేక ఫైళ్లలోనే కట్టేశారా? నీరు, విద్యుత్ సదుపాయాల పేరుతో ఎంత ఖర్చు చేశారు? మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంత నిధులు వెచ్చించారు? పరికరాల కొనుగోలు, ల్యాబ్ అభివృద్ధి, అంబులెన్స్ కొనుగోలుఇవి అన్నీ కాగితాలపైనేనా? అనే అనుమానాలు బలపడుతున్నాయి.మందుల కొనుగోలు బడ్జెట్, కొత్త యంత్రాల కొనుగోలు, అత్యవసర చికిత్స సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రశ్నలు వైద్య సేవల నాణ్యతను నేరుగా నిలదీస్తున్నాయి. "రోగులకు సేవలందుతున్నాయా? లేక కేవలం బిల్లులు మాత్రమే తిరుగుతున్నాయా?" అనే సందేహం ప్రజల్లో పెరుగుతోంది.సిబ్బంది వ్యవస్థపై కూడా తీవ్రమైన ఆరోపణల వాసన వస్తోంది. జీతాల ఖర్చు ఎంత? ఒప్పంద ఉద్యోగులపై వ్యయం ఎంత? కొత్త నియామకాలు జరిగాయా? శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారా? సిబ్బంది లోటు వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఎవరు చూసుకుంటున్నారు? అనే ప్రశ్నలు అధికారులపై గట్టి ఒత్తిడి తెస్తున్నాయి.ప్రతి సంవత్సరం ఖర్చు చేసిన మొత్తం, వినియోగించని నిధులు, తిరిగి పంపిన నిధులు, ఆడిట్ నివేదికలుఇవి అన్నీ బయటకు వస్తే అసలు చిత్రమే మారిపోతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా నిధుల దుర్వినియోగంపై కేసులు ఉన్నాయా? అనే ప్రశ్న మరింత సంచలనానికి దారితీయవచ్చు.బాహ్య రోగి, అంతర్గత రోగి సేవలు, ప్రసవ సదుపాయాలు, టీకా కార్యక్రమాలు, గ్రామ ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలపై ఖర్చు ఎంత? ఫలితం ఏమిటి? అనే అంశాలు ప్రజారోగ్య సేవల అసలు స్థాయిని బట్టబయలు చేయనున్నాయి.జిల్లా అధికారుల తనిఖీలు జరిగాయా? జరిగితే ఏమి లోపాలు బయటపడ్డాయి? వాటి పరిష్కారం కోసం ఎంత ఖర్చు చేశారు? సామాజిక ఆడిట్ నిజంగా జరిగిందా? ప్రజల ఫిర్యాదులు పరిష్కరించబడ్డాయా? అనే ప్రశ్నలు పరిపాలనా వ్యవస్థపై నేరుగా గుచ్చుకుంటున్నాయి.ఇక జూ= నిధులు, స్వచ్ఛంద సంస్థల సహాయం, ప్రజల విరాళాలు, ఇతర పథకాల నిధులుఇవి అన్నీ కలిపి ఎంత వచ్చాయి? వాటి వినియోగం ఎలా జరిగింది? అనే అంశాలపై స్పష్టత కోరడం ద్వారా "ప్రతి పైసా ఎక్కడికి వెళ్లింది?" అనే ప్రశ్నను బలంగా ముందుకు తెచ్చారు.భవిష్యత్ ప్రణాళికలపై కూడా ఈ ఆర్టీఐ వెనక్కి తగ్గలేదు. కొత్త భవనాల ప్రతిపాదనలు, సిబ్బంది పెంపు, సేవల విస్తరణ, తదుపరి బడ్జెట్ఇవన్నీ కేవలం కాగితాలపైనేనా? లేక అమలు దిశగా సాగుతున్నాయా? అన్నది తేలాల్సి ఉంది.ముఖ్యంగా సమాచార హక్కు చట్టం సెక్షన్ 4(1)(బి) ప్రకారం 17 అంశాలకు సంబంధించిన ధృవీకరించిన జిరాక్స్ కాపీలు ఇవ్వాలని డిమాండ్ చేయడం ఈ దరఖాస్తు తీవ్రతను మరింత పెంచింది.ఈ ఆర్టీఐ ఇప్పుడు ఒక సాధారణ పత్రం కాదుఢ ఇది కౌటాల పీహెచ్‌సీ వ్యవస్థను కుదిపేసే సంచలన పత్రంగా మారింది. ప్రజల డబ్బు నిజంగా ప్రజలకే ఉపయోగపడిందా? లేక మధ్యలోనే మాయం అయిందా? అన్నది త్వరలో తేలనుంది.ఇప్పుడు జిల్లా ప్రజల ఎదురు చూపు ఒక్కటేనిజాలు వెలుగులోకి వస్తాయా? లేక ఈ ఫైల్ కూడా చీకటిలోనే మగ్గిపోతుందా?

# సమాచారం కోసం అడిగితే శిక్షలా?

# ఆర్టీఐ కమిషన్‌లోనే చట్ట హత్య అధికారుల అహంకార రాజ్యం!

ఆర్టిఐ కమిషన్ ఆఫీస్ లోని పిఐఓ మౌనం కాదు

ఇది బహిరంగ తిరుగుబాటు గడువులు గాలికి, చట్టం చెత్తబుట్టలో ప్రజల హక్కులపై నిర్దాక్షిణ్య దాడి




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 17 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ :తెలంగాణలో ప్రజాస్వామ్యానికి జీవనాడిగా నిలవాల్సిన సమాచారం హక్కు చట్టం (ఆర్టీఐ) అమలు విషయంలో విపరీతమైన అవ్యవస్థ బహిర్గతమవుతోంది. ప్రజలకు పారదర్శక పాలన అందించాల్సిన ఆర్టీఐ కమిషన్ కార్యాలయం, ఇప్పుడు ప్రశ్నలు అడిగిన వారిని నిర్లక్ష్యం చేసే కేంద్రంగా మారిందనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే దానిని నిర్లక్ష్యంతో హతమారుస్తున్న పరిస్థితి ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రగిలిస్తోంది.కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల మండలంలోని తాటినగర్ గ్రామానికి చెందిన ఒక ఆర్టీఐ కార్యకర్త, 03-02-2026న హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమిషన్ కార్యాలయంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (పిఐఓ) కు 11 కీలక అంశాలపై సమాచారాన్ని కోరుతూ అధికారిక దరఖాస్తు సమర్పించారు. చట్టం ప్రకారం 30 రోజులలోపు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత స్పష్టంగా ఉన్నప్పటికీ, నెలలు గడిచినా ఎలాంటి స్పందన రాకపోవడం కేవలం ఆలస్యం కాదు ఇది చట్టంపై బహిరంగ తిరుగుబాటుగా కనిపిస్తోంది.ఈ ఘటన ఒక వ్యక్తి సమస్య కాదని, వ్యవస్థ మొత్తం క్షీణిస్తున్న సంకేతమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సమాచారం ఇవ్వాల్సిన కమిషన్‌లోనే సమాచారం దొరకకపోవడం అంటే, ప్రజాస్వామ్య వ్యవస్థలో మూలాలు కదులుతున్నాయన్నమాట. "ఇక్కడే న్యాయం దొరకకపోతే, ఇక ప్రజలు ఎక్కడికి వెళ్లాలి?" అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి సాధారణ పౌరుడి మనసులో మోగుతోంది.బాధిత కార్యకర్త ఆవేదనతో మాట్లాడుతూ, "ఇది కేవలం ఒక దరఖాస్తు విషయం కాదుఢ ఇది ప్రజల హక్కులను అణగదొక్కే విధానం. సమాచారం అడిగితే స్పందించకపోవడం అంటే, ప్రజలను నిర్లక్ష్యం చేయడమే కాదు చట్టాన్ని అవమానించడం" అని తీవ్రంగా స్పందించారు.ఆర్టీఐ చట్టం ప్రభుత్వ వ్యవహారాల్లో పారదర్శకతను తీసుకురావడానికి రూపొందించబడింది. అవినీతి నిర్మూలనకు ఇది ఒక కీలక ఆయుధం. అయితే, అదే చట్టాన్ని అమలు చేయాల్సిన సంస్థలోనే ఈ విధమైన నిర్లక్ష్యం కొనసాగితే, ప్రజాస్వామ్యం బలహీనపడటం అనివార్యం. ఇది ఒక ప్రమాదకర ధోరణి.చట్టం ప్రకారం గడువులోగా సమాచారం ఇవ్వకపోవడం స్పష్టమైన ఉల్లంఘన. కానీ ఇక్కడ గడువులు గాలిలో కలిసిపోయాయి. బాధ్యతలు కేవలం కాగితాలపైనే మిగిలిపోయాయి. అధికారులు చట్టాన్ని పట్టించుకోకుండా వ్యవహరించడం, ప్రజల హక్కులను పాదాల కింద నలిపివేయడమే అని చెప్పాలి.సామాజిక కార్యకర్తలు, ప్రజా సంఘాలు ఈ ఘటనపై తీవ్రంగా స్పందిస్తున్నాయి. "చట్టాన్ని అమలు చేయాల్సినవారే దాన్ని ఉల్లంఘిస్తే, ప్రజలు ఎవరిని నమ్మాలి?" అని ప్రశ్నిస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే, ఈ నిర్లక్ష్యం మరింత పెరిగి, ప్రజల హక్కులు పూర్తిగా నశించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.ప్రభుత్వ యంత్రాంగంలో పెరుగుతున్న బాధ్యతా రాహిత్యం ప్రజల్లో తీవ్ర అసహనాన్ని కలిగిస్తోంది. ముఖ్యంగా ఆర్టీఐ వంటి కీలక చట్టం అమలులోనే ఈ పరిస్థితి ఉంటే, సాధారణ ప్రజలు తమ హక్కులను ఎలా రక్షించుకోవాలి? అనే ప్రశ్న ఇప్పుడు గంభీరంగా వినిపిస్తోంది.ప్రస్తుతం బాధితుడు పైస్థాయి అధికారులను ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. "ఇప్పటికైనా స్పందించాలిఢ లేకపోతే చట్టపరమైన పోరాటం తప్పదు" అని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ నిర్లక్ష్యాన్ని తేలికగా తీసుకోబోమని, చివరి వరకు పోరాడతామని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీఐ కమిషన్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే, ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పూర్తిగా కూలిపోవడం ఖాయం.ఇలాంటి ఘటనలు ఒక్కటే కాదుఢ రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్నాయని సమాచారం. అనేక మంది ఆర్టీఐ దరఖాస్తుదారులు సమయానికి సమాచారం అందడం లేదని ఆరోపిస్తున్నారు. ఇది క్రమంగా ఒక పెద్ద వ్యవస్థాపక సంక్షోభంగా మారే ప్రమాదం ఉంది.ప్రజాస్వామ్యంలో సమాచారం హక్కు ఒక శక్తివంతమైన ఆయుధం. ఆ ఆయుధాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయా? అనే అనుమానాలు ఈ ఘటనతో మరింత బలపడుతున్నాయి. ప్రజల హక్కులను కాపాడాల్సిన వ్యవస్థలోనే నిర్లక్ష్యం రాజ్యమేలితే, అది ప్రజాస్వామ్యానికి ముప్పు.ఈ ఘటనను ఒక సాధారణ సమస్యగా తీసుకోవడం ప్రమాదకరం. ఇది ఒక హెచ్చరిక. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, ఆర్టీఐ వ్యవస్థను పటిష్టం చేయాలి. లేకపోతే, ప్రజల ఆగ్రహం మరింత ఉద్ధృతమై పెద్ద ఉద్యమంగా మారే అవకాశముంది.చివరగా బాధిత కార్యకర్త ఇచ్చిన గట్టి సందేశం ఇప్పుడు ప్రతి పౌరుడి గళంగా మారుతోంది:"సమాచారం మా హక్కుఢ దాన్ని అడ్డుకోవడం అధికార దుర్వినియోగం మాత్రమే కాదు ప్రజాస్వామ్యంపై దాడి!"ఈ ఘటనతో ఒక విషయం స్పష్టమైంది ప్రజలు ఇక మౌనం వహించరు. హక్కుల కోసం పోరాటం మరింత తీవ్రం కానుంది.




# దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్

జేఏసీ ప్రతినిధులు ఎమ్మార్వోకు వినతిపత్రం



మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 17 ఆర్.టి.ఐ ఎక్స్ప్రెస్ న్యూస్:ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ రోజు తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ & పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపులో భాగంగా శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఒమక్తల్..తహసీల్దార్ సతీష్ కుమార్ కు వినతిపత్రం అందించడం జరిగిందని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా టీజీఈజేఏసీ ప్రకటించిన కార్యచరణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక తహసీల్దార్ కు రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. టీజీఈ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి , సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళిన అనేక సమస్యలలో కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ ఇంకా అనేక సమస్యలు, నేటికి పెండింగ్‌లోనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలని, 2026 జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలుతో పాటు పెండింగులో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని, రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ జారీ చేసి తక్షణమే అమలు చేయాలని,. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ వేసి తర్వాత నియామకమైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ విధానమును అమలు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసుల ఉద్యోగ నియామక సమస్యను సత్వరం పరిష్కరించాలని కోరారు. అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. త్వరలో జనాభా లెక్కల కార్యక్రమం ఉన్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జేసి నాయకులు జిల్లా జెఎసి నాయకులు రవీందర్, నాగార్జున, ప్రహ్లాద్ మండలం జేఎసి నాయకులు నరసింహ రాకేష్ అనిల్ రెడ్డి,రాజ్ గోపాల్,ఆంజనేయులు, వెంకటయ్య, నరసింహులు, వెంకటేష్, నరసింహ, రాము, రాజ ఆంజనేయులు, జగదీష్, రవీందర్ రెడ్డి, రవి, కుర్మయ్య, ప్రవర్ధన్ రెడ్డి, నర్సింహా, మానస, బస్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ RTI EXPRESS
తెలుగుదిన/మాసపత్రిక
* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com



## మంథని తహసీల్దార్ కార్యాలయం ముందు ఉద్యోగుల నిరసన



మంథని 17 ఏప్రిల్ (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) : తెలంగాణ ఉద్యోగుల జెఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా మంథని తహసీల్దార్ కార్యాలయం ముందు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకపోవడం సరైంది కాదని అన్నారు. ఈ నిరసనలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## మక్తల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పోస్టల్ సేవింగ్స్ డే అవగాహన కార్యక్రమం




మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 17 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్:పోస్టల్ సేవింగ్స్ డే సందర్భంగా వాసవి క్లబ్ మక్తల్ శాఖ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ మాట్లాడుతూ... చిన్న పిల్లలకు పొదుపు ఎలా చేసుకోవాలి, ముఖ్యంగా ఆడపిల్లలకు ప్రధాన మంత్రి సుకన్య సంయోజన పథకం ద్వారా ఏ విధంగా మనం ఆడపిల్లలకు లబ్ధి పొందుతారు అనే విషయాన్ని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. పోస్టుమాస్టర్ రాజేష్ మాట్లాడుతూ.. పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేయడం వలన కలిగే ప్రయోజనాల గురించి కూడా వివరించడం జరిగింది. పోస్ట్ ఆఫీస్ లో ఆర్డీలు, ఎఫ్ డి లు,సేవింగ్స్, చాలా పథకాలు ఉన్నాయని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మక్తల్ పోస్ట్ అధికారి రాజేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ, చిన్నారులు, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం లో నూతన తహాశీల్దార్ ను నియమించిన జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర ప్రభుత్వం కు అభినందనలు.

- తాహాశీల్దర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్.



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో , ఏప్రిల్ 17 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్: పెద్దపల్లి జిల్లా రామగుండం మండలంలో నూతనంగా తహాశీల్దార్ ను ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం కు జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలుపుతున్నానని, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తాహాశీల్దర్ రవిందర్ కు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. శుక్రవారం ఆయన రామగుండం తహాశీల్దార్ ఆఫీస్ కు వెళ్లి అక్కడ తహాశీల్దార్ ను కలిసిన అనంతరం మాట్లాడుతూ రామగుండం మండలం లో గత పదిహేను రోజులుగా తహాశీల్దార్ లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఆయన పేర్కొన్నారు, స్థానిక రాజకీయ ఒత్తిళ్లు తట్టుకోలేక ఇక్కడ సిబ్బంది అంతా మూకుమ్మడిగా ఆఫీస్ కి తాళం వేసి విధులు బహిష్కరణ చేయడం జరిగిందని, దీని వల్ల స్థానిక ప్రజలు వారి పిల్లలు వివిధ రకాల సర్టిఫికేట్ లు పొందడం కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారనే నేపథ్యంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పక్షాన జిల్లా కలెక్టర్ కు ఇతర రాష్ట్ర అధికారులకు రామగుండం లో వెంటనే తహాశీల్దార్ ను ఏర్పాటు చేయాలని ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ స్పందించి నూతనంగా తహాశీల్దార్ ను నియమించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రామగుండం మండలం లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహాశీల్దార్ రాజకీయ ఒత్తిళ్ల కు లొంగ కుండా న్యాయంగా అర్హులైన వారికి వివిధ రకాల సర్టిఫికేట్ లు, రేషన్ కార్డులు, సాదా బైనామా కు చెందిన భూసమస్యలను పరిష్కరించాలని ఆయన తహాశీల్దార్ రవిందర్ ను కోరారు.

## ప్రతి ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ సూత్రాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు....

మల్టీ జోన్1 ఐజిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి....




అశ్వరావుపేట అర్సీ / ఏప్రిల్17( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా అరైవ్ -అలైవ్ కార్యక్రమంలో రోడ్డు భద్రత గురించి దమ్మపేట మండల పరిధిలో వినాయక ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్టీ జోన్-1 ఐజిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్,జిల్లా కలెక్టర్ అంకిత్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించి ఆటో డ్రైవర్లకు,లారీ డ్రైవర్లకు,ఇతర వాహనదారులకు కంటి పరీక్షలు చేయించి వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత,హెల్మెట్ పై అవగాహన గురించి పోటీ పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది.అదే విధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి దమ్మపేట పోలీసులు,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వారి సహకారంతో 10 మందికి డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించడం జరిగింది.గిరిజన గ్రామమైన కొండరెడ్లు నివసించే పూసుకుంట గ్రామానికి చెందిన 20 మంది యువకులకు ఐజీపి,ఎస్పీ,కలెక్టర్ హెల్మెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాధ్యత గల పౌరులుగా మెలగాలని సూచించారు.





ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగి అక్కడ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులకు ప్రధమ చికిత్స అందేలా సహాయం చేయాలని తెలిపారు.గోల్డెన్ అవర్ లో వారికి ప్రధమ చికిత్స అందించి సహాయం చేస్తే వారి ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు.డిఫెన్సివ్ డ్రైవింగ్ సూత్రాలను పాటిస్తూ క్రమశిక్షణతో మెలిగే వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురికారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,అశ్వారావుపేట సిఐ నాగరాజు రెడ్డి,దమ్మపేట ఎస్సై కిషోర్ రెడ్డి,దమ్ము పేట పోలీస్ సిబ్బంది,దమ్మపేట మండల వివిధ గ్రామాల సర్పంచులు,పంచాయతీ సెక్రెటరీలు,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్స్ వివిధ పార్టీల రాజకీయ నాయకులు,ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నెలలు గడిచిన ఆర్టిఐ అప్పీల్ పై విచారణ జరపని పౌర సమాచార, అప్పిలేట్ అధికారి పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు

- స.హ. చట్టం పై పూర్తిగా నిర్లక్ష్యమా?

- హియరింగులు ఉండవా?







ఉమ్మడి కరీంనగర్ బ్యూరో , ఏప్రిల్ 17 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ :పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామానికి చెందిన స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ స్థానిక సంస్థలు పంచాయతీ 2025 లో జరిగిన ఎన్నికలలో పెద్దపల్లి జిల్లా పరిధిలోని 263 పంచాయితీ సర్పంచ్ , 263 ఉప సర్పంచ్ లు , 2432 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడతల్లో గెలుపొందిన అభ్యర్థుల ఎలక్షన్ అఫిడవిట్స్ , ఎన్నికల ప్రచార ఖర్చుల వివరాలు ఇప్పించగలరని తేదీ 9 డిసెంబర్ 2025 లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్టిఐ 6 (1) దరఖాస్తు చేశారు. అట్టి దరఖాస్తు పై పౌర సమాచార అధికారి లేఖ. సంఖ్య . హెచ్ 5 / 2562 / 2025. తేదీ 11/డిసెంబర్ 2025 అను లేఖను జిల్లా పంచాయతీ అధికారి పెద్దపల్లికి ఆర్టిఐ దరఖాస్తు దారుడు అయిన బొబ్బిలి సత్యనారాయణ కు పంపించారు.30 రోజులు అయినా కూడా తాను కోరిన సమాచారం రాలేదు. అంతటితో తాను మొదటి అప్పీలు అధికారి అదనపు కలెక్టర్ దాసరి వేణుకి తేదీ 12 జనవరి 2026 రోజున మొదటి అప్పీలు చేస్తూ దరఖాస్తులో 30 రోజులు గడిచిన తర్వాత ఇచ్చే సమాచారం పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని తెలుపుతూ దరఖాస్తు చేశారు.మొదటి అప్పీలు పై కూడా 30 రోజులు గడిచినా కూడా ఎలాంటి కోరిన సమాచారం రాకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది మొదటి అప్పిలేట్ అధికారి ఎలాంటి విచారణ , హియరింగ్ జరపలేదు.ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్టిఐ దరఖాస్తు పెడితే పౌర సమాచార అధికారి అప్పిలేట్ అధికారి అదనపు కలెక్టర్ దాసరి వేణు ఎలాంటి హియరింగ్ జరపడం లేదని సమాచారం ఇప్పించడంలో విఫలమవుతున్నారని ఒక సమాచార హక్కు చట్టం 2005 పై జిల్లా ఉన్నతాధికారి పారదర్శకంగా లేకపోతే ఎలా అని చట్టంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా ? కనీసం మొదటి అప్పీలు పై హియరింగ్ కూడా జరపడం లేదని అసలు సమాచార హక్కు చట్టం అంటేనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చట్టాన్ని అమలు చేయడంలో నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటున్నారని జిల్లా ఉన్నతాధికారి ఇలా చేస్తే ప్రజలకు ప్రభుత్వంపై ప్రభుత్వ అధికారులపై ప్రజాస్వామ్యం పై నమ్మకం పోతుందని ఇప్పటికైనా తాను కోరిన సమాచారాన్ని హియరింగ్ జరిపి సమాచారం ఇప్పించి జవాబుదారితనంగా వ్యవహరించాలని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# పోటు రంగారావు మీద పెట్టిన దేశద్రోహం కేసును వెంటనే ఎత్తివేయాలి...

సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ డిమాండ్....




అశ్వరావుపేట అర్సీ / ఏప్రిల్17( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):భద్రాది కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలంలోని జగ్గారం గ్రామంలో సిపిఐ (ఎం ఎల్ ) మాస్ లైన్ పాల్వంచ కమిటీ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ కార్యకర్తల తో మాట్లాడుతూ, సిపి(ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి అయిన పోటు రంగారావు మీద, కేంద్రలో అధికారంలో వున్నా బి జె పి, ఆర్ ఎస్ ఎస్ ప్రభుత్వం, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ( ఎన్ఐఏ) పెట్టిన దేశద్రోహం, ఉపా,తదితర కుట్ర కేసుల నోటిస్ లు ఇవ్వటాన్ని వెంటనే ఉపసంహారించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్ లు పాల్గొని మాట్లాడుతూ , బి జె పి, ఆర్ ఎస్ ఎస్ కేంద్ర ప్రభుత్వం అధినేతలైన అమిత్ షా, మోడీ లు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద, దేశ సంపదను అదాని, అంబానీ లకు దోచిపెడుతూ, ప్రజల మీద మోపుతున్న దేశద్రోహం, ఉపా, అక్రమ ఆయుధాలు కలిగివున్నారని, ఎటువంటి ఆధారాలు లేకుండా కుట్ర కేసులను పెడుతున్నారని, నోటీసులు ఇస్తున్నారని వారు విమర్శించారు. బి జె పి, ఆర్ ఎస్ ఎస్ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, మతోన్మాద చర్యలు, మారనకాండలను ప్రశ్నించి, వామపక్ష ప్రజాస్వామ్య ఉద్యమాలను అణిచివేస్తున్నందుకు, తుడిచిపెడుతున్నందుకు, వ్యతిరేకిస్తున్నందుకు, నిరసన తెలియపరస్తునందుకు సహించలేక, బంధించుటకు ప్రభుత్వం అనేక రకాలుగా వేధింపులకు గురి చేస్తుందని అని విమర్శించారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ చట్టబద్ధంగా బహిరంగ కార్యకలాపాలను నిర్వహిస్తూ, ప్రజా సమస్యల మీద పోరాడుతున్నదని, పాలకవర్గాలు పెట్టుబడిదారీ వర్గాలు ప్రజలను దోపిడీ చేస్తున్న తీరును ప్రజలకు వివరించి,చైతన్య పరుస్తున్నందుకు తప్పుడు కేసులను బనాయించి జైల్ లో బంధించటానికి పూనుకున్న దని వారు విమర్శించారు. ప్రొఫెసర్ సాయిబాబా,వరవర రావు, జేఎన్యు యూనివర్సిటీ నాయకుడు ఉమర్ ఖలీదు, హర గోపాల్, విమలక్క, గాదె ఇన్నయ్య తదితరుల మీద కూడా తీవ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం,దేశద్రోహం కేసులను మోపిందనీ బెదిరి పాలకవర్గాలు వాటినే ఎత్తివేసిందని వారు తెలిపారు. అత్రాస్లో ఒక బాలిక మీద అత్యాచారం జరిపితే,న్యూస్ ని కవర్ చేయడానికి వెళ్లిన కప్పన్ మీద కూడా ఉప కేసు మోపి జైల్లో బంధించిందని ఈ చర్యఅప్రజాస్వామికమైనదని వారు విమర్శించారు. పోటు రంగారావు గారు 50 సంవత్సరాల నుండి విప్లవోద్యమంలో, పి డి ఎస్ యు, పి వై ఎల్ వంటి విద్యార్థి యువజన సంఘాలలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ విప్లవ పార్టీఆధ్వర్యలో సుదీర్ఘకాలం పోరాటాలలో పాల్గొన్నారని తెలియపరిచారు. అందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యల మీద పోరాడుతున్నందుకు కట్టడి చేయటానికి తప్పుడు ఆరోపణలు చేసి కుట్ర పద్ధతులలో నోటీసులను బనాయిస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ఉద్యమకారులను, ఉద్యమాలను చూసి, దోపిడీ పాలకవర్గాలకు నచ్చటం లేదని వారు విమర్శించారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకత్వం గానీ, పోటు రంగారావు కానీ హింసకు వ్యతిరేకమని, చట్టబద్ధ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారనీ, ఇటువంటి ఉద్యమాలను కూడా కేంద్ర ప్రభుత్వం తప్పుడు పద్ధతులలో, దేశద్రోహం, ఉపా, అక్రమ ఆయుధాలు కల్గి ఉన్నాడని లాంటి కుట్రపూరితమైన, అక్రమంగా నోటి సులను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని చేపడతామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ డివిజన్ నాయకులు కల్లూరి కిషోర్, కంగాల కల్లయ్య, తొడం దుర్గమ్మ, పోతుగంటి లక్ష్మణ్, కురసం ముత్యాలరావు, వాసం బుచ్చిరాజు, కొరస రామకృష్ణ, కల్లూరి పద్మ కొండ్రు లక్ష్మి, సున్నం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు, గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్ -- 2026 కార్యక్రమం...



ఎర్రుపాలెం ఏప్రిల్ 17 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ ప్రతినిధి:ఎర్రుపాలెం మండలం వెంకటాపురం ప్రభుత్వ ఎంపీపీఎస్ పాఠశాలలో నందు, శుక్రవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బొగ్గులు గోవర్ధన్ రెడ్డి విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మా ప్రభుత్వం అన్ని వసతులు ఏర్పాటు చేస్తుందని ,కాబట్టి ప్రజలందరూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన అన్నారు. అనంతరం పిల్లలకు వివిధ విభాగాలలో గెలుచుకున్న బహుమతులు, ను అందించి, ఐదవ తరగతిలో స్కూలు మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి 1516లు అందించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు ,రామారావు, వెంకటాపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి ఎర్రుపాలెం, మండలం క్రిమినస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి , రాజుపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి ఎర్రుపాలెం మండలం ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు యరమల శ్రీనివాస రెడ్డి బూస్పల్లి కృష్ణారెడ్డి,, వేముల వెంకటేశ్వరరావు మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్ , బొబ్బిళ్ళ పాటి క్రిస్టోఫర్, బొగ్గుల సత్యనారాయణ రెడ్డి హా బ్రహ్మానంద రెడ్డి, కూడెల్లి నాగేశ్వరరావు స్వర్ణ నాగేశ్వరావు, గ్రామ పాలకవర్గ సభ్యులు, మరియు హై స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తిర్లాపురం గ్రామంలో ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి....



చింతకాని ఏప్రిల్ 17 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ ప్రతినిధి: చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్‌వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా చింతకాని మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు మరియు తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు హాజరయ్యారు.ఆయన చిత్రపటానికి కొబ్బరికాయ కొట్టి,పూలమా లలు వేసి నివాళ్లు అర్పించారు.ఎంఈఓ మాట్లాడుతూ,జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 5, 1888 ఈ రోజును 'ఉపాధ్యాయ దినోత్సవం'గా జరుపుకుంటారు.భారతదేశపు రెండవ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త మరియు విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 17న నిర్వహించబడుతుంది. ఆయన 1975 ఏప్రిల్ 17న కన్నుమూశారు. విద్య, నైతిక విలువలకు ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన సేవలను గుర్తు చేసుకోవాలని తెలియపరిచారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.....సర్వేపల్లి రాధాకృష్ణన్ భారతదేశపు ప్రముఖ తత్వవేత్త, ఉపాధ్యాయుడు మరియు రాజకీయ నాయకుడు. ఆయన భారతదేశపు రెండవ రాష్ట్రపతిగా సేవలందించారు. ఆయన జీవితం పూర్తిగా విద్య మరియు తత్వశాస్త్రానికి అంకితం చేయబడింది.ఆయన విద్యార్థులకు ఒక ఆదర్శం, ఉపాధ్యాయులకు ఒక మార్గదర్శకుడు. ఆయన అభిప్రాయం ప్రకారం, విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం కాకుండా, మనిషి వ్యక్తిత్వాన్ని నిర్మించే ఒక శక్తి. రాధాకృష్ణన్ గారి జీవితం సమాజంపై గొప్ప ప్రభావాన్ని చూపింది. ఆయన వల్ల విద్యకు మరింత గౌరవం పెరిగింది.ఆయన ఆలోచనలు యువతలో మంచి విలువలను పెంపొందించాయి. ఆయన ఒక రోల్ మోడల్ గా నిలిచారు అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాసరావు, తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం స్వాతి మేడం, ఉపాధ్యాయుడు పీతం, నాలుగో వార్డ్ సభ్యుడు చాపలమడుగు మధు, అంగన్వాడీ టీచర్ సీతా నాగరత్నం, ఆశ వర్కర్ చాపలమడుగు రాణి, చాపలమడుగు సుస్మిత,అంగన్వాడి ఆయా అంజమ్మ, బండి వెంకమ్మ,గోగుల నాగేశ్వరరావు, ఐతం సీతారాములు,యువతి యువకులు, పాఠశాల పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షకొండ లో ప్రాథమిక పాఠశాల కరపత్రం ఆవిష్కరణ.లిసర్పంచ్ ఫోనుకంటి వెంకటి ఆధ్వర్యంలో



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం. ఏప్రిల్ 17(అర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ) ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామం లో ప్రాథమిక పాఠశాల లో కరప్రత్రం న్ని సర్పంచ్ ఫోనుకంటి వెంకటి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ గ్రామం లోని పిల్లలందరూ మన ప్రభుత్వ బడి లోనే చేర్పించండి ఆయన తల్లీ ద్రందులకు పిలుపునిచ్చారు. అతిది కాంప్లెక్స్ ప్రాదోనౌపాధ్యాయాలు రాజన్న మాట్లాడుతూ ఒత్తిడి లేని నాణ్యమైనా విద్యా. ఉచిత పుస్తకలు మధ్యాహ్నం భోజనం.డిజిటల్ విద్యా విధానం పిల్లలు లకు అందుస్తున్నన్ని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లల తల్లీతండ్రులు పాల్గొన్నారు..

## పదో వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ వేసవి కాలంలో త్రాగునీటి సమస్య లేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టారు



కొల్లాపూర్ ఏప్రిల్ 17(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్) ప్రతినిధి-:శుక్రవారం కొల్లాపూర్ మున్సిపల్ 10వ. వార్డులో కౌన్సిలర్ బోరెల్లి మహేష్ వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది కలగకుండా ముందు జాగ్రత్త చర్యగా వార్డులోని జయశంకర్ కాలనీ, ఇంద్ర కాలనీ లో అధికారులతో కలిసి పర్యటించారు. బండయ్య గుట్ట నిరంజన్ ఇంటిదగ్గర మరియు ఉదుర్ సాబ్ దర్గా దగ్గర మరియు గౌతం గౌడ్ గెట్ దగ్గర త్రాగునీటి ట్యాంక్ ల నిర్మాణం చేసేందుకు పరిశీలించారు. దీనితో పాటుగా యుపిఎస్ స్కూల్ దగ్గర ఎస్సీ హాస్టల్ లో ఉన్నటువంటి చేతి పంపులను పరిశీలించారు. జయశంకర్ కాలనీ మన్సూర్ ఇంటి నుండి బోయ వెంకటయ్య ఇంటి వరకు మిషన్ భగీరథ పైపు లైన్ వేసేందుకు చర్చించారు. జయశంకర్ కాలనీ ఎస్సీ కమిటీ హాల్ సమీపంలోని నీటి చేతిపంపుని మరమ్మతులు చేయించడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ బోరెల్లి మహేష్ మాట్లాడుతూ వార్డులో వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు ఏ ఈ విజయ్ తో మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ మన్యం గారితో ప్రతిపాదన చేయాడం జరిగింది అని వార్డులో అన్ని చోట్ల త్రాగునీటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకుంటామని, ఈ విషయం గురించి ఇటీవల మన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మంత్రి జూపల్లి కూడా మన వార్డుపై ప్రత్యక దృష్టి పెట్టి త్వరలోనే మన 10వ. వార్డులో ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది ఎదురవకుండా కృషి చేస్తామని అన్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ విజయ్ మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ మన్యం,వార్డు నాయకులు మొజార్ల గోపాల్ . వెంకటస్వామి, షఫీ , చోటే బషీర్, జహీద్ , మున్సిపల్ కార్మికులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలు- సురక్షిత ప్రయాణం కార్యక్రమంలో పాల్గొన్న 108 సిబ్బంది



మంథని, ఏప్రిల్ 17(ఆర్టీఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంథనిలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో రోడ్డు భద్రత ప్రచారం సురక్షిత ప్రయాణం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో 108 అంబులెన్స్ సిబ్బంది పాల్గొని రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత గురించి 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్ క్లుప్తంగా వివరించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు తలకు గాయాలు వెన్నెముక గాయాలు వివిధ రకాల ఫ్రాక్చర్లు సంభవించినప్పుడు అవలంబించాల్సిన మేనేజ్మెంట్ పద్ధతుల గురించి అంబులెన్స్ లో వినియోగిస్తున్న వివిధ రకాల వైద్య పరికరాల గురించి పోలీస్ శాఖకు, ఆస్పత్రి వైద్య సిబ్బందికి, ఎన్జీవోస్ వాలంటీర్లకి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్,పైలట్ హబీబ్ లు, మంథని పోలీస్ సిబ్బంది, డయల్ 100 బ్లూ కోర్ట్ టీం , సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రావ్య , పారామెడికల్, నర్సింగ్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు వేసవివడదెబ్బ బారిన పడకుండా అవగాహన సదస్సు...



సత్తుపల్లి అర్సీ / ఏప్రిల్17( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):సత్తుపల్లి జె.వి.ఆర్.ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్ ఆధ్వర్యంలో గని కార్మికులకు వేసవి జాగ్రత్తలపై నిర్వహించిన అవగాహన సదస్సులో కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ లలిత పాల్గొని, ఎండల తీవ్రత దృష్ట్యా వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కీలక సూచనలు చేశారు. జె.వి.ఆర్.ఓ.సి గనితో పాటు ఓబీ క్యాంప్లైన సుషీ హైటెక్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు పి.సి. పటేల్ సంస్థల వద్ద కూడా ఈ అవగాహనసదస్సులునిర్వహించారు. ఈ



కార్యక్రమంలో గని మేనేజర్ బి. రాజేశ్వరరావు, ఆపరేషన్స్ మేనేజర్ జి. కళ్యాణ్ రామ్, సేఫ్టీ ఆఫీసర్ ఎస్. గోవిందు, వెల్ఫేర్ ఆఫీసర్ డి. కావ్య, ఐఎన్టీయూసీ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శ్రీధర్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ జి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లలిత గారు మాట్లాడుతూ, కార్మికులు డీహైడ్రేషన్కు గురికాకుండా ఉండటం కోసం కంపెనీ సరఫరా చేస్తున్న ఓఆర్ఎస్ మరియు మజ్జిగను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, నిరంతరం నీరు తాగుతూఆరోగ్యం పట్లఅప్రమత్తంగాఉండాలనిసూచించారు.


## విశ్వశాంతిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు..



సత్తుపల్లి ఆర్సి / ఏప్రిల్17( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో గురువారం ప్రాథమిక విద్య (1వ తరగతి నుండి 5వ తరగతి వరకు) పూర్తి చేసిన విద్యార్థులకు "గ్రాడ్యుయేషన్ డే" వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్, ప్రశంస పత్రాలు అందజేసి వారిని సన్మానించారు. పాఠశాల ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ప్రాథమిక విద్యను విజయవంతంగా పూర్తి చేసి హైస్కూల్ విద్యలోకి అడుగుపెడుతున్న ఈ సందర్భంలో విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం నరుకుళ్ల సత్యనారాయణ, అవినాష్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన మల్టీ జోన్-1 ఐజిపి...





అశ్వారావుపేట ఆర్సి / ఏప్రిల్ 17( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): మల్టీ జోన్-1 ఐజిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ శుక్రవారం అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఐజిపి పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. కోడిపందాలు,పేకాట,బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,అశ్వారావుపేట సిఐ నాగరాజు రెడ్డి,అశ్వారావుపేట ఎస్సైలు యాయతి రాజు,అఖిల,సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



మంథని, ఏప్రిల్ 17 (ఆర్టీఐ ఎక్స్ప్రెస్ న్యూస్ ):మంథని మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు అంబేద్కర్ నగర్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ వారు మాట్లాడుతూ కాలనీ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , స్థానిక కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్ , పాలక వర్గ సభ్యులు, వార్డు ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు ఏమాత్రం సరికాదు..!



చిన్నంబావి ఏప్రిల్ 17(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్) ప్రతినిధి-:ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి..ఉన్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్..ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది.తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.. ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను అందరూ గౌరవించాలి..రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది..

## ఆత్మకూరులో చిరు వ్యాపారస్తులపై కొరడా జులిపిస్తున్న కాంగ్రెస్ మున్సిపాలిటీ పాలకవర్గం



ఆత్మకూరు మండల ప్రతినిధి/ఏప్రిల్ 17(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)వనపర్తి జిల్లా ఆత్మకూర్ ఎంపీడీవో ఆఫీస్ నుండి మార్కెట్ యార్డ్ చివరిదాకా బతుకుదెరువు కోసం చిన్న చిన్న డబ్బాలను ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్న వారిపై ఇక్కడ నుండి డబ్బాలను తీసివేయాలన్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్. రోడ్డును వెడల్పు చేయుట కొరకు ఈ డబ్బాలను తొలగించేందుకు వచ్చామని మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్పర్సన్, మున్సిపల్ వైస్ చైర్మన్, డబ్బా ఓనర్లకు తెలిపారు. అందుకు ఇక్కడ రోడ్డు నిజంగానే శాంక్షన్ అయి ఉంటే అట్టి జీవో కాపీ మరియు ఎన్ని ఫీట్ల రోడ్డు వెడల్పు వస్తుందో తెలుపకుండానే వారి ఇష్టారాజ్యంగా మున్సిపాలిటీ పాలకవర్గం,



మున్సిపల్ కమిషనర్ వ్యవహారం. ప్రతిరోజు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ నాయకుల ఒత్తిళ్లతో కమిషనర్ డబ్బాలను తొలగించాలని చిరు వ్యాపారస్తులకు హుకుం జారీ. మీరు డబ్బలు తీయకపోతే మీ షాపులకు కరెంటుని కట్ చేసి మీ అంతట మీరే డబ్బాలు తీసే విధంగా చేస్తామని ప్రతిరోజు డబ్బ షాప్ ఉన్నోళ్లకు ఇబ్బందులకు గురిచేస్తూ డబ్బల ముందు ఉన్న మట్టిదిబ్బలను తొలగించడం జరుగుతున్నది. అందుకు ఆత్మకూరు ఎమ్మార్వో ఆఫీస్ నుండి మార్కెట్ యార్డ్ దాకా చిన్న చిన్న డబ్బాలను వేసుకొని జీవనం కొనసాగిస్తున్న చిరు వ్యాపారస్తులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఈ విషయాన్ని గౌరవ మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మంత్రి వాకిటి శ్రీహరి చొరవ తీసుకొని చిరు వ్యాపారస్తులకు అండగా నిలిచి ప్రత్యామ్నాయం చూపే దాకా జీవనం కొనసాగించేలా చూడాలని కోరుతున్నారు.

## కాప్రా చెరువు అభివృద్ధికి రూ.35 కోట్లు మంజూరు

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా /ఏప్రిల్, 17(ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )కాప్రా మండల్ : కాప్రా చెరువులో రూ.35 కోట్ల లతో అభివృద్ధి, సుందరీకరణ పనులను చేపట్టనున్నట్లుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఉప్పల్ నియోజకవర్గంలోని చెరువులను సుమారు రూ.100 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి, సుందరీకరణ పనులను చేపట్టనున్నట్లుగా చెప్పారు శుక్రవారం 17న కాప్రా చెరువును పరమేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సందర్శించారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ నల్ల చెరువు రూ.20 కోట్లతో చేపట్టిన పనులు తుది దశలో ఉన్నాయన్నారు. ఇదే కాకుండా నాచారం హెచ్ఎంటీ నగర్ చెరువు రూ.30 కోట్లు, రామంతాపూర్ పెద్ద చెరువు రూ.17 కోట్లతో అభివృద్ధి, సుందరీకరణ పనులను చేపట్టనున్నట్లుగా చెప్పారు కార్యక్రమంలో హైడ్రా అధికారులు,ఇరిగేషన్ అధికారులు,మాజీ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి ,స్వర్ణరాజ్ శివమణి,సింగిరెడ్డి ధన్పల్ రెడ్డి ,మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్,పావని రెడ్డి గారు,మాజీ



కౌన్సిలర్ రాజేందర్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతా రామ్ రెడ్డి , పోచయ్య గౌడ్,డివిజన్ అధ్యక్షులు నాగశశు, కాశట్టి ప్రసాద్ అంజయ్య,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,కాప్రా సాయి, డీసీసీ కార్యదర్శి మారుతి, సురేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ అజీజ్, బాబు రావు, శ్రీహరి, సత్యనారాయణ, టిల్లు యాదవ్,రాకేష్ యాదవ్, కొబరినోరి నాగరాజు, శ్రీధర్ రెడ్డి, వినోద్,మల్లా రెడ్డి, ముర్తజా,బుట్టల శ్రీను, సతీష్ యాదవ్, ప్రదీప్, సిద్ధిఖీ,చోటు భాయ్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మంథని కాకతీయ హై స్కూల్కు శిక్ష అవార్డ్స్ 2025-26లో సౌత్ జోనల్ అవార్డు




మంథని 18 ఏప్రిల్ (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) : కాకతీయ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను శిక్ష అవార్డ్సలో సౌత్ జోనల్ విన్నర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు లభించింది. ఎల్ కె జి నుండి ఐదవ తరగతి వరకు లీడ్ గ్రూప్ నిర్వహిస్తున్న కరికులం ప్రోగ్రాం భాగంగా ఈ అవార్డు ఇవ్వబడింది. హైదరాబాద్ హైటెక్ సిటీలోని నోవోటేల్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన శిక్ష అవార్డ్స్ కార్యక్రమంలో లీడ్ కోఆర్డినేటర్ పావని రెడ్డి, ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డికి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా లీడ్ గ్రూప్ సిఈఓ సుమిత్ మాట్లాడుతూ ప్రతి మంచి పాఠశాల వెనుక మంచి విద్యావేత్త ఉంటాడని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ మంథని వంటి ప్రాంతంలో కూడా విద్యార్థులను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామని, తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, డైరెక్టర్లు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే పావని రెడ్డి, ప్రదీప్ రెడ్డిని అభినందించారు.

## కేసీర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బెహ్రాయిన్ బి ఆర్ ఎస్ పార్టీ ఎన్నారైల పిలుపు




జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం ఏప్రిల్ 17 ఆర్టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్.:జగిత్యాలలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న కేసీఆర్ భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి.. ఎన్నారై బీఆర్ఎస్ బహ్రెయిన్ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్ పిలుపు .జగిత్యాలలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న కేసీఆర్ భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి ఎన్నారై బీఆర్ఎస్ బహ్రెయిన్ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ 26 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రతిఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు . గౌరవ కేసీఆర్ పదేండ్లలో ఆదర్శవంతమైన పాలన అందించారు . తెలంగాణ ప్రజల ఆకాంక్ష ను నెరవేర్చడానికి బీఆర్ఎస్ పార్టీని స్థాపించి అనేక పోరాటాలు చేసి తన ప్రాణాలను పణంగా పెట్టి ,ఆమరవీరుల త్యాగాలతో రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ గొప్ప పరిపాలనాదక్షకుడని పేర్కొన్నారు . ఉద్యమ సారథే తొలి ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టడంతో తెలంగాణ వేగంగా అభివృద్ధి జరిగిందని తెలిపారు . పదేండ్లలో జరిగిన అభివృద్ధి కెసిఆర్ గారి దూరదృష్టికి నిదర్శనమని స్పష్టం చేసారు కేసీఆర్ గారి విజన్ దేశానికే ఆదర్శం మన్నారు .బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభ అంటేనే వణికిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం .ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసింది . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 30 నెలలు అవుతున్న ఇచ్చిన హామీలను అమలుచేయమని ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తే బిఆర్ఎస్ నాయకులను వేదింపులకు గురిచేస్తూ వారి పైన కేసులు పెడుతున్నారు . తెలంగాణ రాష్ట్రం సాదించిన మహానాయకున్నే గౌరవం లేకుండా మాట్లాడతావున్నారు 30 నెలల ప్రజాపాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . రాష్ట్రంలో ప్రజలు మళ్ళి సంతోషంగా ఉండాలంటే తెలంగాణ సమాజంలో ఇవాల నాలుగుకోట్ల ప్రజలందరూ రేవంత్ పోవాలి.. కేసీఆర్ రావాలి' అని కోరుకుంటున్నరు. కేసీఆర్ గారి ప్రసంగం కోసం ప్రజలందరూ వేచిచూస్తున్నారు .ఈ సభలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి మరియు వారి అనుచరులు వేలాది మంది కార్యకర్తలతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నందుకు వారికి ముందస్తు మా ఎన్నారై బీఆర్ఎస్ బహ్రెయిన్ పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము . కేసీఆర్ గారి భారీ బహిరంగ సభతో రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పబోతున్నదని అన్నారు .ఈకార్యక్రమములో ఎన్నారై బీఆర్ఎస్ సెల్ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు బొలిశెట్టి వెంకటేష్ , ప్రధాన కార్యదర్శులు , మగ్గిడి రాజేందర్,అన్నారం సుమన్ ,కార్యదర్శులు , చెన్నమనేని రాజేందర్ , సంగేపు దేవన్న ,ఉత్కం కిరణ్ గౌడ్ హాజరైన వారిలో వున్నారు.కార్యదర్శులు .

## అమరచింత ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన టీజీఈజేఏసీ...



ఆత్మకూరు మండల ప్రతినిధి/ఏప్రిల్ 17(ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్) వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన 206 సంఘాల చేత ఏర్పడిన ఈజీఈ జె ఎ సి కార్యవర్గం చేసిన తీర్మానం ప్రకారం శుక్రవారం ఎమ్మార్వో రవికుమార్ కి అమరచింత టీజీఈజెఏసి తరుపున వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు పి ఆర్ టి యు-టీఎస్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.రాజు, వెంకటన్న యు టి ఎఫ్ అధ్యక్షులు న్.రాములు టీఎన్జీవో అధ్యక్షులు వెంకటయ్య, నాల్గవ తరగతి సంఘం అధ్యక్షులు ఎండి గౌస్ ఇంకా వివిధ సంఘాల రాష్ట్ర నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు, వివిధ ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.


## ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్ డి ఓ గారికి వినతి పత్రం.

కోరుట్ల జేఏసీ ఆధ్వర్యంలో




జగిత్యాల జిల్లా కోరుట్ల టౌన్ ఏప్రిల్ 17 (అర్ టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ కోరుట్ల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి తరపున, ఉద్యోగుల వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్.డి.ఓ) కు వినతి పత్రం సమర్పించరు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రెండవ పీఆర్సీని 51 శాతం ఫిట్మెంట్తో తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు మరియు ఉపాధ్యాయుల కోసం హెల్త్ స్కీమ్ను వెంటనే అమలు చేయాలని కోరారు. అదేవిధంగా, పదమూడు వేల పైచిలుకు ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బిల్లులను ఒకేసారి విడుదల చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీస్ )ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ (ఓ పి స్ )ను అమలు చేయాలని, అలాగే ప్రభుత్వం ముందుంచిన 63 డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు కుమారస్వామి (టీఎన్జీవో కోరుట్ల అధ్యక్షులు), సంపత్ (ప్రధాన కార్యదర్శి), నునావత్ రాజు (టి.జి.యు.యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు), జి.పి.ఓ జిల్లా అధ్యక్షులు రాకేష్, రుద్రమాణిక్యం,ట్రెజరీ అధికారినీ లావణ్య, ఏఈ షిరాజ్,ప్రభు, అబ్దుల్ వాజిద్, నవీన్, పూర్ణచందర్, సర్తాజ్, దామోదర్, రాజేష్,వినోద్,నారాయణ,రత్నాకర్,సృజన్, నగేష్ , శ్యామ్,గోపి,వైశాలి, అనూష ,గంగాధర్,మహేష్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర హెచ్చరిక జారీ చేయబడిందిడ



ఏప్రిల్ 19 నుండి మే 31 వరకు,చిన్నంబావి ఏప్రిల్ 17( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్) ప్రతినిధి-:ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరూ బయటకు (ప్రత్యేకంగా బహిరంగ ప్రదేశాలకు) వెళ్లకూడదు. ఎందుకంటే ఉష్ణోగ్రత 45ళీ నుండి 55ళీ వరకు పెరగవచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఈ సమయంలో భూమి మీద నేరుగా 70% అతినీలలోహిత సూర్య కిరణాలు ప్రసరిస్తాయి. ఎవరికైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అకస్మాత్తుగా అస్వస్థత కలిగితే వెంటనే డాక్టర్ను సంప్రదించండి. గాలి సరిగా వచ్చేలా గదుల తలుపులు తెరిచి ఉంచండి. మొబైల్ వినియోగాన్ని తగ్గించండి, అధిక వేడి కారణంగా మొబైల్ పేలే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా ఉండండి మరియు ఈ సమాచారాన్ని ఇతరులకు తెలియజేయండి. పెరుగు, మజ్జిగ, నిమ్మ పండు రసం వంటి చల్లని పానీయాలను ఎక్కువగా తీసుకోండి. చాలా ముఖ్యమైన సమాచారం:పౌర రక్షణ విభాగం ప్రజలు మరియు నివాసితులకు క్రింది సూచనలు చేస్తోంది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు 47ళీ నుండి 55ళీ వరకు పెరుగుతాయి. కొన్ని ప్రాంతాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగించే వేడి గాలులు ఉండే అవకాశం ఉంది. కాబట్టి ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించండి:కార్లలో ఉంచకూడని వస్తువులు:గ్యాస్ పదార్థాలు లైటర్లు కార్బోనేటెడ్ పానీయాలు సుగంధ ద్రవ్యాలు మరియు బ్యాటరీలు గాలి ప్రసరణ కోసం కారు కిటికీలు కొద్దిగా తెరిచి ఉంచండి. కారు ఇంధన ట్యాంక్ను పూర్తిగా నింపకండి. సాయంత్రం సమయంలో మాత్రమే కారులో ఇంధనం నింపండి. ఉదయం ఈ సమయంలో కారులో ప్రయాణం చేయడం నివారించండి. ప్రయాణ సమయంలో టైర్లలో అధిక గాలి నింపకండి. ఇతర జాగ్రత్తలు:తేళ్లు మరియు పాములు చల్లని ప్రదేశాల కోసం ఇళ్లలోకి రావచ్చు, కాబట్టి జాగ్రత్తగ ఉండండి. ఎక్కువగా నీరు మరియు ద్రవాలు తాగండి. గ్యాస్ సిలిండర్ను ఎండలో ఉంచవద్దు. విద్యుత్ మీటర్లపై అధిక లోడ్ వేయవద్దు. అవసరమైన గదుల్లో మాత్రమే ఎయిర్ కండిషనర్ ఉపయోగించండి. ప్రతి 23 గంటలకు కనీసం 30 నిమిషాలు విశ్రాంతి తీసుకోండి. బయట ఉష్ణోగ్రత 4547ళీ ఉన్నప్పుడు, ఇంట్లో ూజని 2425ళీ వద్ద ఉంచండి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నేరుగా సూర్యకాంతిని తప్పించండి. చివరిగా:ఈ సమాచారాన్ని తప్పనిసరిగా ఇతరులతో పంచుకోండి. చాలా మందికి ఇది తెలియకపోవచ్చు. మీరు మొదటిసారి చదువుతున్నవారిలో ఒకరై ఉండవచ్చు. ఇట్లుసివిల్ రక్షణ విభాగం

ఆర్టిఐ
* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
తెలుగుదిన/మాసపత్రిక
RTI EXPRESS ఎక్స్ ప్రెస్


## టీజీ ఈ జె ఏ సి పిలుపు మేరకు ఉపాధ్యాయుల పిలుపుమేరకు నిరాశన కార్యక్రమం



చిన్నంబావి ఏప్రిల్ 17(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ )ప్రతినిధి–:శుక్రవారం చిన్నంబావి మండలంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు కలిసి తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, పీఆర్సీ అమలు చేయాలని, సీపీసీ రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని, హెల్త్ స్కీమ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నంబావి మండల తహశీల్దార్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని టీజీ ఈ జెఏసి నాయకులు కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఐక్యతను చాటారు.ఇట్లు, టీజీ ఈ జె ఏసీచిన్నంబావి మండలం

## ఇబ్రహీంపట్నం :నల్ల బ్యాడ్జిలతో ఉద్యోగులు నిరసన



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం.. ఏప్రిల్ 17(అర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ )ఇబ్రహీంపట్నం మండల కేంద్రం టీ జి ఈ జేఏసీ. రాష్ట్ర కమిటీ పిలుపు ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వర ప్రసాద్ కు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వినతి ప్రత్రం సమర్పించారు. జూన్ 2లోగ పి అర్ సి. మే 1నుంచి హెల్త్ కార్డ్స్. సి పీ ఎస్. రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలనీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలనీ నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమం లో జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## సూరారం ఎంపిపిఎస్ స్కూల్లో హెచ్‌డీ టీవీలు, తాగునీటి సదుపాయం ప్రారంభం



మహదేవ్‌పూర్, ఏప్రిల్ 17 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలంలోని సూరారం గ్రామంలోని ఎంపిపిఎస్ ఎస్సీ పాఠశాలలో శుక్రవారం ఫేర్వెల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల హెచ్‌ఎం పద్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో హెచ్‌డీ టీవీలు మరియు తాగునీటి కోసం మినరల్ వాటర్ నల్లాలను ప్రారంభించారు. కార్యక్రమానికి సూరారం జెడ్పీహెచ్‌ఎస్ హై స్కూల్ హెచ్‌ఎం, మహదేవ్‌పూర్ మండల ఇన్‌చార్జ్ ఎంఈఓ పురుషోత్తం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు భవిష్యత్‌పై సూచనలు అందించారు. విద్యార్థుల అభ్యాసం, భవిష్యత్ ప్రణాళికలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్రయ్య, సారంగా పని, రాజయ్య, లక్ష్మణ్, శ్యాం, ప్రసన్న, జిల్లెల్ల నాగరాజు, ఎంఆర్‌పీఎస్, ఎంఎస్పీ మండల నాయకులు తుటీచర్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే మన తెలంగాణ రిపోర్టర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జంక్ ఫుడ్‌తో అనారోగ్యం.. సెల్‌ఫోన్‌తో పిల్లల మానసిక వికాసానికి అవరోధం

**కూరగానిపల్లిలో ఘనంగా 'పోషణ్ పక్వాడ' కార్యక్రమం**



నార్పల ఏప్రిల్ 17 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ :మండలంలోని నాయనపల్లి సెక్టర్, కూరగానిపల్లి గ్రామంలో 8వ 'పోషణ్ పక్వాడ' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు, సెక్టార్ సూపర్‌వైజర్ సునాలిని ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సునాలిని మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో విరివిగా లభిస్తున్న జంక్ ఫుడ్ మరియు ప్యాకేజ్డ్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. ముఖ్యంగా వీటిలో ఉండే అధిక సోడియం,ఉప్పు పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. ఇంట్లో తయారు చేసుకునే తాజా వంటకాల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు.నేటి కాలంలో చిన్న పిల్లల నుండి పెద్దల వరకు మొబైల్ ఫోన్లకు బానిసలవుతున్నారని,అధిక 'స్క్రీన్ టైమింగ్' వల్ల పిల్లల మానసిక స్థితి ఏ విధంగా దెబ్బతింటుందో తల్లుల చేతనే చెప్పించి అవగాహన కల్పించారు. పిల్లల ఎదుట తల్లులు మొబైల్ వాడకాన్ని తగ్గించాలని, వారి శారీరక, మానసిక వికాసంపై దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నాగేశ్వరమ్మ,రాధమ్మ,నాగలక్ష్మి, హెల్పర్ ఈశ్వరమ్మ మరియు గ్రామ తల్లులు, చిన్న పిల్లలు పాల్గొన్నారు.


## రంగాపురం అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా 'పోషణ్ పక్వాడ కార్యక్రమం



నార్పల ఏప్రిల్ 17 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ :నార్పల ప్రాజెక్టు పరిధిలోని బొందలవాడ సెక్టర్,రంగాపురం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం 'పోషణ్ పక్వాడ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రాజెక్టు సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో సెక్టార్ సూపర్‌వైజర్ మధుమాలిని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మధుమాలిని మాట్లాడుతూ.. దేశంలోని మహిళలు, పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఈ 15 రోజుల 'పోషణ్ పక్వాడ' కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.ముఖ్యంగా గర్భిణులు,బాలింతలు, 0–6 ఏళ్ల లోపు పిల్లల్లో రక్తహీనతను తగ్గించి,పౌష్టికాహారంపై అవగాహన కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశమని వివరించారు. తల్లిదండ్రులు ప్రతిరోజూ కనీసం ఒక గంట సమయాన్ని పిల్లలతో గడపాలని, ఆ సమయంలో సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. బయట దొరికే ప్యాకెట్ ఫుడ్స్ (జంక్ ఫుడ్)ను పూర్తిగా నివారించి,ఇంట్లో తయారుచేసిన తాజా వంటకాలను మాత్రమే పిల్లలకు అలవాటు చేయాలన్నారు. జీవితంలో మొదటి ఆరు సంవత్సరాలు పిల్లల మెదడు అభివృద్ధికి అత్యంత కీలకమని,ఆ సమయంలో అందించే పౌష్టికాహారం వారి భవిష్యత్తును నిర్ణయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త సుధామణి, సహాయకురాలు పార్వతి,గర్భిణులు,బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కౌటాల మండలంలో చట్టం మౌనం రాజకీయ పంజా గర్జన అధికార యంత్రాంగం బానిసైందా?

**సమాచార హక్కు దరఖాస్తులకు సమాధానాలపై సందేహాలు భూవివాదాలపై ప్రశ్నలు? రాష్ట్ర పోలీసు ప్రధాన అధికారి కార్యాలయానికి ఫిర్యాదు తుపానుడ వెలుగులోకి రానున్న వాస్తవాలు**




కౌటల ఏప్రిల్ 17 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ :కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల మండలండ ఒకప్పుడు ప్రశాంత పరిపాలనకు నిదర్శనంగా నిలిచిన ఈ ప్రాంతం ఇప్పుడు రాజకీయ ప్రభావం, అధికార వ్యవహారాలపై పలు చర్చల మధ్య నిలిచింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం పనితీరుపై ప్రజల్లో విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజాస్వామ్యంలో చట్టమే పరమాధికారం. కానీ కౌటాలలో పరిస్థితులపై ప్రజల్లో చర్చ కొనసాగుతోంది. "ఇక్కడ చట్టానికి ఉన్న ప్రాధాన్యం ఎంత? ప్రజాప్రతినిధుల పాత్ర ఎంత?" అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజల సమస్యలను పరిష్కరించే కేంద్రాలుగానే కొనసాగుతున్నాయా? లేక ఇతర ప్రభావాలు ఉన్నాయా? అన్నది ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.అధికారాలపై ఒకే వ్యక్తి నీడ?మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ శాఖల కార్యాలయాల్లో నిర్ణయాల ప్రక్రియపై ప్రజల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఫైళ్లు ముందుకు సాగే విధానం, విధివిధానాల అమలు వంటి అంశాలపై స్పష్టత అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ప్రభుత్వ ఉద్యోగులు రాజ్యాంగానికి విధేయులుగా పని చేయాల్సిన వారు. కౌటాలలో పనుల నిర్వహణపై ప్రజలు మరింత అవగాహన కోరుతున్నారు. "పనులు త్వరగా జరగడానికి అనుసరించాల్సిన విధానాలు ఏమిటి?" అన్నది ప్రజల్లో ఆసక్తి కలిగిస్తున్న ప్రశ్నగా ఉంది.సమాచార హక్కు చట్టండ పారదర్శకతకు పరీక్షా సమయం?సమాచార హక్కు చట్టం ప్రజలకు పారదర్శకతను అందించేందుకు రూపొందించబడింది. కౌటాలలో ఈ చట్టం అమలుపై ప్రజల్లో చర్చ జరుగుతోంది. మండల, జిల్లా స్థాయి కార్యాలయాలకు సమర్పించిన దరఖాస్తులకు వచ్చిన సమాధానాల స్పష్టతపై ప్రశ్నలు లేవనెత్తబడుతున్నాయి."మాకు అందిన సమాచారం పూర్తిగా ఉందా?" అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు సరైన సమాచారం అందే విధంగా వ్యవస్థ మరింత బలపడాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు.భూవివాదాలపై పెరుగుతున్న చర్చకౌటాలలో భూములకు సంబంధించిన అంశాలు కూడా చర్చకు వస్తున్నాయి. భూముల యాజమాన్యం, వినియోగం వంటి విషయాలపై స్పష్టత అవసరమని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత శాఖలు పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి."పనులు సులభంగా జరగాలంటే ఎలాంటి విధానాలు ఉన్నాయి?" అన్నది ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారు. అందరికీ సమానంగా సేవలు అందేలా చర్యలు అవసరమని భావిస్తున్నారు.దూరవాణి సమాచార నమోదులుడ వెలుగులోకి రానున్న విషయాలు?ఈ పరిణామాల నేపథ్యంలో సంబంధిత ప్రభుత్వ ఉద్యోగుల దూరవాణి సమా చార నమోదులను సేకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం. సంభాషణల విశ్లేషణ ద్వారా వ్యవహారాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.హైదరాబాద్‌లోని రాష్ట్ర పోలీసు ప్రధాన అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ప్రక్రియ ద్వారా వాస్తవ పరిస్థితులు బయటపడతాయని ఆశిస్తున్నారు.ప్రజల ప్రశ్నలుడ సమాధానాల కోసం ఎదురుచూపు"మా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు?""ప్రభుత్వ సేవలు అందరికీ సమానంగా అందుతున్నాయా?""చట్టం అమలు ఎలా జరుగుతోంది?"ఈ ప్రశ్నలు కౌటాల ప్రజల్లో వినిపిస్తున్నాయి. ప్రజలు తమ హక్కులపై అవగాహన పెంచుకుంటూ సమాధానాల కోసం ఎదురు చూస్తున్నారు.అధికార యంత్రాంగం స్పందించాలిప్రస్తుతం ఈ వ్యవహారం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పరిస్థితులపై స్పష్టత రావాల్సిన అవసరం ఉంది. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రజలకు వివరాలు అందించాలనే అభిప్రాయం వ్యక్తవవుతోంది. ప్రజాస్వామ్యంలో ప్రజల విశ్వాసమే ప్రధాన బలం. ఆ విశ్వాసం దెబ్బతింటే వ్యవస్థ మొత్తం ప్రమాదంలో పడే అవకాశం ఉంది. కౌటాల మండలంలో జరుగుతున్న పరిణామాలు ఆ దిశగా మరింత ఆలోచనకు దారి తీస్తున్నాయి.చివరి మాటకౌటాల మండలంలో జరుగుతున్న పరిణామాలు ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం కాకుండా, వ్యవస్థ పనితీరుపై ఆలోచించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయి. చట్టం బలంగా ఉండాలి, వ్యవస్థ పారదర్శకంగా ఉండాలి, ప్రజలకు న్యాయం అందాలి.ఇప్పుడు ప్రధాన ప్రశ్న కౌటాలలో చట్టం గెలుస్తుందా? లేక రాజకీయ పంజా మరింత బలపడుతుందా?

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వోకు వినతి




ఆత్మకూరు మండల ప్రతినిధి/ఏప్రిల్ 17(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల ఎం ఆర్ వో కు వినతి పత్రం అందజేసిన టీజీఈజేఏసీ నాయకులు. తెలంగాణ రాష్ట్రంలోని 15.26 లక్షల ఉద్యోగుల యొక్క 206 సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మికుల మరియు పెన్షనర్స్ (టీజీ ఈజెఏసి) యొక్క రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో తీసుకున్న తీర్మానాల మేరకు దశల వారి ఆందోళనలో భాగంగా అన్ని 33 జిల్లాల్లో హైదరాబాద్ సిటీ లో సెక్రటేరియట్లో కలిపి యావత్ తెలంగాణలో గల సమస్త మండల కార్యాలయాల్లో డివిజన్ కార్యాలయాల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో సంబంధిత అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి ఈ క్రింది తెలిపిన దీర్ఘకాలిక పెండింగ్(4)ప్రధాన సమస్యలను పరిశీలించి వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఒకటి రెండవ పిఆర్సి కమిషన్ రిపోర్ట్ తెప్పించి జూన్ రెండు లోపు అమలు చేయాలి. రెండవది పెండింగ్ బిల్లుల విడుదల చేయాలి. మూడవది ఉద్యోగుల పెన్షనర్ల ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలి. నాల్గవది ఏ రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీం (ఓ పి ఎస్) ను పునరుద్ధరణ చేయాలి. బి 1-9-2024 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ స్కీం (ఓ పి ఎస్) ను అమలు చేయాలి పై తెలిపిన నాలుగు డిమాండ్లతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన మిగిలిన దీర్ఘకాలికంగా ఉన్న (64) అంశాలలో పెండింగ్లో ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము అని తెలియజేశారు.


## గంజాయి మత్తులో మునిగిపోతున్న యువత



జగిత్యాల జిల్లా మెట్టుపల్లి మండలం ఏప్రిల్ 17 ఆర్టి ఐ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్: జగిత్యాల జిల్లాలో గంజాయి మత్తులో యువత మూడు నెలల్లోనే 27 కేసులు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గంజాయి స్మగ్లర్లు యువకులను కార్మికులను లక్ష్యంగా చేసుకొని వ్యాపారం చేసుకుంటున్నారు కేవలం మూడు నెలల్లో 27 కేసులు నమోదయ్యా అంటే గంజాయి అక్రమ రవాణా ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుంది ఎక్సైస్ శాఖ గంజాయి నియంత్రణలో నిర్లక్ష్యంగా వహిస్తుందని విమర్శలు వస్తున్నాయి జిల్లాలోని చాలామందిలో గంజాయి యువత జీవితాలను మత్తులో ముంచేస్తుంది మత్తుగా బానిసగా మార్చి యువతను టార్గెట్ చేసుకొని గంజాయి మాఫియా చివరికి వారిని ఏజెంట్లుగా మార్చి చాపకింది నీరుల తన సామ్రాజని స్తరించింది మత్తు పదార్థాలు తీసుకుంటున్నా వారిలో ఎక్కువ శాతం మంది ఊపిరితిత్తులు మూత్రపిండాలు కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారు మాదకద్రవ్యాలు డ్రగ్స్ వినియోగం నేటి యువతపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది ఇది కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి కాకుండా వారి భవిష్యత్తుకు మరియు సమాజానికి కూడా తీరని నష్టాన్ని కలిగిస్తుంది. డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసు సంస్థలు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్న యువతలో మార్పు రావడం లేదు.

# సమాచార హక్కు చట్టానికే శిరస్సు వంచించిన కాగజ్‌నగర్ ఇరిగేషన్ కార్యాలయం ప్రజల సమాచారాన్ని కట్టడి చేస్తున్న అధికార యంత్రాంగంపై తీవ్ర ఆగ్రహ జ్వాలలు

**పబ్లిక్ సమాచార అధికారి, అప్పీల్ అధికారి వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందా? రైతులు, ఆర్టీఐ దరఖాస్తుదారుల ఘాటు స్పందన "ఇది ప్రజా కార్యాలయమా లేదా రహస్య పాలనా గూడు?" అంటూ తీవ్ర మండిపాటు జిల్లా కలెక్టర్ తక్షణ జోక్యం తప్పనిసరి అని డిమాండ్**




కాగజ్‌నగర్ । ఏప్రిల్ 17 । ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్‌కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఆఫీసులో ప్రజాస్వామ్య పారదర్శకతపై ఆందోళన వ్యక్తమవుతున్న కాగజ్ నగర్ ఇరిగేషన్ శాఖ తీరుపై తీవ్ర చర్చప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకతకు మూలస్తంభంగా భావించబడే సమాచారం హక్కు చట్టం (ఆర్టీఐ చట్టం) ఈ జిల్లాలోని కాగజ్‌నగర్ ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో అమలుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజలకు సమాచారం అందించాల్సిన బాధ్యత కలిగిన పబ్లిక్ సమాచార అధికారి (పీఐఓ) నుంచి ప్రారంభమై, ఆ ఫిర్యాదులను పరిష్కరించాల్సిన అప్పీల్ అధికారి వరకు మొత్తం వ్యవస్థపై ఆర్టీఐ దరఖాస్తుదారులు, రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇది సాధారణ పరిపాలనా లోపం మాత్రమే కాదని, చట్ట అమలులో లోపాలు ప్రజల నమ్మకంపై ప్రభావం చూపుతున్నాయని వారు అభిప్రాయపడుతున్నారు. సమాచారం ఇవ్వాల్సిన చేతులే అడ్డంకులుగా మారాయి దరఖాస్తుదారుల స్పందనఆర్టీఐ చట్టం ప్రకారం ప్రజలకు సమాచారం అందించడం తప్పనిసరి అయినప్పటికీ, కాగజ్‌నగర్ ఇరిగేషన్ కార్యాలయంలో పరిస్థితి భిన్నంగా ఉందని దరఖాస్తుదారులు చెబుతున్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసినా సమాధానాల్లో ఆలస్యం, అసంపూర్ణ వివరాలు, కొన్ని సందర్భాల్లో అవసరమైన పత్రాలు పూర్తిగా అందకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని వారు పేర్కొంటున్నారు.కొన్ని సందర్భాల్లో పూర్తి సమాచారం ఇవ్వకుండా రిజిస్టర్డ్ పోస్టుల ద్వారా అసంపూర్ణ సమాధానాలు పంపుతున్నట్లు కూడా వారు చెబుతున్నారు. ఈ చర్యలు చట్టం ఉద్దేశానికి విరుద్ధమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అప్పీల్ వ్యవస్థపై ప్రశ్నలు న్యాయ ప్రక్రియలో ఆలస్యంఆర్టీఐ చట్టంలో రెండో దశగా ఉన్న అప్పీల్ అధికారి వ్యవస్థ పనితీరుపై కూడా ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. పీఐఓ ఇచ్చిన సమాధానాలపై అప్పీల్ చేసినా స్పందన ఆలస్యం కావడం, ఫైళ్లు ముందుకు కదలకపోవడం వంటి పరిస్థితులు ఉన్నాయని దరఖాస్తుదారులు పేర్కొంటున్నారు."అప్పీల్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది, ఫైళ్లు నిలిచిపోతున్నాయి" అని వారు అభిప్రాయపడుతున్నారు. ఇది వ్యవస్థలో వేగం మరియు సమర్థత అవసరాన్ని చూపుతోందని అంటున్నారు.ఇది కార్యాలయమా లేదా రహస్య పాలనా కేంద్రమా?" రైతుల స్పందనఇరిగేషన్ శాఖ రైతుల జీవనాధారానికి సంబంధించిన కీలక శాఖ. నీటి ప్రాజెక్టులు, కాలువలు, సాగునీటి పంపిణీ వంటి అంశాల్లో పారదర్శకత అవసరమని రైతులు చెబుతున్నారు."మేము అడిగిన సమాచారానికి స్పష్టమైన సమాధానాలు రావడం లేదు. కార్యాలయంలో ప్రక్రియలు స్పష్టంగా లేవు" అని రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రైతు సంఘాల ప్రతినిధులు కూడా వ్యవస్థలో సమన్వయం అవసరమని సూచిస్తున్నారు.రిజిస్టర్డ్ పోస్టుల ద్వారా పంపిన సమాధానాలపై అనుమానాలుకొన్ని దరఖాస్తుల సందర్భంలో రిజిస్టర్డ్ పోస్టుల ద్వారా పంపిన సమాధానాలు అసంపూర్ణంగా ఉన్నాయని దరఖాస్తుదారులు పేర్కొంటున్నారు. సమాచారం పూర్తిగా అందకపోవడం వల్ల చట్ట ఉద్దేశం నెరవేరడం లేదని వారు అభిప్రాయపడుతున్నారు.నిపుణుల అభిప్రాయం ప్రకారం, సమాచారం హక్కు చట్టం ప్రకారం స్పష్టమైన, పూర్తి సమాచారం అందించాల్సిన అవసరం ఉంది.పెండింగ్ అప్పీళు ప్రక్రియలో ఆలస్యంఇరిగేషన్ కార్యాలయంలో కొన్ని అప్పీల్ లేఖలు ఇంకా పరిష్కారానికి నోచుకోలేదని సమాచారం. ఫైళ్ల పురోగతి నెమ్మదిగా ఉండటం వల్ల దరఖాస్తుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు."ఫైళ్లు ముందుకు కదలడం లేదు, సమాధానాలు ఆలస్యం అవుతున్నాయి" అని వారు చెబుతున్నారు. ఇది పరిపాలనా ప్రక్రియ వేగం పెంచాల్సిన అవసరాన్ని సూచిస్తోంది."నిర్లక్ష్యమే ప్రధాన సమస్య" అధికారుల తీరుపై అభిప్రాయాలుకాగజ్‌నగర్ ఇరిగేషన్ కార్యాలయంలో వినతులు, ఫిర్యాదులు, అభ్యర్థనలు సమయానికి పరిష్కారం కాకపోవడం వల్ల వ్యవస్థపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సమన్వయం లోపం, ప్రక్రియల ఆలస్యం వంటి అంశాలు సమస్యలకు కారణమని చెబుతున్నారు."ప్రక్రియలో వేగం అవసరం ఉంది" అని రైతులు అభిప్రాయపడుతున్నారు.జిల్లా కలెక్టర్ జోక్యం అవసరమని డిమాండ్ఈ పరిస్థితుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించాలని దరఖాస్తుదారులు, రైతు సంఘాలు కోరుతున్నారు. ఇరిగేషన్ శాఖలో ఆర్టీఐ అమలు ప్రక్రియను సమీక్షించాలని వారు సూచిస్తున్నారుప్రజాస్వామ్యానికి ప్రశ్న పారదర్శకత ఎంతవరకు?ప్రజాస్వామ్యంలో సమాచారం హక్కు చట్టం పారదర్శకతకు ముఖ్యమైన సాధనం. దాని అమలులో లోపాలు ఉంటే ప్రజల విశ్వాసంపై ప్రభావం పడుతుందని భావిస్తున్నారు.కాగజ్‌నగర్ ఇరిగేషన్ శాఖలో జరుగుతున్న పరిణామాలు పరిపాలనా వ్యవస్థలో మెరుగుదల అవసరాన్ని సూచిస్తున్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఎమ్మెల్యే పాయంను కలిసిన మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 17 ఆర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని ఈరోజు ఆయన నివాసంలో మొండికుంట గ్రామపంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య. పాలకవర్గ సభ్యులు గ్రామస్తులతో వెళ్లి కలిశారు. తొలుత ఆయనకు శాలువా కప్పి మెమొంటో అందజేశారు. బి జి కొత్తూరు గ్రామంలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో జరిగిన పేలుల్లలో దెబ్బతిన్న ఇళ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రాజెక్టులో మా గ్రామానికి చెందిన రైతులు 102 ఎకరాల భూమి కోల్పోయారని వ్యవసాయం చేసుకోవడానికి భూములు లేకపోయినా ఊరు మీద మమకారంతో రైతులు పక్క గ్రామాల్లో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని కనీసం ఉండటానికి గూడు కూడా కరువైందని మొండికుంట గ్రామపంచాయతీకి అధికంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. మొండికుంట గ్రామపంచాయతీ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా అర్థాంతరంగా ఆగిపోయిన డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేయాలని...కొత్తగా సిసి రోడ్లు డ్రైనేజీలు ఎక్స్టెన్షన్ విద్యుత్ స్తంభాలు ఏపించాలని.. కోరారు.ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో అధికారులు వచ్చి ఈ సమస్యలను పరిశీలించిన తర్వాత పనులు మంజూరు చేస్తామని గ్రామపంచాయతీ అభివృద్ధికి తన తోడ్పాటు తప్పక ఉంటుందని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే ని కలిసిన వారిలో సర్పంచ్ మర్రి సంధ్య తో పాటు ఉపసర్పంచ్ చలమల్ల శివకుమార్,వార్డు సభ్యులు ఆకిటి సిద్ధార్థ రెడ్డి, గ్రామస్తులు కొల్లు ఉప్పల్ రెడ్డి, పూజల రవి, మర్రి శంభారెడ్డి, తెల్లం కాంతారావు, పూణెం మల్లయ్య, పూణెం.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## చలో సిద్దిపేట, ఉత్తర తెలంగాణ రెడ్డి సంఘాల జేఏసీ

### అధ్యక్షులు పెండ్యాల రామ్ రెడ్డి



మానకొండూర్ ఏప్రిల్ 17( ఆర్టిఐ,ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి ) రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 21న సిద్దిపేటలో నిర్వహించే, రెడ్డి గర్జనకు, తరలి రావాలని ఉత్తర తెలంగాణ రెడ్డి జేఏసీ సంఘాల అధ్యక్షులు పెండ్యాల రామ్ రెడ్డి పిలుపునిచ్చారు,, రెండున్నర ఏళ్లుగా, రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు విషయంలో, మరియు 2000 కోట్ల నిధులతో పాటు పాలకవర్గం ఏర్పాటు చేయాలని, రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో, సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా లక్షలాది మంది రెడ్లతో నిరసన దీక్షకు దిగుతున్నట్లు ఈ సందర్భంగా పెండ్యాల రామ్ రెడ్డి తెలియజేశారు కావున రెడ్డి బాంధవులు అందరూ ఈనెల 21 న నిర్వహించే, రెడ్ల నిరసన దీక్షకు, సహకరించాలని పిలుపునిచ్చారు

# ఎంపీ తేజస్వి సూర్య క్షమాపణ చెప్పాలి



మంథని, ఏప్రిల్ 17 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలపై మంథనిలో తీవ్ర ప్రతిస్పందన వ్యక్తమైంది. తెలంగాణ అమరవీరులను, తెలంగాణ ఉద్యమాన్ని కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను డిగంబర్ తీవ్రంగా ఖండించాడు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్‌తో పోల్చడం పూర్తిగా అనుచితమని, ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా పేర్కొన్నాడు. తెలంగాణ ఉద్యమం అనేది లక్షలాది మంది ప్రజల త్యాగాలతో సాధ్యమైన చారిత్రాత్మక పోరాటమని, అలాంటి పవిత్ర ఉద్యమాన్ని అవమానించేలా మాట్లాడటం అసహనానికి గురిచేస్తోందని అన్నారు. తేజస్వి సూర్య వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే, ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసే విధంగా మాట్లాడినందుకు సంబంధిత అధికారాలు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ వ్యాఖ్యలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కూడా డిమాండ్ చేశారు. తెలంగాణ బిడ్డగా, ఉద్యమకారునిగా ఈ అంశంపై తాను తీవ్రంగా స్పందిస్తున్నానని, భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని డిగంబర్ స్పష్టం చేశాడు.

## నెల్లిమర్ల కోసం నిరంతర ప్రయత్నం ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ మరియు నెల్లిమర్ల టిడిపి ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు



నెల్లిమర్ల నియోజకవర్గం ఏప్రిల్ 18 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)అమరావతి లోని ముఖ్యమంత్రి గారి కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ ఽ నెల్లిమర్ల టిడిపి ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు.ఈ సందర్భంగా నెల్లిమర్ల నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమగ్రంగా వివరించారు.ముఖ్యంగా మౌలిక వసతులు, సాగునీటి సదుపాయాలు, రహదారుల అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి సంబంధించిన విషయాలపై ప్రత్యేకంగా చర్చించారు. ముఖ్యమంత్రి సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు.నెల్లిమర్ల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజల అవసరాల తీర్చడంలో ఈ సమావేశం కీలకంగా నిలిచింది.

# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా ఎంపికైన కొండపల్లి రవిను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన సామాజిక కార్యకర్తలు



ఏలూరు జిల్లా ,టీ నర్సాపురం ,ఏప్రిల్ 17 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా నూతనంగా ఎంపికైన కొండపల్లి రవికి టీ నర్సాపురం మండలానికి చెందిన సామాజిక కార్యకర్తలు టీ నర్సాపురంలో ఆయన ఇంటి వద్ద కలిసి శాలువాతో ఆత్మీయ సత్కారం కార్యక్రమంలో నిర్వహించి కుటుంబ సభ్యులకు మిఠాయిలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు, బీసీ రజక సామాజిక వర్గానికి చెందిన కొండపల్లి రవికి తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి గా చోటు కల్పించడం అభినందనీయమని ప్రశంసించారు, ఈ సందర్భంగా సామాజిక కార్య కర్త యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండమని సామెతను నిజం చేస్తూ అట్టడుగు వర్గానికి చెందిన రవి సాధారణ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ప్రజా సమస్యలపై గళం విప్పి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని తనకు తానుగా నిలదొక్కుకొని రాజకీయపరంగా గాడ్ ఫాదర్ లు ఎవరూ లేకపోయినా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి టిడిపి పార్టీకి అంకితభావంతో పనిచేసే "కృషితో నాస్తి దుర్భిక్షం" అని పేద ప్రజల పక్షపాతి అని రుజువు చేసి ఎంతో ప్రాధాన్యత కలిగిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గా ఎదగటం రవి నిబద్ధతకు కొలమానం అని ఆయన కొనియాడారు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి హోదాలో టీ నర్సాపురం మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎస్ సి, ఎస్ టి, బీసీ, మైనార్టీల సంక్షేమానికి తన వంతు పాటుపడాలని ఆయన కోరారు, రవి రాజకీయ ప్రస్థానంలో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు కొరివి శేషారావు, కొరివి నాగేశ్వరరావు, పింగుల మధు తదితరులు పాల్గొన్నారు.

# సోలింగర్ ఎన్నికల బరిలో ఏ.ఎం. మునిరత్నం మిత్రుడికి అండగా నిలిచిన జేసీ ప్రభాకర్ రెడ్డి





సోలింగర్ (తమిళనాడు) ఏప్రిల్ 17 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోలింగర్ నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ప్రముఖ ప్రైవేట్ ట్రావెల్స్ అధినేత,తన చిరకాల మిత్రుడు ఏ.ఎం.మునిరత్నంకు మద్దతుగా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఈరోజు సోలింగర్ లో పర్యటించారు.మునిరత్నం విజయానికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.పర్యటనలో భాగంగా, నేడు నిర్వహించనున్న భారీ బహిరంగ సభ కోసం ఏర్పాటు చేసిన వేదికను జేసీ ప్రభాకర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు.సభ విజయవంతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్యకర్తలకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. జేసీ ప్రభాకర్ రెడ్డి సోలింగర్ పర్యటన విషయం తెలుసుకున్న స్థానిక మరియు ఇతర ప్రాంతాలకు చెందిన పలువురు ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం ట్రావెల్స్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, డీజిల్ ధరల పెరుగుదల, మరియు ప్రభుత్వ నిబంధనల వల్ల కలుగుతున్న ఇబ్బందుల గురించి జేసీతో సుదీర్ఘంగా చర్చించారు. ట్రావెల్స్ రంగానికి అండగా నిలవాలని వారు ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డిని కోరారు.

# చిన్నచౌకు సీఐ, ఎస్ఐ బదిలీ కర్నూలు డీఐజీ ఆదేశాలు

కడప/చింతకొమ్మదిన్నె ఏప్రిల్ 17 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ : కడప జిల్లాలోని చింతకొమ్మదిన్నె (చిన్నచౌకు) పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు అధికారులపై బదిలీ వేటు పడింది. స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) ఓబులేసు, సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) రాజ రాజేశ్వర్ రెడ్డిలను కర్నూలు రేంజ్ వీఆర్ కు బదిలీ చేస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు.పరిపాలనాపరమైన కారణాలతో పాటు,విధి నిర్వహణలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఈ బదిలీలు జరిగినట్లు సమాచారం. ఉత్తర్వులు అందిన వెంటనే సంబంధిత అధికారులు బాధ్యతల నుంచి తక్షణమే రిలీవ్ కావాలని డీఐజీ ఆదేశాల్లో పేర్కొన్నారు.వీరిద్దరినీ కర్నూలు రేంజ్ కార్యాలయానికి అటాచ్ చేస్తూ తదుపరి ఆదేశాల వరకు అక్కడే రిపోర్ట్ చేయాలని సూచించారు.

## అజాగ్రత్త ఒకరి శాపం.. భర్త కఠినత్వం ఆమెకు నరకం!




కళ్యాణదుర్గం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏప్రిల్ 17:కళ్యాణదుర్గంలో విషాదం: బంగారం పోయిందని భార్యను నడిరోడ్డుపై నిలబెట్టిన భర్త!ఒక్క చిన్న పొరపాటు.ఆ పై విధి ఆడిన వింత నాటకం ఒక మహిళ జీవితాన్ని తలకిందులు చేసింది. కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన కరిష్మా కథ వింటే ఎవరికైనా కన్నీళ్లు ఆగవు.ఏం జరిగింది?తన తల్లితో కలిసి శుభకార్యానికి వెళ్తుండగా, ప్రయాణంలో 15 తులాల బంగారు ఆభరణాలు ఉన్న పెట్టె పోయింది.

**ఇంటికి వెళ్తే ఓదార్చాల్సిన భర్త, "బంగారం తిరిగి తెస్తేనే ఇంట్లోకి రానిస్తా" అని కఠినమైన షరతు పెట్టాడు.**

**దిక్కుతోచని స్థితిలో బాధితురాలు:**

పోలీసుల నిరాకరణ: 15 తులాల బంగారం పోతే, బిల్లులు లేవని కేవలం 3 తులాలకే కేసు నమోదు చేస్తామనడం ఆమెను మరింత కృంగదీసింది.కన్నవారి మౌనం: అటు భర్త గెంటేశాడు, ఇటు కన్నవారు కూడా అండగా నిలబడలేదు.పసికందుతో పోరాటం: 3 నెలల చిన్నారితో చలిలో, ఎండలో భర్త ఇంటి ముందే భైఠాయించిన కరిష్మా దీనస్థితి చూసి స్థానికులు కన్నీరు పెడుతున్నారు.ప్రశ్నార్థకమైన మానవత్వం?బంగారం ముందా? ప్రాణం ముందా? భార్య అంటే కేవలం నగలు తెచ్చే యంత్రమా? ఒక మహిళకు కష్టం వస్తే అండగా ఉండాల్సిన కుటుంబమే ఆమెను రోడ్డుపై పడేయడం ఎంతవరకు సమంజసం?వస్తువు పోతే మళ్ళీ సంపాదించుకోవచ్చు.కానీ మనిషిని, మమకారాన్ని కోల్పోతే తిరిగి రావు."ఈ పోస్ట్‌ను షేర్ చేయండి.. బాధితురాలికి న్యాయం జరగాలని కోరుకుందాం!

# మావి గన్ కు ఏపీ మొత్తం ప్రజా మద్దతు ఎమ్మెల్సీ డాక్టర్ పండుల రవీంద్ర బాబు



ఏలూరు జిల్లా, దెందులూరు, ఏప్రిల్ 17 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్) ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం కొవ్వలి గ్రామానికి చెందిన డాక్టర్ పండుల రవీంద్ర బాబు మావిగన్ గురించి వివరణ అన్ని ప్రాంతాల అభివృద్ధి మౌలిక వసతులు కల్పన సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ఆర్సిపి అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించిన మావి గన్ కు ఏపీ మొత్తం ప్రజా మద్దతు ఉందని ఎమ్మెల్సీ డాక్టర్ పండుల రవీంద్రబాబు అన్నారు. ఆయన నివాసమైన కోవ్వాలి ఆయన నివాసంలో విలేకరులు సమావేశంలో మాట్లాడారు. సముద్ర తీరం రైల్వే మార్గం ఏర్పోర్ట్తో పాటు అనేక రవాణా సౌకర్యాలు కలిగిన మచిలీపట్నం, గుంటూరు, విజయవాడ ను మావిగన్ గా ప్రకటించాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించడం అందరితోపాటు వ్యతిరేక లను కూడా సమంజసమే అంటున్నారని అన్నారు. అమరావతి నిర్మాణానికి ఆ ప్రాంతం అనుకూలం కాదు సైంటిస్టులను ప్రతిపాదించిన ముఖ్యమంత్రి కి బాగా తెలుసు అన్నారు. ఎయిర్పోర్ట్ సముద్రం మార్గం రైల్వే మార్గం రవాణా మార్గం ఏమాత్రం లేని అమరావతిపై ఎందుకు అంత శ్రద్ధ చూపుతున్నారు ఎవరికీ అర్థం కావటం లేదు. ఇప్పటికే అమరావతి పేరిట అప్పులు పేరుకు పోయాయని మరలా కొత్తగా అప్పులు తేవాలని తెచ్చినప్పులన్నీ ప్రజలపైనే భారం పడుతుందన్నారు. కోవ్వాలి దళితుల భూములు ఆక్రమిస్తే వారి జీవనోపాధికి అడ్డుపడుతున్న వారిపై ప్రభుత్వం విచారణ చేయించి చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో స్వేచ్ఛ సమానత్వం జీవనోపాధికి ఎటువంటి భంగం కలగకుండా ప్రశాంతమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ ఎమ్మెల్సీ పండులా రవీంద్రబాబు అన్నారు.


# సీఎం పుట్టినరోజున పెద్ద ఎత్తున రక్తదానం చేద్దాం.ధర్మతేజ



మెగా రక్తదానంలో పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి

కళ్యాణదుర్గం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏప్రిల్ 17శరక్తదాతలకు 3 లక్షల ప్రమాద భీమ సౌకర్యం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం పడమటి కోడిపల్లి, పోలేపల్లి గ్రామ పంచాయతీలో కార్యకర్తలు, నాయకులతో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ మండల పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములు, బీఎస్ ఎన్ ఎల్ అడ్వైసరి కమిటీ మెంబర్ ఆమరా రామ్మోహన్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జులు వన్నూరుస్వామి, నాగరాజు, సింగిల్ విండో అధ్యక్షుడు అంకె ఓబులేసు, గ్రామ కమిటీ అధ్యక్షులు రవి, కురుమల్లి లతో కలసి సమావేశం నిర్వహించారు..తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, విజనరి లీడర్, దేశం గర్వించదగ్గ నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రజావేదిక నందు పెద్ద ఎత్తున వేడుకలతో పాటు, మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకుని పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని, రక్తదానం చేసే వారికి 3 లక్షల రూపాయలు ప్రమాద భీమ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు,చనమల్ల, బసవరాజు,శంకర్ గౌడ, మంగళమ్మ, పోలేపల్లి మాజీ సర్పంచ్ రామచంద్రప్ప,మంజు, వన్నూరుస్వామి, నింబజ్జ, కార్యకర్తలు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమెటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కృతజ్ఞత చాటుకుంటున్న 'కళ్యాణదుర్గం ప్రజలు '.. ఆపన్న హస్తానికి అండగా రక్తదాన యజ్ఞం!




కళ్యాణదుర్గం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏప్రిల్ 17ఈనెల 20న సీఎం చంద్రబాబు బాబు జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరంరక్తదానం చేసిన రక్తదాతలకు శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు చేతుల మీదుగా థర్మల్ ఫ్లాస్క్ బాటిల్స్ (వాటర్ బాటిల్).రూ. 3లక్షలు ఇన్సూరెన్స్ అందజేతరక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన 400మంది సి.ఎం.ఆర్.ఎఫ్ లబ్ధిదారుల కుటుంబాలు,సహాయం పొందిన చోటే కృతజ్ఞతను చాటుకోవడం సంస్కారం.ప్రాణం పోసిన చోటే మరో ప్రాణాన్ని కాపాడటం మానవత్వం,కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఒక అద్భుతమైన మానవీయ దృశ్యం ఆవిష్కృతం కాబోతోంది. తన పాలనతో రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు (ఏప్రిల్ 20) సందర్భంగా, నియోజకవర్గ ప్రజలు తమ ఉదారతను చాటుకునేందుకు సిద్ధమయ్యారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి 'రక్తదానం' ద్వారా ధన్యవాదాలు తెలపాలని నిర్ణయించుకోవడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.అండగా నిలిచిన 'అమిలినేని'.. అభయమిచ్చిన 'చంద్రబాబు'గత కొంతకాలంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారిని ఆదుకోవడంలో శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు అగ్రభాగాన నిలిచారు. సుమారు 400 కుటుంబాలకు సంబంధించి 1569 మంది బాధితుల కోసం రూ.5 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) ని మంజూరు చేయించి, వారి ప్రాణాలను కాపాడారు.లబ్ధిదారుల పిలుపు: "మేము సైతం!""మా కుటుంబం కష్టంలో ఉన్నప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ మాకు ప్రాణదానం చేసింది. ఆ రోజు మా ఎమ్మెల్యే చేసిన కృషిని మేము మరువలేము. అందుకే మా ముఖ్యమంత్రి పుట్టినరోజున మేము కూడా రక్తదానం చేసి మరొకరి ప్రాణం కాపాడతాం" అని లబ్ధిదారులు ముక్తకంఠంతో చాటుతున్నారు.ప్రత్యేక ప్రోత్సాహకాలు:రక్తదాతలకు గౌరవంగా మెమెంటో, వాటర్ బాటిల్ మరియు 3 లక్షల రూపాయల ప్రమాద బీమా.థాంక్యూ సీఎం ఒక నాయకుడు ప్రజల కష్టాలను తీరిస్తే, ఆ ప్రజలు ఆ నాయకుడిపై చూపే ప్రేమాభిమానాలకు ఈ రక్తదాన శిబిరమే నిదర్శనం. రాజకీయాలకు అతీతంగా, మానవత్వమే పరమావధిగా సాగుతున్న ఈ 'రక్తదాన యజ్ఞం' లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పిలుపునిచ్చారు.తేదీ: ఏప్రిల్ 20వ తేదీ వేదిక: ప్రజా వేదిక, ఎమ్మెల్యే కార్యాలయం కళ్యాణదుర్గం రండి! ప్రాణదాతలుగా నిలుద్దాం.. కృతజ్ఞతను చాటుకుందాం!

## పోలీస్ శాఖలో పనిచేస్తూ అకాల మరణం చెందిన సిబ్బంది కుటుంబాలకు అండగా నిలవడంలో ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం





ఏలూరు జిల్లా ,ఏలూరు ,ఏప్రిల్ 17 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పశ్చిమ గోదావరి జిల్లా పోలీస్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ సొసైటీకి సంబంధించిన క్లెయిమ్ మొత్తాన్ని గతం లో భీమవరం డీఏఆర్ లో ఏఆర్ఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ, ది 12.12. 2005న మరణించిన శ్రీ ఐ.కే.డి.వి. ప్రసాద్ కుటుంబానికి రావలసిన చెక్కు ను అంద చేసినారు. జిల్లా పోలీస్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యునిగా ఉన్న ప్రసాద్ కి రావాల్సిన షేర్ అమౌంట్ మరియు త్రిఫ్ట్ డిపాజిట్ మొత్తాన్ని లెక్కించి, వారు గతంలో తీసుకున్న లోన్ బకాయిలను మినహాయించగా మిగిలిన నికర మొత్తం రూ. 92,479/- తొంభై రెండు వేల నాలుగు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు కు సంబంధించిన చెక్కును ఆయన బార్య కుమారునికి ఎస్పీ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉంటూ మరణించిన లేదా పదవీ విరమణ పొందిన సిబ్బందికి అంద వలసిన ప్రయోజనాలను ఎటువంటి జాప్యం లేకుండా అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. బాధితులకు ఎల్లప్పుడూ పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కోఆపరేటివ్ సొసైటీ ప్రతినిధులు మరియు ఎస్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యను పరిష్కరించి ఆర్థిక సాయం అందించి నందుకు దివంగత ప్రసాద్ కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలియ చేసినారు.

# లైసెన్స్ లేకుండా సీడ్స్ అమ్మితే కేసులు ఖాయం మండల వ్యవసాయ అధికారి సురేష్ యాదవ్.



తుగ్గలి, ఏప్రిల్ 17. ( ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )లైసెన్స్ లేకుండా విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వ్యవసాయ అధికారి సురేష్ యాదవ్, హెచ్చరించారు. గ్రామాల్లో అనుమతి లేకుండా గిరిగెట్ల, అమ్మినాబాద్, చెన్నంపల్లి, పగిడి రాయి వంటి పలు గ్రామాలలో విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం వచ్చిందని తెలిపారు.రైతులు నాణ్యమైన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు గుర్తించిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నియమాలు ఉల్లంఘించిన వారిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై రైతులకు ప్రజలకు అవగాహన కల్పించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు .



ఏలూరు జిల్లా ,పెదపాడు ,ఏప్రిల్ 17 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై రైతులకు, ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ అధికారులకు సూచించారు. లిదుగ్గిరాల్లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రజల నుంచి వినతుల స్వీకరణ - అర్జీదారుల సమస్య పరిష్కారాలకు అండగా ఉంటానని భరోసాదెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ ఈరోజు దుగ్గిరాలలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో నియోజకవర్గ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై అధికారులకు కీలక దిశానిర్దేశం చేశారు.



**అధికారులకు ఆదేశం:**

ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం (పి ఎం ఈ జి పి ) పీఎం కిసాన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధిని ప్రోత్సహించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులకు, నిరుద్యోగ యువతకు ఈ పథకాలపై పూర్తి అవగాహన కల్పించి, వారు ఆర్థికంగా ఎదిగేలా అధికారులు చొరవ చూపాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో రైతులకు యువతకు ఎంతో మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర రాష్ట్రాల్లోని ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని, వాటినీ సద్వినియోగం జరిగేలాగా అధికారులు ప్రత్యేక చొరవ చూపి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం పుట్టినరోజు రక్తదానం చేద్దాం.. ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం..ధర్మతేజ

మెగా రక్తదానంలో పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి



కళ్యాణదుర్గం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏప్రిల్ 17రక్తదాతలకు 3 లక్షల ప్రమాద భీమ సౌకర్యంఅనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం కన్నెపల్లి, యనకల్లు, తీటకల్లు గ్రామ పంచాయతీలో కార్యకర్తలు, నాయకులతో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ మండల పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములు, బీఎస్ ఎన్ ఎల్ అడ్వైసరి కమిటీ మెంబర్ ఆమరా రామ్మోహన్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జులు వన్నూరుస్వామి, నాగరాజు, సింగిల్ విండో అధ్యక్షుడు అంకె ఓబులేసు, గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున, వెంకటేషులు, అదెప్పలతో కలసి సమావేశం నిర్వహించారు..తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, విజనరి లీడర్, దేశం గర్వించదగ్గ నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు ప్రజావేదిక నందు పెద్ద ఎత్తున వేడుకలతో పాటు, మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకుని పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని, రక్తదానం చేసే వారికి 3 లక్షల రూపాయలు ప్రమాద భీమ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు..కార్యక్రమంలో టీడీపీ నాయకులు, రామన్న, సిరియన్న, గోవిందు, రాజేష్, బీటీపీ వైస్ చైర్మన్ సుభాన్, యనకల్లు లాలుస్వామి, శివప్ప, దొడ్డ బసప్ప, బలరాం, శ్రీనివాసులు, దినేష్ చౌదరి, రమేష్, రాము, తీటకల్లు మాజీ సర్పంచ్ వెంకటేషులు, ప్రవీణ్ చౌదరి, సాయి చౌదరి, వెంకటేషులు, బొబ్బురు విజయ్, విజయ్, కార్యకర్తలు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమెటర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం. సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి శేఖర్.

పత్తికొండ టౌన్ సిఐ జయన్న.



పత్తికొండ ఏప్రిల్ 17.( ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ ) పత్తికొండ కేంద్రంలోని ఐసిడిసి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాలవివాహాల నివారణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రూలర్ సీఐ పులి శేఖర్, సీఐ జయన్న, వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని వారు పేర్కొన్నారు. బాల్యవివాహాలు చేస్తే అనంతరం వచ్చే దుష్ప్రభావాల గురించి వారు వివరించారు. బాల్యవివాహాలు ఎవరైనా ప్రోత్సహిస్తే అలాంటి వారి సమాచారం పోలీసు వారికి తెలియచేయాలని అన్నారు. తెలియచేసిన వారి పేరు గోపెయంగా ఉంచుతామని తెలిపారు. సచివాలయంలో మహిళ పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని వారిని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి, సచివాలయ, ఆశ వర్కర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ శైలా కుమారి మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



సూళ్లూరుపేట డివిజనల్ రిపోర్టర్ ఏప్రిల్ 17 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ :తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో ఇటీవల తహసీల్దారుగా శైలా కుమారి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె కార్యాలయం పనులను సమీక్షిస్తూ అధికారులతో సమావేశం నిర్వహించారు. శుక్రవారం కార్యాలయంలో టిడిపి నాయకుడు వల్లూరు శ్యాంసుందర్, చీమల దీన్నే రమణయ్యలు కలసి తహసిల్దార్ శైలా కుమారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు ఆమెకు శు భాకాంక్షలు తెలియజేస్తూ, మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శైలాకుమారి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ద్వారా అందించే సేవలను ప్రజలకు పారదర్శకంగా వేగవంతంగా అందించడమే తమ ముఖ్య లక్ష్యం అని పేర్కొన్నారు. ముఖ్యంగా భూ సంబంధిత సమస్యలు, ఆదాయ, కుల ధ్రువపత్రాల జారీ, ఇతర పరిపాలన సేవలను ఆలస్యం చేయకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సిబ్బంది సహకారంతో వేగంగా సేవలు అందించే విధంగా చర్యలు చేపడతామని ఆమె వెల్లడించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెడతానని అందరికీ అందుబాటులో ఉండే విధంగా పనిచేస్తానని తహసీల్దారు శైలా కుమారి హామీ ఇచ్చారు.

# ముత్యాలమ్మ అమ్మవారికి సారే, పసుపు కుంకుమ సమర్పించిన మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు



అల్లూరి జిల్లా చింతపల్లి ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్, ఏప్రిల్ 17: చింతపల్లి మండల ప్రజల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు కుటుంబ సభ్యులు సారే, పసుపు కుంకుమ సమర్పించారు. శుక్రవారం ఉదయం మాజీ మంత్రి నివాసం నుండి శతకం పట్టు వరకు సారే, పసుపు కుంకుమను తీసుకువెళ్లి, అక్కడి నుండి అమ్మవారి ఘటాలతో ఘనంగా ఊరేగింపుగా ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముత్యాలమ్మ అమ్మవారికి సారే, పసుపు కుంకుమ సమర్పించడం మాజీ మంత్రి కుటుంబానికి గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న సాంప్రదాయ ఆచారం. ప్రతి ఏడాది స్వయంగా పసుపులేటి బాలరాజు అమ్మవారికి సారే అందించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కుటుంబ సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడగా, భక్తి వాతావరణం నెలకొంది.



# ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులు



కుప్పం,/ ఏప్రిల్ 17 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ట్రాన్స్ ఫార్మర్ సమస్య కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సందర్భంలో స్థానికులు వార్డు అధ్యక్షుడు ఇర్ఫాన్ కు తెలియజేయడంతో ఆయన రెస్కో వారికి తెలియజేశారు. రెస్కో సిబ్బంది ట్రాన్స్ ఫార్మర్ కు మరమ్మత్తు పనులు చేశారు. ఈ సందర్భంగా స్థానికులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేడీసీలో ఐదురోజులవైజ్ఞానికవర్క్ షాప్




కుప్పం,/ ఏప్రిల్ 17 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): కుప్పం డిగ్రీ కళాశాలలో కోర్ ప్రిన్సిపల్స్ అఫ్ ఎంబెడెడ్ కంప్యూటింగ్ అనే అంశంపై ఐదు రోజులు వర్క్ షాప్ ను ఘనంగా నిర్వహించారు. ఈ వర్క్ షాప్ ఏప్రిల్ 13 నుండి 17 ఏప్రిల్ 2026 వరకు సివి రామస్ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి చీప్ రిసోర్స్ పర్సన్ గా ప్రొఫెసర్ అమ్ములు డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్, ద్రావిడ యూనివర్సిటీ,కుప్పం హాజరయ్యారు. ఈ వర్క్ షాప్ ను బీసీఏ, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ విభాగాలు సంయుక్తంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్పర్సన్ శాంతా నాగరాజ్ కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ సునీల్ రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంబెడెడ్ ఇంటెలిజెన్స్ ద్వారా నూతన ఆవిష్కరణలకు దారి తీసే దిశగా ఈ వర్క్ షాప్ ముఖ్యపాత్ర పోషిస్తుందని, ఈ అవకాశాని ప్రతి విద్యార్థి నిబద్ధతతో ఉపయోగించుకోని తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలని తెలిపారు. ఈ వర్క్ షాప్ లో కో- రిసోర్స్ పర్సన్స్ గా కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ కు చెందిన డాక్టర్ సంతోష్ మరియు ఇన్ఫోస్టెమ్ ట్రైనర్ జాఫర్ సాదిక్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ వర్క్ షాప్ చివరి రోజున విద్యార్థులు ఎంబెడెడ్ కంప్యూటింగ్ కు సంబంధించిన పలు వైజ్ఞానిక ప్రాజెక్టులను ప్రదర్శించారు . ఈ కార్యక్రమానికి కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ఆర్ అండ్ డి డైరెక్టర్ మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగ అధిపతి డాక్టర్ కోదండ రామయ్య విచ్చేసి విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలో పలు సూచనలు ఇచ్చారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విభాగాధిపతులు సి.యం.హరి, పి.సుబ్రమణ్యం ను కళాశాల ప్రిన్సిపల్ డి. సుధారాణి అభినందించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు ఏ ఎస్ పి కఠిన హెచ్చరిక నేరాల్లో పాల్గొంటే జిల్లా బహిష్కరణ



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 17 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ : పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా సహించేది లేదని ప్రొద్దుటూరు ఏఎస్పీ విభుకృష్ణ ఐపీఎస్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. వైఎస్సార్ కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం ప్రొద్దుటూరు సబ్ డివిజన్ కార్యాలయంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 23 మంది రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ..రౌడీ షీటర్లు తమ ప్రవర్తన మార్చుకోకుండా తిరిగి నేరాల్లో పాల్గొన్నా లేదా నేరస్తులకు సహకరించినా వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడంతో పాటు జిల్లా నుండి బహిష్కరిస్తామని హెచ్చరించారు.గంజాయి విక్రయాలు, క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై నిరంతరం సాంకేతిక నిఘా ఉంటుందని స్పష్టం చేశారు.సమాజంలో అరాచకాలు సృష్టించే వారి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడమే కాకుండా వారికి తగిన రివార్డులు అందజేస్తామని తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా ఏఎస్పీ కార్యాలయంలో సంప్రదించవచ్చు లేదా 91211 00585 నంబర్కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో ప్రొద్దుటూరు వన్ టౌన్ సీఐ కొండారెడ్డి, ఎస్సైలు శ్రీనివాసులు, మధుసూదన్ రెడ్డి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనగణన శిక్షణ తరగతులను సందర్శించిన డివిజనల్ అధికారి వసంత బాబు.



కళ్యాణదుర్గం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏప్రిల్ 17: మున్సిపాలిటీలోని మున్సిపల్ కార్యాలయం నందు రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు నిన్నటి రోజున కళ్యాణదుర్గం అర్బన్ రెండవ బ్యాచ్ కు నిర్వహిస్తున్న జనగణన 2027 (దశ--×) మూడవ రోజు శిక్షణ తరగతులను సందర్శించార ు.ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొంటున్న అధికారులకు మరియు సిబ్బందికి జనగణన ప్రాముఖ్యత, విధానాలు, మరియు ఖచ్చితమైన సమాచార సేకరణ అవసరంపై సమగ్రంగా వివరించారు మరియు వారికి సెన్సస్ కార్యకలాపాలు నియామక పత్రాలను అందజేసారు. అలాగే,16.04.2026 తేదీ నుండి ప్రజలందరూ స్వీయ గణన ప్రక్రియ మొదలైనది అని, ఎన్యూమరేట్, సెన్సస్ సిబ్బంది అందరూ ప్రజల చే స్వీయ గణన చేసే విధంగా ప్రేరేపించాలి అని తెలియ జేశారు. జనగణన ప్రక్రియలో పాటించాల్సిన నియమాలు, గృహ గణన విధానం, డేటా సేకరణలో జాగ్రత్తలు వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కళ్యాణదుర్గం వారు, సంబంధిత ట్రైనర్లు,అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలలో బాగంగా



కళ్యాణదుర్గం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏప్రిల్ 17కళ్యాణదుర్గం అగ్నిమాపక కేంద్రం 4వ నాడు నారాయణ్ ఇ/ఎం స్కూల్ మరియు మారెంపల్లి కాలనీ లో నివసిస్తున్న ప్రజలకు అగ్ని నివారణ చర్యల గురించి. అగ్ని ప్రమాదములలో చిక్కుకున్న వ్యక్తులను కాపాడుట గురించి గ్యాస్ మరియు ఆయిల్ వలన



జరుగు అగ్ని ప్రమాదముల గురించి, కాలనీ ప్రజలకు, విద్యార్థులకు, స్కూల్ టీచింగ్ / నాన్ టీచింగ్ సిబ్బందికి, అవగాహన కల్పించి, డెమోలు చేసి, చూపించి, మాక్ డ్రిల్ మొకల్ ను నిర్వహించి, కరపత్రాలను పంపిణీ చేసి, గోడలపై స్టిక్కర్ లను అతికించిన తర్వాత అగ్ని ప్రమాదముల గురించి సంపూర్ణ అవగాహన కలిపించడమైనది. పై కనపరాచిన అగ్ని మాపక వారోత్సవాలలో సిబ్బంది మరియు కేంద్రాధికారి ఎల్.వసంత నాయక్ వారి ఆధ్వర్యములో నిర్వహించడమైనదని మీడియా మిత్రులందరికి తెలియజేయుచున్నాము, కావున తమరు గొప్ప మనసుతో మేము అవగాహన కల్పించు కార్యక్రమాలని తమ యొక్క వార్తా పత్రికల ద్వారా ప్రజలకు మరింత చేరువగుటకు అవగాహన కల్పించుదురని కోరుచున్నాము. ఇట్లు,ఎల్.వసంత నాయక్,స్టేషన్ ఫైర్ ఆఫీసర్, కళ్యాణదుర్గం.

# అలంఖాన్ పల్లి ఆలయ ఆవరణలో గుర్తు తెలియని వ్యక్తి మృతి





కడప ఏప్రిల్ 17 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ : కడప నగరంలోని అలంఖాన్ పల్లి వద్ద గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు పోలీసులు తెలిపారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న కడప తాలూకా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.మృతుడి వివరాలు తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని కోరారు.గుర్తు పట్టడానికి ఆనవాళ్లు మృతుని కుడి చేతి పైన 'క్రిస్తువేణి' అని పచ్చబొట్టు పొడిచి ఉంది.మృతుడి ఆచూకీ తెలిసిన వారు లేదా బంధువులు ఎవరైనా ఉంటే వెంటనే కడప తాలూకా సీఐ - 91211 00514,కడప తాలూకా ఎస్సై - 91211 00516 ఈ ఫోన్ నంబర్లకు సమాచారం అందించవలసిందిగా కడప తాలూకా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# హన్మకొండ జిల్లా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటు

తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి సంబం ధించిన మీడియా అక్రిడేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు హన్మకొండ జిల్లా అక్రిడేషన్ కమిటీని ప్రకటించిందని అన్నారు. జిల్లాలో జర్నలిస్టుల అక్రిడేషన్ వ్యవస్థను పార దర్శకంగా, క్రమబద్ధంగా అమలు చేయాలనే ఉద్దేశంతో ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్గా వ్యవహరిస్తారు. జిల్లా పబ్లిక్ రిలేషన్స్ అధికారి (డి.పి.ఆర్.ఓ) కన్వీనర్గా కొనసాగుతారని తెలిపారు. అలాగే పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా రం గాలకు చెందిన అనుభవజ్ఞులైన పలువురు జర్నలిస్టులను కమిటీ సభ్యులుగా నియమించారు. కమిటీ సభ్యులుగా గడ్డం కేశవమూర్తి (వరంగల్ వాయిస్), వి.ఆర్. లెనిన్ (టీవీ ఫైవ్),వల్లాల జగన్ (స్కైలైన్), కే. సంతోష్ (సాక్షి),ఎం. ఏ. నయీమ్ (సియాసత్), ఎన్. బుచ్చిరెడ్డి (ప్రజాతంత్ర), జి.మధు (న్యూస్ బూమ్), ఎం.సుధాకర్ (మహా న్యూస్), గోకారపు శ్యామ్ (ది ఆన్స్ ఇండియా), బొల్ల అమర్ (పి.టి.ఐ)లను నియమించారు. అక్రిడేషన్ కమిటీలో సభ్యులుగా ఆర్టీసీ రీజినల్ మేనేజర్, సౌత్ సెంట్రల్ రైల్వే ప్రతినిధి కూడా ఉంటారు. ఈ కమిటీ జర్నలిస్టుల అక్రిడేషన్ దర ఖాస్తులను పరిశీలించి, అర్హత ప్రమాణాల ప్రకారం నిర్ణయాలు తీసుకోనుంది. జిల్లాలో మీడియా ప్రతినిధుల గుర్తింపు ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో ఈ కమిటీ కీలక పాత్ర పోషించనుంది. కమిటీ ఏర్పాటు పట్ల జిల్లా జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల భాగస్వమ్యంతో బస్తీ ధవాఖానాలు అభివృద్ధి చెందుతాయి -బిజెపి నాయకులు గుడిసె యాదయ్య.

పజల భాగస్వామ్యంతో బస్తీ దవఖానాలు అభివృద్ధి చెందుతాయని బిజెపి నాయకులు గుడిసె యాదయ్య అన్నారు. శుక్రవారం రాజేంద్ర నగర్ లోని బస్తీ దావఖానా ను అయన సందర్శించారు. దావాఖనలో నిరుపయోగంలో ఉన్న ఫ్యాన్లను చూసి వేసవి ఫ్యాన్ లేకుండా ఎలా విధులు నిర్వహిస్తున్నారని అడిగారు. తనవంతుగా ఒక ఫ్యాన్ ని బస్తీ దౌఖానాకు ప్రధానం చేశారు. ఈ సందర్బంగా గుడిసె యాదయ్య మాట్లాడుతూ ప్రభుత్వ బస్తీ దౌఖానాలో ప్రజలు భాగ్యస్యములై , సమస్యలు పరిష్కరించుకుంటే, అన్ని విధాల సహకారం ఉంటుందని బరోసా ఇచ్చారు. అందుకోసం ప్రతి ఒక్కరు సహకారాలు అందించాలి నా ,వంతుగా ఈ చిన్న సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ద నేషనల్ అంబేద్కర్ సేన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పంబల రాజు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గొడుగు సంజీవ, మాణిక్యమ్మ కాలనీవాసులు వేణు, బచ్చల రాజు ,తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయాలి.

రబీ ధాన్యం అన్ లోడ్ ను రైస్ మిల్లర్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. శుక్రవారం అయన తన ఛాంబర్ లో జిల్లాలోని రైస్ మిల్లర్లు, ధాన్యం సేకరణ కు సంబంధించిన సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలకు రబీ ధాన్యం పెద్ద ఎత్తున వస్తున్నందున రైస్ మిల్లర్లు జాప్యం చేయకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే అన్లోడ్

EDITOR, Printed, Published and Owned by KOTLAPALLI FOUZIYAPrinted at Mis FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,SREEKANTAPURAM,HINDUPUR,SRI SATYA SAI,ANANTHAUR,ANDHPRADESH- 515201.Cell7668886666Printing Press: FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,LAKSHMIPURAM,HINDUPUR,SRI SATYASAI,ANAN THAUR, ANDHPRADESH- 515201.RNI Regd No APTEL/26/A0016

## ఇండ్ల గణన 2027 బ్యాచ్ 2 కు ముగిసిన శిక్షణ తరగతులు..చార్జి ఆఫీసర్ సాయి రాజు..



పోలవరం ఏప్రిల్ 17( ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)గత మూడు రోజులుగా పోలవరం మండలంలోని వెలుగు ఆఫీస్ లో ఇండ్ల గణన 2027 కొరకు (బ్యాచ్ నెంబర్ 2 ) ఎనిమినేటర్లు మరియు సూపర్వైజర్లకు చార్జి ఆఫీసర్ , పోలవరం



తహసిల్దార్ సాయి రాజు అధ్యక్షతన జరిగిన మూడు రోజుల శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిసాయి. ఈ శిక్షణలో హెచ్ ఎల్ బి బ్లాకు అమరిక పటము, హెచ్ ఎల్ ఓ యాప్ లో ఇండ్ల గణన మరియు ఇండ్ల జాబితా నమోదు, సెల్ఫ్ అన్యుమరేషన్ చేసుకున్న వారి వివరాలు నమోదు చేయడం మొదలైన విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, వివరించడం జరిగిందని చార్జి ఆఫీసర్ , తహసిల్దార్ సాయి రాజు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్లుగా ఉప్పే మహా లక్ష్మయ్య, మూర్తి లు శిక్షణను దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందన్నారు.ఇండ్ల గణన కోసం గ్రామంలో తమ ఇంటికి వచ్చే ఎనిమినేటర్లు ప్రశ్నలకు సమాధానాలు తెలిపి సహకరించాలని ప్రజలకు సూచించారు. తొలిసారిగా పూర్తి డిజిటల్ విధానంలో ఇండ్ల ,జనగణన జరుగుతుందని సెల్ఫ్ అన్యుమరేషన్ ద్వారా ఇండ్ల గణన నమోదు చేసుకోవచ్చు అన్నారు.

## పోలవరం ప్రాజెక్టు నుండి బోట్ పాయింటుకు

**వేళ్లేందుకు అనుమతి ఇప్పించాలని కోరుతూ ఏపీ ట్రైకర్ కు వినతిపత్రం..**

**బోటు ఓనర్స్ మరియు వెల్ఫేర్**

**అసోసియేషన్ సెక్రటరీ ఎస్.కె కరీముద్దీన్ ష.**



పోలవరం ఏప్రిల్ 17( ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)పోలవరం మండల కేంద్రంలో ఏపీ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ గివెన్స్ కార్యక్రమంలో శ్రీ వీరేశ్వర పాపికొండలు బోటు ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు బోరగం శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేసి పోలవరం ప్రాజెక్టు నుండి గండి పోచమ్మ గుడి బోట్ పాయింటుకు టూరిస్టులు వెళ్ళుటకు అనుమతి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గోదావరి నదిపై గండి పోచమ్మ బోట్ పాయింట్ వద్ద 16 బొట్లు



ఉన్నాయని ఇందులో 10 బొట్లు పొలవరం పరిసర ప్రాంత వాసులు నిర్వహించడంతో కొన్ని వందల మంది జీవనో ఉపాధి పొందుతున్నారన్నారు.ఎర్త్ రాక్ ఫిల్ డ్యాం నిర్మాణం దృష్ట్యా పురుషోత్తపట్నం నుండి గండి పొచమ్మ గుడికి వెళ్ళి రోడ్డును మూసివేయడంతోసుమారు 80 కిలోమీటర్లు ప్రయాణం పెరగడంతోటూరిస్ట్ లు రాక ఈ టూరిజంపై ఆధారపడిఉన్న కుటుంబాలు జీవనోపాదిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి ప్రాజెక్ట్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పొలవరం ప్రాజెక్టు నుండి గండి పోచమ్మ గుడి బోట్ పాయింటుకు బోటు ఓనర్స్ మరియు వర్కర్స్ వేళ్లేందుకు అనుమతి ఇప్పించవలసిందిగా కోరారు. బోటు ఓనర్స్ మరియు వర్కర్స్ సమస్యను సానుకూలంగా విన్న బోరగం శ్రీనివాసు వారి సమస్య నుప్రభుత్వం దృష్టికి సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.. అదేవిధంగా గ్రీవెన్స్ లొ మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి బొరగం శ్రీనివాసులు స్వయంగా వినతులను స్వీకరించారు. స్థానికంగా ఉన్న పెన్షన్లు, రేషన్ కార్డులు, మరియు మౌలిక సదుపాయాల సమస్యలపై అధికారులతో మాట్లాడి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో దాకే అజయ్ బాబు, పలువురు టిడిపి నాయకులు,బోటు ఓనర్స్ మరియు వెల్ఫేర్అసోసియేషన్ సెక్రటరీ ఎస్.కె కరీముద్దీన్ ష, కే నాగేశ్వరరావు, ఎం వీరబాబు, ఎస్ గణేష్, మల్లాడి వీరబాబు, తోట శీను, మల్లాడి శ్రీనివాస్, ఆర్ ప్రసాద్, ప్రదీప్, పెనుబోతుల శ్రీనివాస్, దుర్గాప్రసాద్ పొన్నాడ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ జాతరలో టిబి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం



అల్లూరి జిల్లా చింతపల్లి ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ ఏప్రిల్ 17:- టిబి ఎంబీఏ 2.0 జనభాగిదారి కార్యక్రమం కింద నిర్వహిస్తున్న 100 రోజుల ప్రచారంలో భాగంగా, చింతపల్లిలో జరిగిన ముత్యాలమ్మ జాతర సందర్భంగా టిబి నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ ఈ పి బృందం ఆధ్వర్యంలో ఏసీ ఎస్ఎం (అడ్వకసీ, కమ్యూనికేషన్ ఒ సోషల్ మొబిలైజేషన్) కార్యక్రమాలు చేపట్టి, మతపరమైన ప్రముఖులకు మరియు జాతరకు హాజరైన భారీ సంఖ్యలో భక్తులకు టిబి వ్యాధిపై అవగాహన కల్పించారు. టిబి లక్షణాలు, నిర్ధారణ, చికిత్స, నివారణ చర్యలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే శ్రీ మత్యరాస విశ్వేశ్వరరాజు, జెడ్పీటీసీ శ్రీ పోతురాజు బాలయ్య, ఎంపీపీ శ్రీమతి అనుషా దేవి పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు.అలాగే డా. జి. భావని మరియు వైద్య



సిబ్బంది పాల్గొని ప్రజలకు ఆరోగ్య సూచనలు అందించారు. ఎన్ టి ఈ పి సిబ్బంది ఎస్‌టీఎస్ రహీమాన్, ఎస్‌టీఎస్ సీహెచ్ ప్రసాద్, ఎస్‌టీఎస్ జి. అశోక్ కుమార్, ఎస్‌టీఎల్ఎస్ ఏవీఏ వెంకట్ రావు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. భారీగా తరలివచ్చిన భక్తులకు టిబి వ్యాధి పట్ల అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్య పరిరక్షణకు ఈ కార్యక్రమం ఉపయోగకరంగా నిలిచింది.

## పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో పెద్దపులి సంచారం..

**పెద్దపులిని పట్టుకునేందుకు రంగంలోకి దిగిన ప్రత్యేక బృందం..**

**పోలవరం అటవీ శాఖ అధికారి ఎస్కే వలి**



పోలవరం ఏప్రిల్ 17( ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)గత ఆరు రోజులుగా కొత్తూరు ముంపు గ్రామాల్లో , మెత్తప్పకోట, ఉడతపల్లి , గుంజవరం పరిసర ప్రాంతాల్లో సంచరించిన పెద్ద పులి శుక్రవారం పోలవరం ప్రాజెక్టులో జంట గుహల ప్రాంతంలో రేడియో ట్రాకర్ ద్వారా పులి ఉన్న ప్రాంతాన్ని గుర్తించడం జరిగిందని పోలవరం అటవీ శాఖ అధికారి ఎస్కే వలి తెలిపారు. పెద్దపులిని పట్టుకునేందుకు ర్యాపిడ్ రెస్పాన్స్ రెస్క్యూ టీమ్ మరియు ఎన్ఎస్టిఆర్ రెండు ప్రత్యేక రెస్క్యూ బృందాలు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతున్నాయి అన్నారు. పులికి మత్తునిచ్చే ట్రాంక్విలైజర్ గన్స్, బోన్లుతో రిజర్వు ఫారెస్టు ప్రాంతంలో సిద్ధంగా ఉన్నాయనిఎస్కే వలి తెలిపారు. డ్రోన్ కెమెరాలతో పులి మెడకు అమర్చిన రేడియో ఫ్రీక్వెన్సీ ట్రాకర్ ద్వారా ఎప్పటికప్పుడు పెద్ద పులి కదలికల్ని గమనిస్తున్నామన్నారు. పెద్దపులికి ఏ విధమైన హాని జరగకుండా పట్టుకునేందుకు అవసరమైన సమయం ప్రదేశం కోసం బృందాలు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే పెద్దపులిని బంధించడం జరుగుతుందని, పరిసర గ్రామాల ప్రజలు భయభ్రాంతులకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ కే వలీ సూచించారు.

## నీటి సమస్య పరిష్కారం...




తుగ్గలి ఏప్రిల్ 17.( ఆర్.టి.ఐ ఎక్స్ప్రెస్ న్యూస్) తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి ఎస్సీ కాలనీలో గత కొన్ని రోజులుగా మంచినీటి సమస్య కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న మహిళల ఆవేదనను అర్థం చేసుకున్న పత్తికొండ ఎమ్మెల్యే శ్యాం కుమార్, సహకారంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామి యుద్ధ ప్రతిపాదికన మంచినీటి సమస్యను పరిష్కరించారు. నీటి పారుదల చేశామని తెలిపారు. వారు మాట్లాడుతూ సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కచ్చితంగా పరిష్కారం చేస్తామని వారు తెలిపారు. స్పందించి నీటి సమస్యను తీర్చినందుకుగాను స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో విశ్వమోహన్ కు, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ నారాయణస్వామి కు ప్రత్యేక ధన్యవాదాలు జొన్నగిరి ఎస్సీ కాలనీ మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘాల కృష్ణ, హోటల్ మల్లీ, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ రాంబాబు ఆధ్వర్యంలో స్కూలులో తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం..



పోలవరం ఏప్రిల్ 17( ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) కొవ్వూరు మూడు డాబాల వీధిలోని నారాయణ స్కూల్ లో శుక్రవారం ఫ్యామిలీ ఫెస్టి కార్యక్రమం నిర్వహించినట్టు ప్రిన్సిపల్ ఎం రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధునాతన ప్రపంచంలో కుటుంబ వ్యవస్థలో మారుతున్న పరిణామాల రీత్యా విద్యార్థులలో కుటుంబ పెద్దల పై



సన్నగిల్లుతున్న గౌరవ మర్యాదలు భక్తి భావం పెంపొందించే దిశగా తల్లిదండ్రులకు పాద పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం నిర్వహించిన వినూత్న కార్యక్రమాన్ని చూసి తల్లిదండ్రులు ఎంతో భావోద్వేగాలకు లోనయ్యారు. వారి పిల్లల్లో చదువుతో పాటు సంస్కారాన్ని సత్ప్రవర్తన్ని పెంపొందించే విధంగా ఇటువంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. భవిష్యత్తులో ఇటువంటి మరే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి పిల్లల్లో మరింత పురోగతికి బాటలు వేయాలని తల్లిదండ్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సురేష్ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగానిరంతరం నారాయణ మేనేజ్మెంట్ విద్యార్థుల అవసరాలను గుర్తించి విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించే దిశగా ఇటువంటి ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలు రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. పాఠశాల యాజమాన్యం సూచనలతో ఇటువంటి కార్యక్రమాలు మేము, మా సిబ్బంది సక్రమంగా నిర్వహించి విద్యార్థులకు తల్లిదండ్రులకు సరైనటువంటి సేవ చేసేటువంటి అవకాశాన్ని కల్పిస్తూ ఉంటుందని అన్నారు.అందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులు అందరికీ మనస్ఫూర్తిగా మేనేజ్మెంట్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా పిల్లల ఎదుగుదలకు తల్లిదండ్రులు పాత్ర ఎంతో కీలకమని ప్రతి విద్యార్థి కి తన ఇల్లే మొదటి పాఠశాలని, తన తల్లి మొదటి గురువు అని విద్య అనేది ఉద్యోగానికి మాత్రమే కాదని సమర్ధత, సత్ప్రవర్తన, విలువలు, క్రమశిక్షణ పెంచుకోవడానికి చదివే సరైన మార్గం అన్నారు.ఓటమి ఎదురైనప్పుడు భయపడదని ఓటమి అంటే ఓడిపోవడం కాదని అది ఒక గుణపాఠం గా బావించు సమర్థవంతంగా వెళితే గెలుపు సాధ్యమని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి డిజిఎం రామిరెడ్డి , ప్రైమరీ కోఆర్డినేటర్ సాహిత్య , ప్రైమరీవైస్ ప్రిన్సిపల్ వేణు , ఏవో రాజేష్ మరియు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ప్రిన్సిపాల్ రాంబాబు తెలిపారు..

## మెడికల్ విద్యార్థుల పోరాటం ఫలించింది ఎన్ఆర్ఐ ఫీజులు 4 ఏళ్లకే పరిమితం

**స్విమ్స్ పద్మావతి మెడికల్ కాలేజీ విద్యార్థులకు ఊరటనిస్తూ టీటీడీ కీలక నిర్ణయం**

**రాయలసీమ యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి హర్షం**



తాడిపత్రి, ఏప్రిల్ 17 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ : తిరుపతి స్విమ్స్ - శ్రీ పద్మావతీ మహిళా మెడికల్ కాలేజీలో చదువుతున్న 2020-21 బ్యాచ్ ఎన్ఆర్ఐ ఎంబీబీఎస్ విద్యార్థుల సుదీర్ఘ పోరాటం చివరకు ఫలించింది. ఎంబీబీఎస్ కోర్సు వ్యవధికి అనుగుణంగా ట్యూషన్ ఫీజులను 5 ఏళ్లకు బదులు, కేవలం 4½ సంవత్సరాలకే వసూలు చేయాలని టీటీడీ నిర్ణయించింది. ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు విడుదల కావడంపై రాయలసీమ యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఎంబీబీఎస్ కోర్సు కాలపరిమితి 4½ ఏళ్లు మాత్రమే ఉన్నప్పటికీ, స్విమ్స్ యాజమాన్యం 5 ఏళ్ల ఫీజు వసూలు చేస్తోంది. దీనిపై 2020-21 బ్యాచ్‌కు చెందిన 25 మంది ఎన్ఆర్ఐ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల వీరంతా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడును,టీటీడీ ఈవో శ్రీ ఎం. రవిచంద్రను కలిసి వినతిపత్రాలు సమర్పించి, తమకు జరుగుతున్న ఆర్థిక భార వివక్షను వివరించారు.విద్యార్థుల విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించిన టీటీడీ ఈవో, నేషనల్ మెడికల్ కమిషన్ 07-04-2026న జారీ చేసిన నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనల ప్రకారం 4½ ఏళ్లకే ఫీజు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. స్విమ్స్ ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశంలో దీనికి తుది ఆమోదం తెలపనున్నారు.ప్రస్తుతం చివరి సంవత్సరంలో ఉన్న 2020-21 బ్యాచ్‌తో పాటు, ఇకపై వచ్చే అన్ని బ్యాచ్‌లకు 4½ ఏళ్ల ఫీజు విధానమే వర్తిస్తుంది.ఈ నిర్ణయంతో ఒక్కో విద్యార్థికి అర సంవత్సరం ఫీజు భారం తగ్గనుంది.విద్యార్థుల సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రికి, టీటీడీ ఈవోకు నాగార్జున రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమిష్టిగా పోరాడి విజయం సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

## జాబ్ మేళాలో 107 మంది యువతకు ఉద్యోగాలు.. అపాయింట్మెంట్ లెటర్లు అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు..



పోలవరం ఏప్రిల్ 17( ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం బర్రింకలపాడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాను ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ జాబ్ మేళాలో మొత్తం 205 మంది అభ్యర్థులు పాల్గొనగా, వివిధ ప్రైవేట్ సంస్థలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో 107 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా అపాయింట్మెంట్



లెటర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపికైన యువత ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గ్రామీణ ప్రాంత యువతకు కూడా సమాన అవకాశాలు అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి జాబ్ మేళాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. యువత తన ప్రతిభను మెరుగుపరుచుకొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను యువత ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , ఎమ్మార్వో , డిటి , ఏపిఎం, ఏపిడి, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, బుచ్చిరాజు, నాలి శ్రీనివాస్, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి మద్ద తేజ, దుగ్గిన శ్రీనివాస్, చిర్రి కృష్ణయ్య, మన్నీడి సాయిబాబా, గురజాల వెంకటేశ్వరరావు, పదం వెంకటకృష్ణ, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మావి గన్ కు ఏపీ మొత్తం ప్రజా మద్దతు. కర్నూలు జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్.



తుగ్గలి ఏప్రిల్ 17 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్) కర్నూలు జిల్లా వైసీ ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, మావిగన్ అన్ని ప్రాంతాల అభివృద్ధి మౌలిక వసతులు కల్పన సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ఆర్సిపి అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించిన మావి గన్ కు ఏపీ మొత్తం ప్రజా మద్దతు ఉందని జిట్ట నాగేష్ యాదవ్ పేర్కొన్నారు . సముద్ర తీరం రైల్వే మార్గం ఏర్పోర్ట్లో పాటు అనేక రవాణా సౌకర్యాలు కలిగిన మచిలీపట్నం, గుంటూరు, విజయవాడ ను మావిగన్ గా ప్రకటించాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించడం అందరితోపాటు వ్యతిరేక లను కూడా సమంజసమే అంటున్నారని అన్నారు. అమరావతి నిర్మాణానికి ఆ ప్రాంతం అనుకూలం కాదు సైంటిస్టులను ప్రతిపాదించిన ముఖ్యమంత్రి కి బాగా తెలుసు అన్నారు. ఎయిర్పోర్ట్ సముద్రం మార్గం రైల్వే మార్గం రవాణా మార్గం ఏమాత్రం లేని అమరావతిపై ఎందుకు అంత శ్రద్ధ చూపుతున్నారు ఎవరికీ అర్థం కావటం లేదు. ఇప్పటికే అమరావతి పేరిట అప్పులు పేరుకు పోయాయని మరలా కొత్తగా అప్పులు తేవాలని తెచ్చినప్పులన్నీ ప్రజలపైనే భారం పడుతుందన్నారు. గ్రామాల్లో స్వేచ్ఛ సమానత్వం జీవనోపాధికి ఎటువంటి భంగం కలగకుండా ప్రశాంతమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిట్టా నగేష్ యాదవ్ అన్నారు.

## తూతూ మంత్రంగా బాల్యవివాహాల అవగాహన సదస్సులు -- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం

ప్రజలే లేకుండా కార్యక్రమాలు... ఫోటోలకే పరిమితమైన అవగాహన -- ఉపయోగం ఏమిటని ప్రశ్నలు.



తుగ్గలి ఏప్రిల్ 17. ( ఆర్.టి.ఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )తుగ్గలి మండల కేంద్రంలో బాల్యవివాహాల నివారణపై నిర్వహించాల్సిన అవగాహన సదస్సులు తూతూ మంత్రంగా జరుగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజా ప్రతినిధులకు గానీ, సంబంధిత అధికారులకు గానీ సరైన సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాలు నిర్వహించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది.మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం సమీపంలో జనసంచారం లేని ప్రదేశాన్ని ఎంపిక చేసుకుని ఐసిడిఎస్ సూపర్వైజర్లు నిర్వహించిన ఈ సదస్సు ప్రజల్లో అసంతృప్తిని రేకెత్తించింది. మిట్ట మధ్యాహ్నం సమయంలో కొద్దిమంది పిల్లలతో మాత్రమే కార్యక్రమం నిర్వహించడం గమనార్హం. అసలు అవగాహన కల్పించాల్సిన మహిళలు, వృద్ధులు, గ్రామ పెద్దలు పాల్గొనే అవకాశం లేకుండానే ఈ కార్యక్రమం ముగిసిపోయింది."ఇలాంటి సదస్సులు ప్రజలకు ఉపయోగపడాలంటే రద్దీగా ఉండే ప్రదేశాల్లో నిర్వహించాలి. కానీ ఇక్కడ మాత్రం ఫోటోల కోసం మాత్రమే కార్యక్రమాలు చేస్తున్నట్టుంది" అంటూ గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరికి మాత్రమే తెలియజేసి, మిగతా ప్రజలను పక్కన పెట్టడం వెనుక ఉద్దేశ్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.బాల్యవివాహాల వంటి కీలక సమస్యపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉన్న అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని ప్రజలు అంటున్నారు. "ఇది అవగాహన కార్యక్రమమా... లేక కేవలం పేపర్ మీద చూపించడానికి చేస్తున్న నాటకమా?" అని గ్రామంలో చర్చలు సాగుతున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఇలాంటి కార్యక్రమాలు నిజంగా ప్రజలకు ఉపయోగపడేలా పర్యవేక్షణ పెంచాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అలాగే భవిష్యత్తులో గ్రామాల్లో మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా అవగాహన సదస్సులు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.నాలుగు మండలాల టార్గెట్ ఒత్తిడి" -- ఐసిడిఎస్ సూపర్వైజర్ సంచలన వివరణ !? స్థలం తెలియక ఎక్కడో నిర్వహించిన సదస్సు... పై అధికారుల పనితీరుపై ప్రశ్నలు తుగ్గలి మండల కేంద్రంలో తూతూ మంత్రంగా నిర్వహించిన బాల్యవివాహాల అవగాహన సదస్సుపై వివరణ కోరగా.. ఐసిడిఎస్ సూపర్వైజర్ చెప్పిన సమాధానం మరింత వివాదానికి దారి తీసింది. "ఈరోజు మాకు నాలుగు మండలాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని పై అధికారుల నుంచి తీవ్ర ఒత్తిడి ఉంది. అందుకే ఎక్కడ నిర్వహించాలో సరైన అవగాహన లేకపోయినా ఎక్కడో ఒకచోట ఏర్పాటు చేసి కార్యక్రమం పూర్తి చేశాం" అని ఆమె స్పష్టం చేశారు.ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం అధికార వ్యవస్థ పనితీరుపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్వహించాల్సిన అవగాహన సదస్సులు కేవలం టార్గెట్లు పూర్తి చేసేందుకు మాత్రమే జరుగుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి."అవగాహన కార్యక్రమానికి స్థలం ఎక్కడో కూడా తెలియకుండా నిర్వహించడం ఎంతవరకు సమంజసం? ప్రజలకు ఉపయోగం లేకుండా ఇలా కార్యక్రమాలు చేస్తే ప్రయోజనం ఏమిటి?" అని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అయితే, సూపర్వైజర్ మరోసారి ఇలాంటి పొరపాటు జరగకుండా, ప్రజలు అందుబాటులో ఉండే ప్రదేశాల్లోనే కార్యక్రమాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఈ వివరణతోనే బాధ్యత తప్పించుకోవడం సరైనదేనా అనే ప్రశ్నలు మరింత ఉత్కంఠ రేపుతున్నాయి.ఇప్పటికైనా పై అధికారులు స్పందించి, కేవలం టార్గెట్లు కాకుండా కార్యక్రమాల నాణ్యతపై దృష్టి పెట్టాలని, ప్రజలకు నిజమైన అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్టిఐ దరఖాస్తుదారుణ్ణి మోసం చేయాలనుకున్న ఎఫ్ఆర్ఓ.




ఆత్మకూరు, ఏప్రిల్ 17, ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్:నెల్లూరు జిల్లా, ఆత్మకూరు అటవీ శాఖలో విధులు నిర్వర్తిస్తున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆర్ శేఖర్ మోసపూరిత వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సమాచారం హక్కు చట్టం కింద జనవరి 29న దాఖలైన దరఖాస్తుకు 30 రోజులు గడిచినా సమాధానం ఇవ్వకపోవడం, మార్చి 5న అప్పీల్ దాఖలయిన మరుసటి రోజే హుటాహుటిన సమాచారాన్ని పోస్టు చేయడం అనుమానాలను రేకెత్తించింది. నిబంధనల ప్రకారం అప్పీల్‌పై విచారణ జరిపి నిర్ణీత గడువులో సమాచారం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, దరఖాస్తుదారుణ్ణి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆర్ శేఖర్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరిగినట్లు తెలిసింది. ఈ క్రమంలో సమాచారం దరఖాస్తుదారునికి ఆలస్యంగా చేరడానికి కారణంగా మొదట కుటుంబంలో పెళ్లి పనులని చెప్పిన శేఖర్, అనంతరం తన కార్యాలయ సిబ్బంది అనారోగ్యం, మరణాన్ని కారణంగా చూపడం మరింత వివాదాస్పదంగా మారింది. ఈ వ్యవహారాన్ని కూలంకషంగా పరిశీలించిన దరఖాస్తుదారుడు మోసపూరిత విధానాన్ని గుర్తించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అధికార బాధ్యతలను నిర్వర్తించాల్సిన స్థాయిలో ఉండి తానే తప్పుదారి పట్టించే చర్యలకు పాల్పడడం తగదని, త్వరలో ఆర్ శేఖర్ పై అన్ని విధాలుగా చట్టపరమైన చర్యలు కొరకు పూర్తి ఆధారాలతో ముందుకెళ్లడం జరుగుతుందని దరఖాస్తుదారుడు గట్టిగా తన వాదనలు వినిపిస్తున్నాడు.

## చిత్తూరు ఒకటవ పట్టణ సీఐ మహేశ్వర్ పై సస్పెన్షన్ వేటు



చిత్తూరు ఏప్రిల్ 17, ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్:చిత్తూరు ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ను సస్పెండ్ చేస్తూ అనంతపురం ఐజి షిమోసి గురువారం ఉత్తర్వులు జారిచేసారు. సదరు సీఐ క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ల నుంచి లక్షలో వసూలు చేసినట్లు అయన పై అభియోగం.ఉన్నతధికారుల వివరాలు మేరకు ఇటీవల రెండవ పట్టణ పోలీస్ స్టేషనులో పట్టుబడిన బెట్టింగ్ రాయుళ్ళ నుంచి లక్షల్లో వసూళ్లు చేసినట్టు స్పెషల్ బ్రాంచ్ అధికారులు సమగ్ర నివేదికను ఉన్నతాధి కారులకు సమర్పించారు.అతని పై చర్యలకు సిఫార్సు చేసిన జిల్లా ఎస్పీ తుషార్ డుడి అతని పై అభియోగం రుజువు కావడంతో సస్పెన్షన్ వేటు పడింది.

## అడ్డాకుల విస్తర్లు అంతరించిపోతున్నాయి...
# ఉపాధి కోల్పోతున్న గిరిజనులు



అల్లూరి జిల్లా చింతపల్లి ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ ఏప్రిల్ 17:-ఏజెన్సీ ప్రాంతాల్లో ఒకప్పుడు విరివిగా కనిపించే అడ్డాకుల విస్తర్లు నేడు కనుమరుగవుతున్నాయి. పండుగలు, ఫంక్షన్లు, వివాహాలు వంటి వేడుకల్లో సహజంగా అడ్డాకులతో తయారు చేసిన విస్తర్లపై విందు ఏర్పాటు చేయడం సంప్రదాయం. ఇవి పర్యావరణానికి హితం మాత్రమే కాకుండా, స్థానిక గిరిజనులకు ఉపాధి మార్గంగా ఉండేవి.అయితే, కాలక్రమేణా ఈ సంప్రదాయం మారిపోతోంది. ప్రస్తుతం పేపర్ ప్లేట్లు, ప్లాస్టిక్ కోటింగ్ ఉన్న కవర్లతో తయారైన ప్లేట్లు ఎక్కువగా వినియోగంలోకి వచ్చాయి. ఇవి తక్షణమే అందుబాటులో ఉండడం, తక్కువ శ్రమతో ఉపయోగించుకోవడం వంటి కారణాలతో ప్రజలు వీటిని ఆశ్రయిస్తున్నారు.కానీ, ఈ పేపర్ ప్లేట్ల వినియోగం వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతున్నాయి. వేడి ఆహారం పెట్టినప్పుడు ప్లేట్లలో ఉన్న రసాయనాలు ఆహారంలో కలిసే ప్రమాదం ఉంది. దీనివల్ల దీర్ఘకాలంలో అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఇకపోతే, అడ్డాకుల విస్తర్లు తగ్గిపోవడం వల్ల గిరిజన కుటుంబాలు ఉపాధిని కోల్పోతున్నాయి. అడవుల్లో అడ్డాకులు సేకరించడం, వాటితో విస్తర్లు తయారు చేయడం అనేక కుటుంబాలకు జీవనాధారం. ఇప్పుడు ఆ పని తగ్గిపోవడంతో వారి ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోంది.పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా కూడా అడ్డాకుల విస్తర్ల వినియోగం ఎంతో అవసరం. ఇవి సహజంగా కరుగుతాయి (బయోడిగ్రేడబుల్) కాగా, పేపర్ మరియు ప్లాస్టిక్ ప్లేట్లు పర్యావరణానికి హానికరం.అందువల్ల, ప్రభుత్వం మరియు ప్రజలు కలిసి అడ్డాకుల విస్తర్ల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. గిరిజనులకు ఆర్థిక సహాయం, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే ఈ సంప్రదాయం మళ్లీ పునరుద్ధరించవచ్చు.ఇప్పటికైనా సహజ సంప్రదాయాలను కాపాడుతూ, గిరిజనులకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా అనిమిని రవి నాయుడు నియామకం..

### శుభాకాంక్షలు తెలిపిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి..



పోలవరం ఏప్రిల్ 17( ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)టీడీపీ యువ నాయకులు మరియు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అనిమిని రవి నాయుడు కు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరిహృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసినందుకు ఈ బాధ్యతలు రావడం గర్వకారణమని ,రవి నాయుడు నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.యువతలో ఉత్సాహం నింపుతూ ప్రజా సేవలో ముందుండాలని ఆమె ఆకాంక్షించారు.ఇలాంటి ఉన్నత పదవుల్లో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు.పార్టీ అభివృద్ధికి ఆయన సేవలు కీలకమవుతాయని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు రవి నాయుడు కి శుభాకాంక్షలు తెలిపారు.

# టిడ్కో గృహాలకు చెల్లించిన సొమ్మును ఈ మాసంలో లబ్ధిదారులకు తిరిగి చెల్లిస్తాం

## ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు జిల్లా ,ఏలూరు ,ఏప్రిల్ 17 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )ప్రజా దర్బార్ లో తెలియజేసిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. గత టిడిపి హయాంలో టిడ్కో గృహాల కోసం డబ్బులు కట్టినవారికి ఈ నెలలో ఆ సొమ్మును వెనక్కిస్తామని, మూడవ దశలో వారికి ఇళ్లు కూడా కేటాయిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ఉదయం నుంచి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల సమస్యలను ఎమ్మెల్యే బడేటి చంటి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజా దర్బార్ లో భాగంగా అందిన ప్రతి అర్జీని సమూలంగా పరిశీలించి, తక్షణం సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఫోన్ ద్వారా అధికారులను ఆదేశించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి**



**మాట్లాడుతూ :**

తాను ఎమ్మెల్యేగా గెలిచిన రోజు నుండి ప్రతిరోజు ఏలూరులో ప్రజా దర్బార్ నిరంతరాయంగా కొనసాగుతోందని, ఎంతోమంది తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తూ దీనిలో అందిన సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజాదర్బార్ లో అధికంగా టిడ్కో గృహాలు, ఇంటి స్థలాలు, పెన్షన్లు ఇప్పించాలని ఎక్కువ మంది కోరుతున్నారన్నారు. టిడిపి హయాంలో టిడ్కో గృహాల కోసం పేదలు చెల్లించిన సొమ్మును ఈ నెలలో తిరిగి చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు. డీడీలు చెల్లించిన వారు తమ సమీప సచివాలయంలో ఆధార్ కార్డు, డిడి జిరాక్సులు అందజేస్తే ఈ నెలలో డబ్బులు వెనక్కి ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. వీరందరికీ మూడో దశలో ఇళ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే జూన్ నెలాఖరుకు టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. కొత్త పెన్షన్ల కోసం ఎవరు కంగారు పడవద్దని, అర్హులందరికీ పెన్షన్లు అందజేసి తీరుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ప్రతి గురువారం పవర్ పేట క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక మెడికల్ క్యాంపును ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. వివిధ రకాలైన పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి 15 రోజులకు ఒకసారి పవర్ పేట క్యాంపు కార్యాలయంలో 40 రకాల ఆరోగ్య టెస్టులు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే చంటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,డిప్యూటీ మేయర్ కర్రీ శ్రీనివాస్, ఏలూరు నగర టిడిపి కార్యదర్శి రెడ్డి నాగరాజు, నాయకులు బెల్లపుకొండ కిషోర్, పలువురు కార్పొరేటర్లు , క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని మానవత్వం - సామాన్య వృద్ధుడి పట్ల చూపిన అపార గౌరవం:




ఏలూరు జిల్లా ,దెందులూరు ,ఏప్రిల్ 17 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )దుగ్గిరాల్లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం జరిగిన గ్రీవెన్స్ సందర్భంగా పెదవేగి మండలం వంగూరు గ్రామానికి చెందిన 75 ఏళ్ల వృద్ధుడు మెరుగు సుదర్శన రావు తన సమస్యను చెప్పుకోవడానికి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వద్దకు వచ్చారు. ఆ వృద్ధుడిని చూడగానే ఎమ్మెల్యే ఎంతో ప్రేమగా పలకరించి, దగ్గరకు తీసుకున్నారు. “అయ్యా.. ఇంత ఎండలో అంత దూరం నుండి ఎందుకు వచ్చావు? నేను మీ ఊరి వైపు వచ్చినప్పుడు కారు ఆపి చెప్పవచ్చు కదా” అని ఆత్మీయంగా ప్రశ్నించారు. అతని సమస్యను సావధానంగా విని, వెంటనే పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు.తిరిగి ఎలా వెళ్తావు అని అడగ్గా, ఆ వృద్ధుడు “సెంటర్ వరకు నడిచి వెళ్ళి, ఆటోలో ఊరికి వెళ్తానని చెప్పడంతో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మనసు చలించింది. ఆని వృద్ధుడి పట్ల తనకున్న అభిమానాన్ని చాటుతూ, స్వయంగా తన అధికారిక కారులో ఆయనతో పాటు ఎక్కించుకుని, వంగూరులోని ఆ వృద్ధుడి ఇంటి వద్ద దింపారు. అలాగే ఇంటి వద్ద వృద్ధుడికి ఉన్న సమస్యను స్వయంగా పరిశీలించి, అందుకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టారు.. ఎమ్మెల్యే చింతామనేనీ ప్రభాకర్ ఈ ఉదారతకు ఆ వృద్ధుడు భావోద్వేగానికి గురై సంతోషం వ్యక్తం చేశారు.

## చింతపల్లి ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ మంత్రి ధర్మశ్రీ.



అల్లూరి జిల్లా చింతపల్లి ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్, ఏప్రిల్ 17: మాజీ మంత్రి కరణం ధర్మశ్రీ గురువారం ఉదయం చింతపల్లిలోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ మహోత్సవం సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ధర్మశ్రీ, కొబ్బరికాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముత్యాలమ్మ తల్లి కరుణతో



ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. జాతరను విజయవంతంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను, సహకరిస్తున్న దాతలను ఆయన అభినందించారు.మాజీ మంత్రి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పర్యటన అనంతరం ఏర్పాట్లను పరిశీలించి, భక్తులతో కాసేపు ముచ్చటించారు.ఆలయ పర్యటన అనంతరం ఏర్పాట్లను పరిశీలించి, భక్తులతో కాసేపు ముచ్చటించారు.

## మత్స్యకారుల అభివృద్ధి నమూనాకు అంతర్జాతీయ గుర్తింపు.

ఎల్ వి రమణ ముదిరాజ్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 17. (లోకల్ గైడ్). ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం మత్స్య, సహకార రంగాల్లో సాధిస్తున్న ప్రగతి నేడు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని బిజెపి రాష్ట్ర నాయకులు ఎల్ వి రమణ ముదిరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇటీవల ఫిలిప్పీన్స్‌లో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో భారత ప్రతినిధులు మన దేశపు మత్స్యకార సహకార నమూనాలను వివరించడం గర్వకారణమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెల్లడించిన ముఖ్య అంశాలు,గ్లోబల్ మోడల్: మన దేశంలోని మత్స్యకార సొసైటీలు, ఎఫ్ పి ఓ ల పనితీరును చూసి ఫిలిప్పీన్స్ వంటి దేశాలు భారత నమూనాను అనుసరించడానికి ఆసక్తి చూపుతున్నాయి.సంక్షేమ పథకాలు: కేంద్రం అందిస్తున్న బీమా, వడ్డీ రాయితీ, మౌలిక సదుపాయాల కల్పన వల్ల మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి.నీలి విప్లవం: ‘బ్లూ ఎకానమీ’ ద్వారా మత్స్యకారులను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం కృషి చేస్తోంది.అంతర్జాతీయ స్థాయిలో భారత అభివృద్ధి నమూనాకు గుర్తింపు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రతి మత్స్యకారునికి చేరేలా తాము నిరంతరం కృషి చేస్తామని ఎల్ వి రమణ ముదిరాజ్ పునరుద్ఘాటించారు.

## గ్యార శ్రీనివాస్ కు దళిత రత్న అవార్డు ప్రదానం

)డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ డాక్టర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉత్సవాల కమిటీ చైర్మన్ కో చైర్మన్ ల సమక్షంలో రవీంద్ర భారతిలో ఏర్పాటుచేసిన దళిత రత్న అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో వివిధ రంగాలలో సేవలందించిన ప్రముఖులకు దళిత రత్న అవార్డుసు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్యార శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సమాజ సేవకుడు గత 30 సంవత్సరాలుగా ఆయన సమాజానికి దళిత సమాజానికి చేసినటువంటి సేవలను గుర్తించి ఆయనకు దళిత రత్న అవార్డుతో ఘన సన్మానం చేయడం జరిగింది గ్యార శ్రీనివాస్ కు అవార్డుకుఎంపిక చేసినటువంటి కమిటీ సభ్యులు మరి ముఖ్యంగా బాబాయ్ అయినటువంటి సంగీతపు రాజలింగం కృషి చేశారు. ఈ సందర్భంగా గ్యార శ్రీనివాస్ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు తనకు రావడానికి కృషి చేసిన అందరికీ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు బంధువులు స్నేహితులు దళిత బాంధవులు గ్యార శ్రీనివాస్ కు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంగీతపు రాజలింగం ఉత్సవ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించండి -ఉద్యోగ జే ఏ సీ నాయకుల వినతి

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపుతో పాటు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉద్యోగ సంఘాల జే ఏ సీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఉద్యోగ జే ఏ సీ నాయకులు శుక్రవారం కొందుర్గు మండలం తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా ఉద్యోగుల పెండింగ్ డిఎ, ఇతర బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా జూన్ రెండు లోపు కొత్త పిఆర్సి అమలు చేయడంతో పాటు ఎంప్లాయి హెల్త్ స్కీం మే 1 నుంచి అమలు చేయాలని కోరారు. పెండింగ్ బిల్లుల కోసం ఎన్నాళ్ళు ఎదురు చూడాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో కొందర్గు మండల పిఆర్టియు అధ్యక్షులు నాజర్ అలీ, ప్రధాన కార్యదర్శి వంశీధర్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు బాలరాజ్, వెంకట్రావు, మహిళా నాయకురాళ్లు అఖిల, సురేఖ, అనురాధ యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మాదారం లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

### -మాదారం రైతన్నల కళ నెరవేర్చిన సర్పంచ్
### -ఎమ్మెల్యే , సర్పంచ్ కు మండల ప్రజలు కృతజ్ఞతలు

సింగరేణి(కారేపల్లి) మండల పరిధిలోని మాదారం గ్రామంలో కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. మొదటిసారిగా ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను నెలకొల్పడం అందరూ హర్షించదగ్గ విషయమన్నారు. రైతులు పండించిన పంటకు సరైన ధరలు అందించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మధ్యవర్తుల బాధలు లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా ఈ కేంద్రం పని చేస్తుందని తెలిపారు. మొక్కజొన్న క్వింటాలుకు మద్దతు ధర రూ.2,400 ప్రభుత్వం ప్రకటించిందని వెల్లడించారు.ఈ కొనుగోలు కేంద్రం ద్వారా మాదారంతో పాటు పరిసర ప్రాంతాల రైతులు ఇక్కడ మొక్కజొన్నలు అమ్ముకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు , ఎంపీడీఓ శ్రీనివాసరావు , వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్ కుమార్ , సీఐ నూనావత్ సాగర్, ఎస్ఐ బైరు గోపి , విద్యుత్ ఏఈ వెంకన్న , కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల మంజుల , ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు , సొసైటీ మాజీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు , మాదారం , కొత్తతండా సర్పంచ్ అజ్మీరా ఉమానరేష్ , ధారావత్ మంగీలాల్